ఆంక్షలు ఎత్తివేస్తేనే నల్ల సముద్రంపై ఒప్పందం

- అమెరికాకు రష్యా స్పష్టీకరణ
- తాత్కాలికంగా కాల్పుల విరమణకు ఓకే

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 235 | విజయవాడ, శుక్రవారం 28 మార్చి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 28 March 2025 | Rs

పూరన్, మార్ష్ మెరుపులు

- సన్‌రైజర్స్‌పై ఐదు వికెట్ల తేడాతో లక్నో గెలుపు

5

వీసాల కష్టాలు షురూ !

రెండు వేల అపాయింట్‌మెంట్ల రద్దు

అమెరికా ఎంబసీ ప్రకటన

ముంబయిలో అమెరికా దౌత్యకార్యాలయం వద్ద వీసాల ఇంటర్వ్యూ కోసం క్యూ కట్టిన విద్యార్థులు

న్యూఢిల్లీ : భారత్ తమకు మిత్రదేశం అని పేర్కొంటూనే అమెరికా ఆంక్షల కొరడా ఝులిపిస్తోంది. వీసాలనూ తెగ్గోస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఆటో, ఇంధన, ఐటి తదితర రంగాల్లో ఇప్పటికే టారీఫ్‌లు విధిస్తూ వచ్చిన ట్రంప్ సర్కార్.. ఇప్పుడు భారతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలనూ భారీగా కుదిస్తోంది. నకిలీ డాక్యుమెంట్లు, మోసాలను సాకుగా చూపుతూ పెద్ద మొత్తంలో వీసాల ఇంటర్వ్యూలను సైతం రద్దు చేస్తోంది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం గురువారం ఒక ప్రకటన చేసింది. మోసపూరిత విధానాలను, చర్యలను ఎదుర్కొంటామని,ఇలాంటి అవినీతి, మోసాలను సహించబోమని పేర్కొంది. 'బాట్‌ల (ఇంటర్నెట్ ఆధారిత చిన్న రోబోట్ సాంకేతికత) ద్వారా వీసాల అప్పాయింట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న రెండు వేల అప్పాయింట్‌మెంట్లను రద్దు చేస్తున్నాం. ఇవన్నీ కూడా తప్పుడు వ్యక్తుల ప్రమేయంతో చేసినట్లు భావిస్తున్నాం. విధానాల ఉల్లంఘనలను సహించే ప్రసక్తే లేదు. ఇలాంటి మోసాలకు పాల్పడిన సంబంధిత ఏజెన్సీల ఖాతాలపైనా చర్యలు తీసుకుంటాం' అని భారత్‌లో అమెరికా ఎంబసీ సామాజిక మాధ్యమాల్లో గురువారం పోస్టు చేసింది. ఈ చర్య తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ పోస్టు పేర్కొంది. గతంలో కూడా వీసాలకు సంబంధించి మోసాలు జరిగిన కేసులు వున్నాయి. వాటిని భారత్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు చేస్తోంది. నకిలీ పత్రాలను ఉపయోగించి, ఇతర అనుమానాస్పదమైన మార్గాల్లో అమెరికా వీసాలను ఏర్పాటు చేయడంలో ఏజెంట్ల పాత్ర వున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇడి దర్యాప్తు చేపట్టింది. అమెరికాకు వీసా కావాలని దరఖాస్తు చేసుకునే వారి నుండి ఇటువంటి ఏజెంట్లు కమిషన్ పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని వెల్లడైంది.

చంద్రబాబు నాయుడుగారూ.. 4లో..

కాలం మారింది! మీరూ మారాలి..!

-ప్రజామిత్ర

పోలవరం @ 2027 డిసెంబర్

2026 జూన్‌కు పునరావాసం పూర్తిచేస్తాం • ప్రాజెక్టు పరిశీలనలో సిఎం చంద్రబాబు

ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ప్రాజెక్టు పనులను ఆయన గురువారం పరిశీలించారు. అంతకుముందు నిర్వాసితులతో మాట్లాడారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆ తరువాత జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలు ఏమీ లేకపోతే ఆరు నెలల ముందే జూన్ నాటికే ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. 2026 జూన్ నాటికి పూనారావాస ప్రక్రియను పూర్తి చేసి, గ్రావిటీపై నీటిని విడుదల చేస్తామని చెప్పారు. పునరావాస ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. ఎంఎస్ఎంఇలు పెట్టుకుంటే ప్రభుత్వం తరపున ప్రోత్సాహకం కల్పిస్తామని చెప్పారు. అదనంగా ఇంకా ఏమీ చేయగలుగుతామో ఆలోచిస్తామని అన్నారు. 2019కి ముందు పోలవరంలో మొదటి, రెండవ దశలు లేవని, గత పాలకుల నిర్వాకమే ఇందుకు కారణమన్నారు. మళ్లీ వెనక్కి వెళితే ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం ఉన్నందున తొలుత మొదటి దశ పూర్తి చేసిన అనంతరం రెండవ దశ పనులు మొదలు పెడతామన్నారు. కేంద్రం, ప్రాజెక్టు అథారిటీ వారించినా వినకుండా ఇష్టం వచ్చినట్లు గత పాలకులు ప్రవర్తించడంతో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2,782 కోట్లు అదనపు వ్యయం అవుతుందన్నారు. కాపర్ డ్యామ్ నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల మరో మారు డయాఫ్రం వాల్ నిర్మించాల్సి వస్తుందని, ఇందుకు రూ.990 కోట్లు ఖర్చువుతుందన్నారు. పునరావాసానికి కూడా ఖర్చు పెరిగిందని తెలిపారు. ఈ ఏడాది 4 వేల టిఎంసిలు నీరు సముద్రంలో కలిసిందని, వీటిలో కనీసం 400 టిఎంసిల నీటిని వినియోగించుకుంటే రాష్ట్రంలో కరువు లేకుండా చేయవచ్చన్నారు. 2019 నాటికి 73 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 414 రోజుల్లో 1,397 మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మించినట్లు తెలిపారు. తాను 28 సార్లు ప్రాజెక్టును సందర్శించానని, 82 సార్లు వర్చువల్‌గా సమీక్షలు నిర్వహించానని తెలిపారు. కొత్త డయాఫ్రం వాల్‌ను ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. అదే ఏడాది జూన్ నాటికి ఎడమ కాల్వ పూర్తవుతుందన్నారు. పోలవరం వద్ద ఉన్న ఐదు కొండలపై హోటళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పుష్కరాల సమయానికి వీటిని పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును తానే ప్రారంభించే అవకాశం రావడం సంతోషనిస్తుందన్నారు. సిఎం పర్యటనలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని సిఎంకు వివరిస్తున్న మంత్రి నిమ్మల, అధికారులు

ముస్లింల అభివృద్ధికి కృషి

- ఇఫ్తార్ విందులో సిఎం చంద్రబాబు నాయుడు
- వక్ఫ్‌ప్రొటెక్షన్ జెఎసి బాయ్‌కట్

2

చిల్లిగవ్వ కూడా కేంద్రం విదల్చలేదు

- ఇచ్చిందల్లా రుణంగానే
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్
- వయనాడ్ విపత్తు బాధితుల కోసం టౌన్‌షిప్‌కు శంకుస్థాపన

బాధితుల పునరావాసం కోసం నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు శంకుస్థాపన చేస్తున్న పినరయి విజయన్

వయనాడ్: కేరళలోని వయనాడ్ జిల్లాలో గతేడాది కొండ చరియలు విరిగిపడి భారీగా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లిన ఘటన పెను విషాదం నింపిన విషయం తెలిసిందే. ఈ విపత్తు బాధితులను ఆదుకునేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వివిధ రూపాల్లో సాయం అందించగా..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ సాయం కూడా అందించింది లేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. బాధిత కుటుంబాల పునరావాసం కోసం ఎల్‌స్టోన్ టీ ఎస్టేట్ వద్ద నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కె రాజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ.. వయనాడ్ కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు పునరావాసం కోసం కేంద్రం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని వెల్లడించారు. పునరావాస పనులకు కేవలం రుణం మాత్రం అందిందని.. అదీ తగినంతగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విజయన్ ప్రస్తావించారు. కేంద్రంతో తమకు ఉన్న గత అనుభవాల నుంచి ఇంకేమీ ఆశించలేమని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మహా విపత్తులో బాధితులైన వారి కోసం పెద్ద ఎత్తున కొనసాగుతున్న పునరావస పనులు కేరళ ప్రజల ఐక్యతకు గొప్ప ఉదాహరణ అని తెలిపారు. ప్రజా చైతన్య స్ఫూర్తిని ఏ ప్రకృతి విపత్తూ ఓడించజాలదని ఆయన అన్నారు. 'ప్రజలు మనతో ఉంటే అసాధ్యమంటూ ఏదీ ఉండదు. మనం మనుగడ సాగించగలం. ఇక్కడ కొనసాగుతున్న పునరావస పనులు ఇచ్చే సందేశమిదే' అని విజయన్ అన్నారు. వరదలు, కోవిడ్ ఇలా ఒకదాని వెంబడి ఒకటి వరుసగా ఇబ్బందులు రావడంతో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిచ్చేందుకు రాష్ట్రం పోరాడుతున్న సమయంలో ఈ ప్రకృతి విపత్తు సంభవించిందని, అయితే ఎన్ని కడగండ్లు ఎదురైనా ప్రజలంతా ఐక్యంగా నిలబడటంతో మిగతా 7లో

కుబేర భారతం

- కొత్తగా మరో 45 మంది బిలియనీర్లు
- 284 మంది చేతిలో రూ.98 లక్షల కోట్లు
- మరో లక్ష కోట్లు పెరిగిన అదానీ సంపద

ముంబయి : నింగినంటుతున్న ధరలు, పెచ్చుమీరుతున్న నిరుద్యోగం లాంటి సమస్యలతో పేదలు, సామాన్యులు రోడ్డునపడుతుంటే... కుబేరుల సంపద అమాంతం పెరుగుతోంది. గతేడాదితో పోల్చితే భారత్‌లో కొత్తగా 45 మంది బిలియనీర్లు పెరిగి 284కు చేరారు. ఆ 284 మంది వద్ద రూ.98 లక్షల కోట్ల సంపద పోగుపడిందని హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2025 నివేదిక గురువారం వెల్లడించింది. ఇది భారత జిడిపిలో దాదాపు మూడింట ఒక వంతు. సౌదీ అరేబియా మొత్తం జిడిపి కంటే అధికం. హురున్ గ్లోబల్ నివేదిక ప్రకారం.. ముంబయి నుంచే అత్యధికంగా 90 మంది బిలియనీర్లు ఉన్నారు. గుజరాతీ పారిశ్రామిక వేత్త, ప్రధాని అనుంగు మిత్రుడు గౌతం అదానీ కుటుంబం సంపద 13 శాతం లేదా రూ.1 లక్ష కోట్లు పెరిగి, రూ.8.4 లక్షల కోట్లకు చేరింది. దేశంలో అత్యధిక సంపద పోగు చేసుకున్న వ్యక్తిగా అదానీ నిలిచారు. ముకేష్ అంబానీ రూ.8.6 లక్షల కోట్లతో ఆసియాలోనే అత్యంత సంపన్నుడి హోదాలో కొనసాగుతున్నారు. గతేడాది అప్పులు పెరగడంతో ఆయన సంపద 13 శాతం లేదా రూ.లక్ష కోట్లు తగ్గి, గ్లోబల్ టాప్-10లో స్థానాన్ని కోల్పోయారు. హెచ్‌సిఎల్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ రూ.3.5 లక్షల కోట్ల సంపదతో ఇండియా సంపన్నుల్లో మూడో స్థానంలోనూ, ప్రపంచ సంపన్న మహిళల జాబితాలో ఐదోస్థానంలోనూ ఉన్నారు. తండ్రి శివ్‌నాడార్ నుంచి వారసత్వంగా హెచ్‌సిఎల్ సంస్థలో 47 శాతం వాటా ఆమెకు లభించింది. ఆ తర్వాత స్థానాల్లో రోష్ని నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), దిలీప్ సంఘ్వీ కుటుంబం (రూ.2.5 లక్షల కోట్లు), అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా, సైరస్ పూనావాలా కుటుంబాలు చెరో రూ.2 లక్షల కోట్లు, నీరజ్ బజాజ్ కుటుంబం (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా, రాధా కిషన్ దమానీ కుటుంబాలు చెరో రూ.1.4లక్షల కోట్లతో టాప్‌లో ఉన్నారు.

ప్రపంచ కుబేరులు...

ప్రపంచ జాబితాలో టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ సంపద 82శాతం పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరడంతో అగ్రస్థానంలో ఉన్నారు. అమెజాన్ అధిపతి జెఫ్‌బెజోస్ 266 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలోనూ, మెటా సిఇఒ జుకర్‌బర్గ్ 242 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలోనూ ఉన్నారు. ఆ తర్వాత ఒరాకిల్ సిఇఒ లారీ ఎల్లిసన్, ఇన్వెస్టర్ వారెన్ బఫెట్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ ఉన్నారు.

లిడ్‌క్యాప్ నుంచే లెదర్ ఉత్పత్తుల కొనుగోలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, జిల్లా, మండల పరిషత్‌లు, పంచాయితీలకు కావాల్సిన లెదర్ ఉత్పత్తులను లిడ్‌క్యాప్ నుంచే కొనుగోలు చేయాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన జివో 70ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ బుధవారం విడుదల చేశారు. లెదర్ గూడ్స్, పాదరక్షలు, బెల్ట్ ఇతర లెదర్ ఉత్పత్తులను లిడ్‌క్యాప్ నుంచే కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ ఉత్తర్వుల పట్ల లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ ఉత్తర్వులు లెదర్ పరిశ్రమకు ఉపయోగంగా ఉంటాయని, లిడ్‌క్యాప్ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంస్థ పురోగతికి నిరంతరం పనిచేస్తామని వెల్లడించారు.

నేటి నుంచి ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మె

- స్టీల్‌ప్లాంట్ యాజమాన్యంతో చర్చలు విఫలం

ప్రజాశక్తి - ఉక్కునగరం

ఉక్కు యాజమాన్యం, అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నడుమ చర్చలు విఫలమయ్యాయి. 'ఎట్టి పరిస్థితిల్లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు తప్పదు' అని ఉక్కు యాజమాన్యం చెప్పడంతో తుదకు శుక్రవారం నుంచి కార్మికులు సమ్మెకు దిగక తప్పలేదు. అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు గురువారం రాత్రి 9:30 వరకూ చర్చలు జరిపినప్పటికీ ఎలాంటి ప్రయోజనమూ లేకపోవడంతో కార్మికులు 'సమ్మె' నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల తొలగించిన 248 మంది కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, మెడికల్ టెస్ట్‌ల పేరిట తొలగింపులు ఆపాలని కార్మికులు కోరుతున్నారు. అదే విషయాన్ని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరడంతో యాజమాన్యం తొలుత సమయం కోరింది. చివరకు పై నుంచి ఒత్తిడి మేరకు రాసి ఇవ్వలేమని చెప్పడంతో చర్చలు విఫలమయ్యాయి. 30 శాతం, 20 శాతం కాంట్రాక్టు లేబర్ తొలగింపును ఆపాలని కోరినప్పటికీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నెల 11న రీజనల్ లేబర్ కమిషనర్‌తో జరిగిన చర్చలను సైతం యాజమాన్యం తుంగలో తొక్కింది. తమ డిమాండ్స్‌కు ఒప్పుకుంటే సమ్మెను విరమించు కుంటామన్న మాటలను సైతం యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో శుక్రవారం నుంచి సమ్మెకు దిగుతున్నామని, ప్రతి కార్మికుడూ పాల్గొనాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. సమ్మెలో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్టీల్ హెచ్‌ఒడి కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని, అనంతరం పాదయాత్రగా ఉక్కు అడ్మిన్ బిల్డింగ్‌కు చేరుకుంటామన్నారు. చర్చల్లో స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు నమ్మి రమణ, జి.శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు మంత్రి రవి, ఉమ్మడి అప్పారావు పాల్గొన్నారు.

'డిస్కం'లో వివక్ష

- ప్రమోషన్ ఇచ్చినా జీతాలివ్వని వైనం
- అరియర్స్ బకాయిలు రూ.6.80 కోట్లు
- రాయలసీమ పరిధిలో కాంట్రాక్టు కార్మికుల వ్యథ

3లో..

దళిత శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి

- చేనేతను పరిశ్రమగా ప్రభుత్వం గుర్తించాలి
- సైకిల్ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

2లో..

ఏ ఒక్కరికీ అందని ఎంఐఎస్

- సాయంపై విడుదల కాని ఉత్తర్వులు
- అయినకాడికి అమ్ముకొని నష్టపోతున్న మిర్చి రైతులు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు యార్డులో మిర్చి ధరలు మరింత తగ్గాయి. అయినకాడికి అమ్ముకుని ఉసూరుమంటూ రైతులు ఇంటి బాటపడుతున్నారు. గత మూడు నెలలుగా ధరలు తగ్గిన నేపథ్యంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం (ఎంఐఎస్) ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ప్యాకేజి రైతులకు ఇప్పటి వరకు అందలేదు. క్వింటాలు మిర్చి ధర రూ.11,781 కన్నా తగ్గితే కేంద్రం సాయం చేస్తుందని గత నెల 22న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. నెల రోజులుపైగా గడిచినా ఇందుకు సంబంధించిన విధివిధానాలు నేటికీ విడుదల కాలేదు. దీంతో, ఒక్క రైతుకు కూడా ఎంఐఎస్ అందలేదు. గత నెల రోజులుగా మిర్చి రైతులకు క్వింటాలుకు కనిష్టంగా రూ.9 వేలు, గరిష్టంగా రూ.13 వేలు లభిస్తోంది. గత నెల చివరి వారంలో స్వల్పంగా ధర పెరిగినా గత 15 రోజుల నుంచి ధర మరింత దిగజారింది. మిర్చి యార్డుకు రోజుకు లక్ష టిక్కిలకుపైగా సరుకు వస్తోంది. ఇందులో 80 నుంచి 90 శాతం సరుకుకు క్వింటాలుకు గరిష్ట ధర రూ.9 వేలు మాత్రమే వస్తోంది. పది నుంచి 20 శాతం సరుకుకు మాత్రమే రూ.13 వేల వరకు ధర పలుకుతోంది. అధికారులు మాత్రం కనిష్ట ధర రూ.9 వేలు తగ్గడం లేదని, గరిష్ట ధర రూ.13 వేల నుంచి రూ.14 వేల వరకు వస్తోందని ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నారు. దీంతో, ప్రభుత్వం తాము ప్రకటించిన ధర కన్నా 10 నుంచి 15 శాతం ఎక్కువ ధర వస్తుందని, అందువల్ల మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం అమలు చేయాల్సిన అవసరం లేదని భావిస్తోందని సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.11,781 కన్నా ధర తగ్గితే సంబంధిత తేడా సొమ్ము ఇస్తామని చెబుతున్నా ఇందుకు సంబంధించి ఎవరికి పరిహారం ఇవ్వాలి? దీనికి అర్హులు ఎవ్వరు అనే విషయంపై ఇంతవరకు అధికారుల వద్ద గణాంకాలు లేవు. ప్రధానంగా ఇ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులు చాలా తక్కువగా ఉన్నారని చెబుతున్నారు. అంతేగాక మిర్చి సాగులో కౌలు రైతులు ఎక్కువగా ఉండడంతో వారికి ఇ-క్రాప్ నమోదు కాకపోవడం వల్ల వాస్తవ సాగుదారుడికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం వచ్చే సూచనలు కన్పించడం లేదు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లో అన్ని పంటలకూ కలిపి ధరల స్థిరీకరణ నిధి రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో మిర్చి రైతుకు ఎంత కేటాయిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో 2024-25 వ్యవసాయ సీజన్లో 4,18,665 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఇందుకు సంబంధించి 2,17,490 మంది రైతులు, కౌలు రైతులు ఇ-క్రాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. కానీ, యార్డుకు వచ్చే రైతుల్లో ఇ-క్రాప్ జాబితాల్లో ఉన్న వారు చాలా తక్కువగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. రైతులకు సాయం చేసే అంశంపై ఇంతవరకు అధ్యయనం, ఉన్నతాధికారుల పరిశీలన లేదు. దళారులు, ఎగుమతిదారులు కుమ్మక్కై ధరను తగ్గించేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యార్డుకు వస్తున్న సరుకు నాణ్యతగా లేదని, అధికంగా పురుగు మందులు వినియోగిస్తున్నారని, తేమ శాతం అధికంగా ఉంటోందని, కాయ సైజు పెరగలేదని వంకలు చెబుతున్నారు. అయితే, యార్డుకు రోజుకు లక్ష, ఆ పైగా టిక్కిలు వచ్చినా కొనుగోలు చేస్తున్నారు. ధర తగ్గించి కొనుగోలు చేసి రెండు నెలల తరువాత అన్‌సీజన్‌లో ధరలు పెంచి విక్రయించుకునేందుకు సరుకును కోల్డ్ స్టోరేజీలకు వ్యాపారులు తరలిస్తున్నారు. పెద్దగా పట్టించుకోని ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు.

స్మార్ట్ ఎపికి పరమేసు బయోటెక్ 50లక్షల విరాళం

- మంత్రి లోకేష్‌కు అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన పరమేసు బయోటెక్ లిమిటెడ్ రూ.50 లక్షల విరాళాన్ని అందజేసింది. ఇందుకు సంబంధించిన చెక్కును ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద స్వరూప్ అదవానీ మంత్రి నారా లోకేష్‌కు ఆయన నివాసంలో గురువారం అందజేశారు. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు, విద్యాప్రమాణాలు మెరుగుపర్చేందుకు స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌కు విరాళం అందించారని కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు.

మురికివాడల రహితంగా ఎపి

- పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజన్ 2047 లక్ష్యంగా మురికివాడల రహితంగా ఎపిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047పై ఆర్కిటెక్చర్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన నిర్వహించిన సెమినార్లో మంత్రి నారాయణ మాట్లాడుతూ దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే నాటికి రాష్ట్రాన్ని సమగ్రమైన, సమతుల్యమైన అభివృద్ధి నమూనాగా రూపొందిస్తామని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని సిఎం చంద్రబాబు విజన్ 2047ను రూపొందించారని వివరించారు. దీనిలో కీలకాంశంగా అమరావతి కూడా ఉందని వివరించారు. అది మౌలిక వసతుల ప్రాజెక్టు మాత్రమే కాదని, నాణ్యమైన జీవన ప్రమాణాలు ఉండేలా డిజైన్ చేశామని చెప్పారు. పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో అర్బన్ డెవలప్‌మెంట్‌కు అదనంగా కేటాయింపులు జరపడం ముఖ్యమైన అంశమని వివరించారు. కేంద్ర నిధులతో రాష్ట్రంలో పట్టణాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక వనరుల వినియోగం ద్వారా పట్టణాల అభివృద్ధికి ప్లానర్లు, ఆర్కిటెక్చర్ల సహకారం అందించాలని అన్నారు.

భూ కేటాయింపుల కమిటీ పునర్‌నిర్మాణం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జిల్లా స్థాయి భూ కేటాయింపు సమీక్షా కమిటీలను పునర్ నిర్మాణం చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన 104ను రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా గురువారం విడుదల చేశారు. జిల్లా స్థాయిలో ఉండే ఈ కమిటీ భూమి లేని నిరుపేదలకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, మిగులు భూములు కేటాయించే అంశాన్ని ఈ కమిటీ పరిశీలిస్తుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మెంబర్ కన్వీనర్‌గా జాయింట్ కలెక్టర్ ఉండే కమిటీలో ఆర్‌డివో/సబ్‌కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యే సభ్యులుగా ఉంటారు. సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్సీ ప్రత్యేక ఆహ్వానిత సభ్యులుగా ఉంటారు.

నాలా చట్టం రద్దుపై త్వరలోనే విధివిధానాలు

- నారెడ్కొ ప్రతినిధులతో మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నాలా చట్టం రద్దుపై త్వరలోనే విధివిధానాలు విడుదల చేస్తామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సదస్సులో ప్రకటించారని చెప్పారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కొ) ప్రతినిధులు మంత్రి సత్యప్రసాద్‌ను సచివాలయంలో గురువారం కలిశారు. నాలా చట్టం రద్దు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పారిశ్రామిక రంగాల ప్రగతికి ఎంతో దోహదపడుతుందని మంత్రి అన్నారు. అనుమతులు తెచ్చుకునేందుకు ఏడాదిపాటు సమయం పట్టడంతో పాటు ఫీజులు కూడా అధికంగా ఉంటున్నాయని తెలిపారు. ఈ చట్టం రద్దు వెనుక మీ కృషి ఎంతో ఉందని మంత్రితో నారెడ్కొ ప్రతినిధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో నారెడ్కొ ప్రతినిధులు గద్దె చక్రధర్, కిరణ్ పరుచూరి, దుర్గాప్రసాద్, సీతారామయ్య, జగన్ తదితరులు ఉన్నారు.

భద్రాచలంలో భవనం కూలిన ఘటనలో ఇద్దరి మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భద్రాచలం పట్టణంలోని నిర్మాణంలో ఉన్న ఆరంతస్తుల భవనం కూలిన ఘటనలో శిథిలాల కింద ఉన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శిథిలాల కింద నుంచి రక్షించండి అంటూ అర్తనాదాలు వినిపించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసులు, రెస్క్యూ టీమ్ బుధవారం అర్ధరాత్రి నుంచి సహాయక చర్యలు చేపట్టారు. సిబ్బంది ఎనిమిది గంటలు శ్రమించి ఎట్టకేలకు గురువారం ఒకరిని సజీవంగా బయటకు తీసుకొచ్చారు కానీ, వచ్చిన పది నిమిషాల్లో మృతి చెందారు. శిథిలాల కింద ఉన్న మరొకరు మృతి చెందినట్టు అధికారులు నిర్ధారించారు. భద్రాచలం పట్టణానికి చెందిన చల్లా కామేష్ (45), ఉపేంద్ర (47) ఇద్దరూ తాపీ మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆరంతస్తుల భవనంలో బుధవారం మధ్యాహ్నం వరకు పని చేసి గ్రౌండ్ ఫ్లోర్‌లో భోజనం చేసి కాసేపు సేదతీరుతుండగా ఒక్కసారిగా భవనం కూలింది.

దళిత శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి

- చేనేతను పరిశ్రమగా గుర్తించాలి
- యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం విలసవెల్లిలో చేనేత కార్మికులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమలాపురం(డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కోనసీమ జిల్లా)

గ్రామాల్లో దళిత శ్మశాన వాటికలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రజాచైతన్య యాత్ర కొనసాగుతుంది. మూడో రోజైన గురువారం ఉప్పలగుప్తం మండలంలోని వన్నె చింతలపూడి, విలసవిల్లి, భీమనపల్లి, నంగవరం గ్రామాల్లో యాత్ర సాగింది. ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆండ్ర మాల్యాద్రి, జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వన్నెచింతలపూడిలోని జైభీమ్‌నగర్‌లో ఆక్రమణకు గురైన దళిత శ్మశానవాటికను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దళితులకు కనీసం శ్మశానం కూడా లేకుండా కబ్జా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సర్వే చేసి ఆక్రమణల నుంచి శ్మశాన స్థలాన్ని కాపాడాలని, భూమినిరాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి శ్మశాన వాటికకు కేటాయించాలని డిమాండ్ చేశారు. విలసవిల్లిలో చేనేత కార్మికులను కలిసి మగ్గాలతో నేత నేసే విధానాన్ని తెలుసుకున్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం తమకు ఎలాంటి ఆర్థిక సాయం అందించడంలేదని పలువురు కార్మికులు సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. గతంలో నేతన్న నేస్తం ద్వారా కాస్త ఊరట కలిగేదని, నేడు ఆ పరిస్థితి లేదని వాపోయారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చేనేతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం నేత కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు శూన్యమని తెలిపారు. నేత కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. అనంతరం యాత్ర భీమనపల్లి, నంగవరంలో సాగింది. పలువురు నిత్యావసర ధరలు, తాగునీరు, డ్రెయినేజీ తదితర సమస్యలను బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టి.నాగవరలక్ష్మి, ఎన్.బలరాం, జి.దుర్గాప్రసాద్ నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి, కె.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరు వాసుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు రూరల్ మండలంలోని పైడి చింతపాడు, పత్తి కోళ్లలంక, గుడివాకలంక, కోటేశ్వర దుర్గాపురం తదితర గ్రామాల్లో సిపిఎం నాయకులు పర్యటించారు. కొల్లేరు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలని, ఇందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొల్లేరు గ్రామాలకు రోడ్లు, విద్యుత్, ప్రజలకు తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. భీమడోలు మండలంలో ప్రజా చైతన్య యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కొల్లేరు ఆపరేషన్ సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రజలకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

ఆర్‌టిసి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-విజయవాడ

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సంఘం (రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్) ఆధ్వర్యంలో గురువారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో నెల్లూరు, చిత్తూరు, గుంటూరు, కృష్ణా ఒంగోలు, ఏలూరు తదితర ప్రాంతాల నుండి పెన్షనర్లు పాల్గొన్నారు. పెన్షనర్ల ఆందోళనకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సాధారణ ప్రజలకు పింఛన్ రూ.4 వేలు ఇస్తుండగా ఆర్‌టిసి రిటైర్డ్ సిబ్బందికి రూ.వెయ్యి కూడా అందడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జాబితాలో ఉండడంతో సంక్షేమ పథకాలకు అనర్హులయ్యారని తెలిపారు. అన్ని జిల్లాల్లో ఉన్న ఆర్‌టిసి ఆస్పత్రుల్లో వైద్యులను నియమించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. సూపర్ లగ్జరి బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆర్‌టిసిలోని పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుండా టిడిపి కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. జీవితాంతం సేవలందించిన రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోందన్నారు.

ఆర్‌టిసి పెన్షనర్ల న్యాయమైన ఉద్యమానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి గంగాధరరావు, అధ్యక్షులు గద్దె రవీంద్రరావు మాట్లాడుతూ.. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) అప్పలరాజుకు వినతిపత్రం అందజేశారు.

స్పెషల్ చీఫ్ సెక్రటరీ సూచనతోనే ..

- కాశీనాయన క్షేత్రం కూల్చివేతపై జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిప్యూటీ సిఎం పర్యవేక్షణలో ఉన్న అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వుల మేరకే కాశీనాయన క్షేత్రాన్ని కూల్చివేశారని వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రసిద్ధ కాశీనాయన పుణ్యక్షేత్రంపై బుల్డోజర్లు నడిపారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాలతో, ఆర్‌డిఓ పర్యవేక్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కూల్చివేశారని వివరించారు. డిప్యూటీ సిఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైనా, ఆధ్యాత్మిక క్షేత్రాలపైనా అధికార దాహంతో దాడి చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు వారిచ్చిన ఉత్తర్వులనుఎక్స్‌లో లింకు చేశారు. వారే కూల్చివేయాలని చెప్పి, వాతలుపెట్టి వెన్నపూస రాసిన మాదిరి ఇప్పుడు మాట్లాడుతున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజార్చారని విమర్శించారు. తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారం, టిటిడిలో తొక్కిసలాటలో యాత్రికులు మరణించిన అంశం, కాశీనాయన క్షేత్రంలో కూల్చివేతలు ఇలా ఆలయాలపై వేర్వేరు రూపాల్లో దాడులు చేస్తున్నారని వివరించారు. పైగా వారికి వారే ధర్మపరిరక్షకులుగా ప్రచారం చేసుకుం టున్నారని విమర్శించారు. సనాతన వాదిగా చెప్పుకుంటున్న ఉపముఖ్యమంత్రి కూల్చివేతలపై ఇప్పటి వరకూ ఒక్క మాట కూడా మాట్లాడలేదని, ఇలాంటి వారికి ఆలయాల పరిరక్షణపై మాట్లాడే హక్కులేదని తెలిపారు.

ముగిసిన పాస్టర్ ప్రవీణ్ పగడాల అంత్యక్రియలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

క్రైస్తవ మత ప్రచారకుడు, పాస్టర్ ప్రవీణ్ పగడాల అంత్యక్రియలు గురువారం ముగిసాయి. సికింద్రాబాద్ సెయింట్ జాన్స్ సమాధుల తోటలో కుటుంబ సభ్యులు, వేలాదిమంది అభిమానుల సమక్షంలో క్రైస్తవ మతపెద్దలు ప్రవీణ్ సమాధి కార్యక్రమం నిర్వహించారు. రాజమండ్రి సమీపంలో మూడ్రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందిన ఆయన పార్థివ దేహాన్ని గురువారం ఉదయం సికింద్రాబాద్‌కు తీసుకొచ్చారు. ప్రజల సందర్శనార్థం సికింద్రాబాద్ బాప్టిస్ట్ చర్చ్‌లో మధ్యాహ్నం వరకు ఉంచారు. ప్రవీణ్ భౌతికకాయానికి తెలుగు రాష్ట్రాలకు చెందిన క్రైస్తవ పెద్దలు, పాస్టర్లు, వేల సంఖ్యలో ప్రజలు నివాళులర్పించారు. మోటివేటర్ షఫీ, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు పుష్పాంజలి ఘటించారు. మధ్యాహ్నం 3గంటలకు బాప్టిస్ట్ చర్చ్ నుంచి పెరేడ్ గ్రౌండ్స్ సమీపంలోనిసెయింట్ జాన్స్ సెమెట్రీ వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. వీ వాంట్ జస్టిస్ అంటూ వారు పెద్ద ఎత్తున అభిమానులు నినాదాలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సమాజం ఐకమత్యంగా ఉండాలని ఈ సందర్భంగా క్రైస్తవ పెద్దలు పిలుపునిచ్చారు.

స్విగ్గీ, జొమాటో రైడర్స్‌కు రక్షణ కల్పించాలి : సిఐటియు

- డెలివరీ బాయ్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

స్విగ్గీ, జొమాటో రైడర్స్‌కు రక్షణ కల్పించాలని ఆల్ ఇండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా అధ్యక్షులు బి.జగన్, యూనియన్ నాయకులు చక్రవర్తి, శ్రీనివాస్ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నాలుగు రోజుల క్రితం విశాఖ ఆక్సిజన్ టవర్స్‌లో ప్రసాద్ అనే వ్యక్తికి డెలివరీ ఇవ్వడానికి డెలివరీ బాయ్ అనిల్ వెళ్లి అక్కడ ఉన్న అతన్ని 'అన్నా' అని సంబోధించగా సదరు వ్యక్తి కర్రతో ఇష్టారాజ్యంగా కొట్టాడన్నారు. అన్నా అని సంబోధించడమే నేరంగా ఆ వ్యక్తి ఈ దాడి చేశాడన్నారు. ఈ విషయమై విశాఖ నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు ఇవ్వడం, దాడిని ఖండిస్తూ పోరాటం జరగడంతో స్పందన దక్కిందని తెలిపారు. దాడి చేసిన వ్యక్తిని రెండురోజుల క్రితం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారన్నారు. డెలివరీ బాయ్‌పై దాడి ఘటన గిగ్ (స్విగ్గీ, జొమాటో, ఫ్లిప్‌కాట్, ర్యాపిడో, ఓలా, ఊబర్) వర్కర్స్‌కు కనీస రక్షణ లేని విషయాన్ని తేటతెల్లం చేసిందన్నారు. దాడులు జరిగిన అనంతరం స్విగ్గీ, జొమాటో యాజమాన్యాల తరుపున బాధితున్ని ఎవరూ పలకరించడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైడర్స్‌కు రక్షణ, ఉద్యోగ భద్రత, కనీస ఆదాయం వచ్చే విధంగా చట్టాలు చేయాలన్నారు.

'ఆప్కాస్' ఉత్తర్వులు ఉపసంహరించండి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆప్కాస్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు కాదని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచడం సాధ్యం కాదని, గ్రాట్యుటీ వర్తించదని పట్టణాభివృద్ధి శాఖ ఇచ్చిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.నాగభూషణం, కె.ఉమామహేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆప్కాస్ ప్రభుత్వ ఆధీనంలో నడుస్తోందని, ఇందులో పనిచేస్తున్నవారికి గ్రాట్యూటీ పథకం అమలు నిరాకరించడం నిరంకుశ చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అయితేనే గ్రాట్యుటీ వర్తిస్తుందనే అర్థంలో ప్రభుత్వం చెప్పడం అవివేకంతో కూడుకున్న చర్యని విమర్శించారు. యజమాని కార్మికులు సంబంధం ఉన్న ప్రతి సంస్థలోనూ ఉద్యోగులు, కార్మికులు ఎవరికైనా గ్రాట్యుటీ వర్తిస్తుందని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు చెప్పినా పాలకులు బేఖాతరు చేస్తున్నారని విమర్శించారు. గత నాలుగేళ్లుగా 60 ఏళ్లు నిండిని వారిని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి బలవంతంగా పదవీ విరమణ చేయించారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభించినా తెలుగుదేశం ప్రభుత్వం కూడా అదే పనిచేస్తోందని వివరించారు. వీరు ప్రభుత్వ ఉద్యోగులు కాకపోతే గతంలో పదవీ విరమణ చేయించిన వారిని విధుల్లోకి తీసుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పద్ధతిలో జారీచేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించి మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులందరికీ 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన ఒప్పందం మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో కూడిన పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.

ముందస్తు బెయిల్ కోసం మాజీ మంత్రులు రజని, కాకాని పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

ముందస్తు బెయిల్ కోసం వైసిపి నాయకులు, మాజీ మంత్రులు విడదల రజని, కాకాని గోవర్ధన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదాపడింది. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారంటూ ఎసిబి పెట్టిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ విడదల రజని హైకోర్టులో పిటిషన్ వేశారు. గురువారం జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు విచారించారు. రజనిపై కేసులో పూర్తి వివరాలు సమర్పించాలని ఎసిబికి నోటీసులు ఇచ్చారు తదుపరి విచారణను ఏప్రిల్ 2కి వాయిదా వేశారు. రజని లాయర్ శెట్టిపల్లి దుష్యంత రెడ్డి వాదిస్తూ, మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు .

ముందస్తు బెయిల్ కోసం కాకాణి పిటిషన్

అక్రమ మైనింగ్ ఆరోపణలతో నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీసులు పెట్టిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు గురువారం విచారించారు. కాకాణిపై నమోదు చేసిన కేసులో పూర్తి వివరాలను తమ ముందుంచాలని పోలీసులను ఆదేశించారు. తదుపరి విచారణను ఏప్రిల్ 1కి వాయిదా వేశారు. కాకాణి తరపున సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి వాదించారు. పోలీసుల వివరణ నిమిత్తం విచారణ వాయిదా పడింది.

వైఎస్ వివేకా పిఎ కేసులో పోలీసులకు చుక్కెదురు

- పిటిషన్‌ను వెనక్కి పంపిన జమ్మలమడుగు కోర్టు !

ప్రజాశక్తి - పులివెందుల టౌన్ (వైఎస్‌ఆర్ జిల్లా)

మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో తమకు అనుకూలంగా చెప్పాలని వివేకా కూతురు వై.ఎస్.సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సిబిఐ విచారణ అధికారి రాంసింగ్‌లు బెదిరించారని వివేకా పిఎ వెంకట కృష్ణారెడ్డి 2023లో వైఎస్‌ఆర్ జిల్లా జమ్మలమడుగు కోర్టులో ప్రయివేట్ కేసు వేశారు. దీనిపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ చేయాలని పులివెందుల పోలీసులకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసి ఛార్జిషీట్ కూడా వేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కేసుపై రీ వెరిఫికేషన్ చేయాలని పోలీసులను ఆదేశించింది. దీంతో 23 మందిని సాక్షులను విచారించిన తర్వాత కృష్ణారెడ్డి ఫిర్యాదులో పేర్కొన్న విషయానికి, సాక్షుల చెప్పిన విషయానికి పొంతన లేదని ఈ కేసును కొట్టివేయాలని ఫిబ్రవరి 21న పులివెందుల కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. మరో మారు ఈ నెల 13న 2600 పేజీల ఛార్జిషీట్‌ను జమ్మలమడుగు కోర్టులో దాఖలు చేశారు. కోర్టు దీనిపై పూర్తి అధ్యయనం చేసి పిటిషన్‌లో కొన్ని అభ్యంతరాలు ఉన్నాయని తెలుపుతూ వెనక్కి పంపింది. పూర్తి సమాచారంతో పిటిషన్ వేయాలని పులివెందుల పోలీసులను ఆదేశించింది. రెండుసార్లు కోర్టు వెనక్కి పంపడంతో పోలీసులు మరోమారు పిటిషన్ దాఖలు చేస్తారా? లేదా? అన్న సందిగ్ధత నెలకొంది.

ముస్లింల అభివృద్ధికి కృషి

- ఇఫ్తార్ విందులో సిఎం చంద్రబాబు నాయుడు
- వక్ఫ్‌ప్రొటెక్షన్ జెఎసి బాయ్‌కట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడటమే కాకుండా ముస్లింలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యాన విజయవాడలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం మతపెద్దలతో కలిసి ముందుగా ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి హయాంలోనే ముస్లింలకు మేలు జరిగిందని, ఉర్దూను రెండో భాషగా చేశామని చెప్పారు. హైదరాబాద్ నుంచి మక్కాకు వెళ్లేందుకు హజ్ భవనం నిర్మించామని తెలిపారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యం (పి3) విధానం వల్ల రోడ్లు, టెలీ కమ్యూనికేషన్, విద్యుత్ ప్రాజెక్టులు వంటి వసతులు వచ్చాయని, వీటి ద్వారా కొంతమంది కోట్ల రూపాయలు సంపాదిస్తున్నా, ఇంకా పేదవాళ్లు ఉన్నారని చెప్పారు. మూడు పూటలా సరైన తిండి లేకుండా, పిల్లలకు సరైన చదువు లేకుండా ఆర్థిక అసమానతలతో జీవన ప్రమాణాలు కూడా సరిగా లేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. పేదలతోనే తాను ఉండాలని జీవితాశయంగా ఎంచుకున్నానని వెల్లడించారు. ఆర్థికంగా బాగున్నవారు పేదలకు సాయం చేయడం ఖురాన్ మంచి గుణం నేర్పిందన్నారు. అందుకే పి4 విధానం తీసుకొచ్చామన్నారు. నూటికి నూరుశాతం పేదలకు పైకి తీసుకొచ్చేందుకు ఈ నెల 30న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ముస్లిములలో ఉన్న పేదలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. పి4 కార్యక్రమం ద్వారా డబ్బులు ఉండే 10శాతం మంది అట్టడుగున ఉన్న 20శాతం మంది పేదలకు సహకారం అందించేలా 'మార్గదర్శి బంగారు కుటుంబం' విధానాన్ని తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎమ్మెల్యే నజీర్, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాయ్‌కాట్ చేసిన వక్ఫ్‌ప్రొటెక్షన్ జెఎసి

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందును ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ ప్రొటెక్షన్ జెఎసి బాయ్‌కాట్ చేసింది. కేంద్రప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ చట్ట సవరణలకు వ్యతిరేకంగా స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఇఫ్తార్ విందులు ఇవ్వడాన్ని రాష్ట్రంలోని ముస్లిం ప్రజలు హర్షించరని జెఎసి ఒక ప్రకటనలో తెలిపింది. ఎంఎ చిష్టి (ఆవాజ్ ప్రధాన కార్యదర్శి), కెంఎంఎ సుభాన్ (వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా), సయ్యద్ అఫసర్ (ఇన్‌సాఫ్ కార్యదర్శి), సూఫీ ఇమ్రాన్ (నౌ అవర్ హిస్టరీ), బాజీ (ముస్లిం ఐక్యవేదిక కార్యదర్శి), సలావుద్దీన్, ఎస్‌కె భాషా ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

ఆస్తిపన్నుపై 24 శాతం వడ్డీ వసూలు సమంజసం కాదు

- పట్టణ పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ బాబూరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పట్టణాల్లో ఆస్తి పన్నుకు సంబంధించి పాత బకాయిలే కాకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో చెల్లించే పన్నులపైనా 24 శాతం వడ్డీ వసూలు చేయడం సమంజసం కాదని పట్టణ పౌర సంఘాల సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబూరావు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణాల్లో ఆస్తిపన్ను బకాయిలపై ఈ నెలాఖరు వరకు 50 శాతం వడ్డీతో రాయితీ ఇస్తూ ఆరు రోజుల్లోగా బకాయిలు చెల్లించాలని ఈ ప్రభుత్వం జిఓ నెంబరు 46లో పేర్కొన్న నిబంధనలు ప్రజలకు ఊరట, సంతృప్తి కలిగించేవిగా లేవని పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం ఆధారంగా ప్రతి సంవత్సరం 15 శాతం చొప్పున 100 శాతం ఇంటిపన్ను పెంచారని తెలిపారు. ఈ భారాలే తగ్గించాలని ప్రజలు కోరుతుంటే వడ్డీ కూడా వసూలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. పన్నులు, వడ్డీ వసూళ్లకు 15వ ఆర్థిక సంఘం సిఫారసుతో ముడిపెట్టడం తగదని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచన చేసి జిఓలో మార్పులు చేసి వడ్డీ పూర్తిగా రద్దు చేయాలని, ఆరు రోజులే గడువు ఉన్నందున మే నెల ఆఖరులోపు వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం కల్పిస్తూ జిఓలో మార్పులు చేయాలని కోరారు.

మార్చి 8వ తేదీన తెలంగాణాలో 90 శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ఆదేశాలు జారీచేశారని పేర్కొన్నారు. ఆస్తిపన్ను విధానాన్ని సమీక్షిస్తామని ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు హామీ ఇచ్చాయని తెలిపారు. గతంలో రాష్ట్రంలో దాదాపు ఎక్కువ సంవత్సరాల్లో వడ్డీ రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జిఓలో మార్పులు చేయాలని కోరారు. 100 శాతం వడ్డీ రద్దు చేయాలని, మేనెలాఖరు వరకూ వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వడ్డీ చెల్లించిన వారికి రాబోయే సంవత్సరంలో పన్ను చెల్లింపులో దానిని మినహాయించాలని కోరారు. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలని, 2025-26 సంవత్సరం పన్ను పెంపు నిలిపేయాలని, మొత్తంగా 24 శాతం వడ్డీ విధానాన్ని ప్రభుత్వం సమీక్షించి మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

20 మంది విద్యార్థినులకు అస్వస్థత

- కలుషిత ఆహారమే కారణం

ప్రజాశక్తి - మందస (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా మందస మండలంలోని జి.ఆర్ పురం కెజిబివిలో కలుషిత ఆహారం తిని 20 మంది విద్యార్థినులు గురువారం అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. విద్యార్థినుల కథనం ప్రకారం... కెజిబివిలో 198 మంది విద్యార్థినులు చదువుతున్నారు. బుధవారం రాత్రి భోజనం అనంతరం ఇద్దరు విద్యార్థులకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. గురువారం ఉదయం వారికి పెరుగన్నం పెట్టి... మిగతా విద్యార్థినులకు మెనూలో భాగంగా ఉప్మా పెట్టారు. మధ్యాహ్నం విద్యార్థినులందరూ భోజనం చేశారు. కొద్దిసమయం తర్వాత 20 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు కావడంతో వెంటనే ఎస్ఒ వసంతి 108లో వారిని హరిపురం సిహెచ్‌సికి తరలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో వైద్య పరీక్షల అనంతరం 17 మందిని డిశ్చార్జ్ చేశారు. మరో ముగ్గురు విద్యార్థినులను వైద్య పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాత డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థినుల తల్లిదండ్రులు, తహశీల్దార్ ఎస్.హైమావతి, ఎంఇఒ లక్ష్మణరావు సిహెచ్‌సికి చేరుకున్నారు. తహశీల్దార్, ఎంఇఒ విద్యార్థినులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కెజిబివికి వెళ్లి వంటగదిని, ఇతర ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రత పాటించాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. కొత్త బియ్యంతో వండిన అన్నం కావడం, స్వచ్ఛమైన నీరు లేకపోవడంతోనే విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తల్లిదండ్రులు ఆరోపించారు. దీనిపై విచారణ చేపట్టాలని కోరారు.

సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడికి ఊరట

ప్రజాశక్తి-అమరావతి

సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై కడప జిల్లా ఓబులవారిపాలెం పోలీసులు పెట్టిన కేసులో వైసిపి సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి, అయన కుమారుడు భార్గవ్‌రెడ్డికి హైకోర్టులో గురువారం ఊరట లభించింది. షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. రూ.10 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలని, దర్యాప్తునకు సహకరించాలని షరతులు విధిస్తూ జస్టిస్ శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పోసాని కృష్ణమురళి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా తమను అరెస్ట్ చేసే అవకాశం ఉందంటూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. సీనియర్ లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదిస్తూ, సహ నిందితుల వాంగ్మూలాలను పోలీసులు కక్ష సాధింపుల కోసం దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. రామకృష్ణారెడ్డి, భార్గవ్ రెడ్డిలను అరెస్ట్ చేయాలన్న ఉద్దేశంతో పోలీసులు ఉన్నారన్నారు. పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాణిని సోమయాజీ ప్రతి వాదన చేస్తూ, పిటిషనర్లు నేరం చేశారనేందుకు ప్రత్యక్ష సాక్షులు ఉన్నారన్నారు. ఇరుపక్షాల వాదన తర్వాత హైకోర్టు వారిద్దరికీ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం

- మంత్రి శ్రీబాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు (ప్రకాశం జిల్లా)

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం ప్రభుత్వ పాఠశాలలో టంగుటూరు మండలానికి చెందిన అంగన్‌వాడీ వర్కర్స్‌కు పోషన్‌బీ పథకంపై నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణను మంత్రి స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్‌సి, ఎస్‌టి, ఇతర సామాజిక తరగతి గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లల పోషణ స్థితి మెరుగుదలకు అదనపు పౌష్టికాహారం అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యను అందిస్తామని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన గ్రోత్ మిషన్స్‌తో సరైన బరువులు, కొలతలు చూసి పిల్లల పరిస్థితిని వారి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ వర్కర్స్ వివరించాలని అన్నారు. కార్యక్రమంలో టంగుటూరు ఎంపిడిఒ దేవసేన కుమారి, సిడిపిఒ మల్లీశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్క్సిజం వల్లే పేదల బతుకుల్లో మార్పు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'పేదల బతుకుల్లో మార్పు చూపేది, చూపిస్తున్నది మార్క్సిజం, లెనినజం మాత్రమేనని, టూరిజం కాదని, అది ఒక శాఖ మాత్రమే' అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. తిరుపతి గంధమనేని శివయ్య భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... 'టూరిజమే అన్ని విధాలా అభివృద్ధి అని చెప్పి, 30 ఏళ్ల తరువాత కమ్యూనిస్టులు తెలంగాణ అసెంబ్లీలో అంగీకరించారని' జిల్లా కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు చెప్పడం వక్రీకరణే అవుతుందన్నారు.

ఏ ప్రాంతంలో అయినా ఖర్చుకు తగిన ఆదాయం సమకూర్చుకోవాలంటే టూరిజం కూడా భాగమేనని, అయితే అన్ని సమస్యలకు టూరిజం పరిష్కారం కాదని తెలంగాణ అసెంబ్లీలో సిపిఐ ఎమ్మెల్యే కూనం సాంబశివరావు వివరించారన్నారు. పేద, ధనికుల మధ్య అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు. అదాని, అంబాని కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలు తీసుకొస్తున్నాయని చెప్పారు.

'డిస్కం'లో వివక్ష

- ప్రమోషన్ ఇచ్చినా జీతాలివ్వని వైనం
- అరియర్స్ బకాయిలు రూ.6.80 కోట్లు
- రాయలసీమ పరిధిలో కాంట్రాక్టు కార్మికుల వ్యథ

సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల పట్ల సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (డిస్కం) వివక్ష పాటిస్తోంది. వాచ్ అండ్ వార్డ్ నుంచి షిఫ్ట్ ఆపరేటర్లుగా ఉద్యోగోన్నతి కల్పించి ఐదేళ్లవుతున్నా ఇంతవరకూ పెంచిన జీతాలివ్వకుండా వేధింపులకు గురిచేస్తోంది. వారికి వేతనం రూ. 28 వేలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.18 వేలు ఇచ్చి, సబ్‌స్టేషన్ల వద్ద 20 గంటలు వెట్టిచాకిరీ చేయించుకుంటోంది. వారికి రావాల్సిన బకాయిలు మొత్తం అక్షరాలా రూ.6.80 కోట్లు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల పరిధిలోని కాంట్రాక్టు కార్మికులు పరిస్థితి ఇది. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజులుగా తిరుపతి డిస్కం కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

డిస్కం పరిధిలో వాచ్ అండ్ వార్డ్, షిఫ్ట్ ఆపరేటర్లు కలిపి మొత్తం 700 మందికి పైగా పనిచేస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జెఎల్‌ఎం గ్రేడ్-2 పోస్టులు సచివాలయం పరిధిలో సబ్ ఆపరేటర్లుగా తీసుకున్నారు. వాచ్ అండ్ వార్డుగా పనిచేస్తున్న 500 మందిని లైన్ ఆపరేటర్లుగా, బిల్లు కలెక్టర్లుగా, మీటర్ రీడింగ్ ఆపరేటర్లుగా పోస్టింగ్ ఇచ్చారు. వాచ్ అండ్ వార్డు వారికి గతంలో రూ.13 వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం బదిలీ చేయడంతో వారి జీతం రూ. 23 వేలయ్యింది. ఐటిఐ క్వాలిఫికేషన్ ఉన్న 200 మందికి షిఫ్ట్ ఆపరేటర్లుగా సబ్‌స్టేషన్‌లో ఉద్యోగోన్నతి కల్పించారు. వీరి జీతం రూ. 28 వేలు ఇవ్వాల్సి ఉంది. వీరికి కేవలం రూ.18,000 చెల్లిస్తున్నారు. డిస్కం ఉన్నతాధికారులు వీరిపై వివక్ష పాటిస్తూ ఉద్యోగోన్నతి కల్పించినా, పాత జీతాలనే ఇస్తుండటం గమనార్హం. తమ పట్ల వివక్ష పాటిస్తున్నారని, ఉద్యోగోన్నతికి తగినట్లుగా జీతాలివ్వాలని డిస్కం సిఎండి నుంచి, సిఎం వరకూ తమ బాధను విన్నవించుకున్నారు. అయినా పట్టించుకోకపోవడంతో రోడ్డెక్కారు.

ప్రమోషన్‌కు తగిన జీతాలివ్వాలి

- తుమ్మల కుమార్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్‌యూనియన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి

మాకు ప్రమోషన్ కల్పించినా జీతం ఇవ్వలేదు. సబ్‌స్టేషన్‌లో 20 గంటల పాటు పనిచేసే మాకు రూ. 28వేలు ఇవ్వాల్సి ఉండగా, రూ.18వేలే ఇస్తున్నారు. దాంతో పాటు మా కార్మికుల అరియర్స్ రూ.6.80 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రమాదంతో కూడిన విధులు నిర్వహిస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ డిస్కం పరిధిలోనే కాంట్రాక్టు కార్మికులకు ఈ అన్యాయం జరుగుతుంది.

నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

వేట విరామ భృతి చెల్లించాలని మత్స్యకారుల నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

మత్స్యకారులకు వేట విరామ సమయంలో భృతి కింద రూ.20 వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తక్షణం ఆ మొత్తాన్ని చెల్లించాలని ఎపి మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లోని ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు వేట విరామ సమయంలో రూ.10 వేల చొప్పున మత్స్యకారులందరికీ భృతి ఇచ్చిందన్నారు. 2024 ఎన్నికల సమయంలో చంద్రబాబు పలు సభల్లో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే రూ.20 వేల చొప్పున భృతి ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తవుతున్నప్పటికీ మత్స్యకారులకు ఇవ్వవలసిన భృతి నేటికీ చెల్లించకపోవడం శోచనీయమన్నారు. డీజిల్‌పై ఇస్తున్న రాయితీని లీటరుకు రూ.9 నుంచి రూ.20కు పెంచాలని డిమాండ్ చేశారు. జెట్టీ ఫీజులు రద్దు చేయాలన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో బోట్ల మరమ్మతులకు కనీసం స్థలం కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. అనంతరం ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, నాయకులు కెవిపి చంద్రమౌళి, రామకృష్ణ, గనగళ్ల ఎర్రోడు, శ్రీనివాస్, కర్రి శ్రీను పాల్గొన్నారు.

జిల్లాల అభివృద్ధి ప్రణాళికలపై సంఘాలను, పార్టీలను సంప్రదించాలి

- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

జిల్లాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడం మంచి విషయమే అయినప్పటికీ అటువంటి ప్రణాళికలు తయారు చేసే సమయంలో ఆయా ప్రాంతంలోని ప్రజల అవసరాలు ఏమిటో తెలుసుకోవడం, అదే సందర్భంలో స్థానిక ప్రజలలో పని చేసే వివిధ సంస్థలు, సంఘాలు, పార్టీను సంప్రదించడం, వారి అభిప్రాయాలకు విలువ ఇవ్వడం అవసరమని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ తెలిపారు. ఈ మేరకు ఆయన సిఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఆ వివరాలను గురువారం మీడియాకు వెల్లడించారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతంలో ఉన్న ప్రకృతి వనరులను ఆ ప్రాంత అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి ఉపయోగించాలని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో ప్రజల అవసరాలేమిటో తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలోని వరుస ప్రభుత్వాలు ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న సందర్భాలు ఇటీవల కాలంలో లేవన్నారు. అందువల్లే రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటినా నేటికీ ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని, మరికొన్ని ప్రాంతాలు కూడా వాటి సరసన చేరాయని తెలిపారు. ప్రభుత్వ చర్యలు మాటలకేగానీ, చేతలలో కనబడడం లేదన్నారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అదే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్న విశాఖ జిల్లా పంచగ్రామాల భూ సమస్యనేనని అజశర్మ తెలిపారు. పాతికేళ్లుగా ఆ సమస్య అపరిష్కృతంగా ఉందన్నారు. ఇటువంటివి అనేకం ఉన్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై తమ అభిప్రాయాలను గతంలో వివిధ సందర్భాలలో ప్రభుత్వం, అధికారుల దృష్టికి తెచ్చామని, ఇప్పుడు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందువల్ల పై అంశాలను గమనంలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'వక్ఫ్' సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

- ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో దీక్షలు

దీక్షల్లో ముస్లిములకు మద్దతుగా మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ బిల్లును వ్యతిరేకించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతిలోని పెద్ద మసీదు సమీపంలో ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు సిపిఎం, జనవిజ్ఞాన వేదిక, సిపిఐఎంఎల్, వైసిపి, ఆర్‌పిఐ, సిఐటియు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్‌పులి మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని అమలు చేయొద్దని కోరుతున్నా.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం అన్యాయమన్నారు. రఫీ హిందుస్తాని మాట్లాడుతూ ఈ చట్టాన్ని రద్దు చేయకపోతే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చి ముస్లింలను అణగదొక్కేలా వ్యవహరిస్తోందన్నారు. ఈ చట్టం వల్ల ముస్లింలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. కేంద్రం ముస్లింలపై వివక్ష చూపుతోందన్నారు. ఆర్‌పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల ద్రోహి మోడీ అని అన్నారు. ఎన్‌ఆర్‌సి చట్టం తీసుకొచ్చి ముస్లింలను ఈ దేశం నుంచి తరిమేయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఐక్యంగా పోరాడటంతోనే ఆ చట్టాన్ని రద్దు చేసేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పి.వేణుగోపాల్, నాయకులు బుజ్జమ్మ, జెవివి నాయకులు ఎస్.రఫి, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ కాసిం సాహెబ్, సిపిఐఎంఎల్ నాయకులు వెంకయ్య, మునిరత్నం, బిసి సంఘర్షణ సమితి అధ్యక్షులు బి.లక్ష్మయ్య, ముస్లిం ఐక్యవేదిక అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, షేక్ అమీర్‌బాష పాల్గొన్నారు.

నేతన్నలందరికీ ఉచిత విద్యుత్‌ను అమలు చేయండి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

చేనేతపై ఆధారపడి పనిచేస్తున్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ జిఒ విడుదల చేసిందన్నారు. అయితే, 93 వేల మందికి మాత్రమే ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తామని ప్రకటించిందని, చేనేతపై ఆధారపడి పనిచేస్తున్న వారందరికీ ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని కోరారు. గతంలో వైసిపి ప్రభుత్వం సొంత ఇంట్లో మగ్గం ఉన్న వారికి మాత్రమే నేతన్న నేస్తం పథకం అమలు చేసిందన్నారు. సామూహిక మగ్గాల షెడ్డుల్లో నేత నేసే వారికి, సహకార సంఘాలలో నేత నేస్తున్న వారికి ఆ పథకం అమలు చేయలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అదేవిధంగా సొంత ఇంట్లో మగ్గం ఉన్నవారికి మాత్రమే ఉచిత విద్యత్‌ను అమలు జరుపుతామన్నట్లుగా ప్రభుత్వ ప్రకటన ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సహకార సంఘాలలో నేత నేస్తున్న వారికి, షెడ్డు కార్మికులకు, చేనేతపై ఆధారపడి పని చేస్తున్న ఉపవృత్తుల వారికి ఉచిత విద్యుత్‌ను వర్తింపజేయాలని కోరారు.

సస్పెన్షన్లు ఎత్తేయాలని ఉపాధ్యాయుల ధర్నా

ధర్నా వద్ద శీర్షాసనం వేసి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుప్పిలి మోడల్ స్కూల్లో పదో తరగతి పరీక్షల మాస్ కాపీయింగ్ పేరుతో 14 మంది ఉపాధ్యాయులపై విధించిన సస్పెన్షన్లను ఎత్తివేయాలని ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై సస్పెన్షన్లు ఎత్తివేయాలని, డిఇఒను బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యాన శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు చౌదరి రవీంద్ర, మజ్జి మధన్‌మోహన్, తంగి మురళీమోహన్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలను అవలంభిస్తోన్న డిఇఒ తిరుమల చైతన్యను వెంటనే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కుప్పిలి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో డిఇఒ, ఎచ్చెర్ల ఎంఇఒ ఉద్దేశపూర్వకంగా కక్షసాధింపు చర్యలను అవలంభించి హడావుడి చేశారన్నారు. మాస్ కాపీయింగ్ జరిగిందని చెప్తున్న డిఇఒ స్లిప్‌లు ఎక్కడ పట్టుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. దొరికాయని చెప్తున్న స్లిప్‌ల్లో ఉన్న అంశాలను జవాబు పత్రంలో ఎక్కడైనా రాసినట్లు ఆధారాలు ఉంటే చూపాలన్నారు. ఉద్దేశపూర్వకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అమానుషంగా ప్రవర్తించిన తనిఖీ బృందంపై చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద కాకుండా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉన్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధ్యాయులపై పెట్టిన క్రిమినల్ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్‌ను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, గొంటి గిరిధర్, పొందూరు అప్పారావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి, డిటిఎఫ్ నాయకులు పేడాడ కృష్ణారావు, ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భానుమూర్తి, ఎస్‌టియు నాయకులు ఎస్.వి రమణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ : అప్పిరెడ్డి

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో 30 చోట్ల వైసిపి గెలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 51 చోట్ల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో టిడిపి అధికార దుర్వినియోగం చేసిందని తెలిపారు. అన్ని ఒత్తిళ్లనూ అధిగమించి 30కిపైగా స్థానాల్లో వైసిపి విజయం సాధించిందని అన్నారు. చంద్రబాబు దుర్మార్గాలకు ప్రజలే గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. అడ్డగోలుగా పదవులు దక్కించుకునేందుకు కూటమి పార్టీలు అత్యంత నీచమైన దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డాయని వివరించారు. తమకు బలం లేకపోయినా బెదిరింపులు, కేసులు, వేధింపులతో ఏదో ఒక విధంగా పదవులు చేజిక్కించుకునేందుకు కుటిల రాజకీయంతో బరితెగించారని అన్నారు. 51 చోట్ల ఎన్నికలు జరిగితే వైసిపి 30 చోట్ల, టిడిపి 11, జనసేన ఒకచోట పదవులు దక్కించుకున్నాయని వివరించారు. మరో పది చోట్ల ఎన్నికలను వాయిదా వేయించారని తెలిపారు. కూటమి నాయకులు ఎంత బెదిరించినా వైసిపి నాయకులు, కార్యకర్తలు చెక్కుచెదరలేదని అన్నారు. ఈ తీర్పు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని అన్నారు.

మణిపాల్ సిగ్నాలో ఎల్‌ఐసి వాటాల కొనుగోలు..!

- తద్వారా వైద్య బీమా రంగంలోకి ప్రవేశం



న్యూఢిల్లీ : వైద్య బీమా రంగంలోకి ప్రవేశించడానికి ప్రభుత్వ జీవిత బీమా దిగ్గజం ఎల్‌ఐసి చేస్తోన్న ప్రయత్నాలు చివరి దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. ఇందుకోసం మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో మైనారిటీ వాటా కొనుగోలుకు తుది కసరత్తు చేస్తోందని ఆంగ్ల మీడియాలో రిపోర్టులు వస్తోన్నాయి. మణిపాల్ సిగ్నాలో 40- 49 శాతం వాటాను కొనుగోలు చేయనుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. దీని విలువ రూ.3,500-3,750 కోట్లుగా ఉండొచ్చుని అంచనా వేస్తున్నారు. వైద్య బీమాలోకి ప్రవేశించనున్నట్లు ఇటీవలే ఎల్‌ఐసి ఛైర్మన్ సిద్దార్థ మోహంతి వెల్లడించారు. ఈ నెలాఖరు కల్లా స్పష్టత ఇవ్వనున్నామని చెప్పారు. మణిపాల్ సిగ్నాలో మైనారిటీ వాటా కొనుగోలుకు ఎల్‌ఐసి ఇప్పటికే సూత్రప్రాయంగా బోర్డు ఆమోదం పొందిందని తెలుస్తోంది. ఎల్‌ఐసి విలువ, బోర్డు నిర్ణయాలు ఇతరత్రా అవకాశాల్ని పరిగణనలోకి తీసుకొని వైద్య బీమా సంస్థలో వాటా కొనుగోలు ఉంటుందని మోహంతి తెలిపారు. బీమా రంగంలోకి ప్రవేశించడం ద్వారా తన ఉనికిని మరింత విస్తరించుకోవాలని ఎల్‌ఐసి లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్‌ఐసి నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లకు చేరాయి. గురువారం బిఎస్‌ఇలో ఎల్‌ఐసి షేర్ విలువ 1.79 శాతం పెరిగి రూ.800.65 వద్ద ముగిసింది.

పని ఒత్తిడిపై 40 శాతం మంది ఆందోళన

- ఎల్‌జి సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : పని ఒత్తిడి అధికంగా ఉందని 40 శాతం మంది ఆందోళన వ్యక్తం చేసినట్లు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ సర్వేలో వెల్లడయ్యింది. నీల్సన్ ఐక్యూ భాగస్వామ్యంతో 1313 మందిపై 'లైఫ్ ఈజ్ గుడ్' పేరుతో అధ్యయనం చేసినట్లు ఎల్‌జి తెలిపింది. గడిచిన ఐదేళ్లుగా పని, జీవితం మెరుగుపడిందని 24 శాతం వర్కింగ్ ప్రొఫెషన్స్ పేర్కొన్నారు.

వ్యక్తిగత లక్ష్యాలపై 38 శాతం ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ బంధాల ద్వారా సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతున్నామని 51 శాతం పేర్కొన్నారు.

భారత వాయుసేనతో బంధన్ బ్యాంక్ ఒప్పందం

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని బంధన్ బ్యాంక్ భారత వాయు సేనతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ రంగంలో పని చేసే రక్షణ సిబ్బంది వేతనాల ఖాతాలను 'బంధన్ బ్యాంక్ శౌర్య సాలరీ ఎకౌంట్' పేరుతో నిర్వహించడానికి భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఆ బ్యాంక్ పేర్కొంది.

జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఎకౌంట్ సహా సిబ్బంది, వారి కుటుంబానికి భద్రత, ఆకర్షణీయ వడ్డీ రేట్లను అందించనున్నట్లు బంధన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజిందర్ బబ్బర్ తెలిపారు. ఈ సంస్థకు ప్రస్తుతం 6,300 శాఖలున్నాయి.

ఇన్ఫోసిస్‌లో మరోమారు ట్రైనీల తొలగింపు..!

బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ మరోమారు తమ ట్రైనీ ఉద్యోగులపై వేటు వేసిందని సమాచారం. తుది ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రోగ్రాంలో విఫలమైన కారణంగా 40-45 మంది ట్రైనీలను తొలగిస్తూ ఈమెయిల్స్ పంపినట్లు రిపోర్టులు వస్తోన్నాయి. ఫైనల్ అసెస్‌మెంట్‌లో రాణించలేకపోయినందున ఫౌండేషన్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కింద అర్హతను సాధించలేకపోయారని ఆ సంస్థ ట్రైనీలకు పంపిన మెయిల్‌లో పేర్కొంది. లేఆఫ్ ఎదుర్కొన్న ట్రైనీలకు రిలీవింగ్ లెటర్‌తో పాటూ ఒక నెల ఎక్స్‌గ్రేషియో ఇవ్వనుంది. కాగా.. ఈ విషయాన్ని ఆ కంపెనీ ధ్రువీకరించలేదు. గత నెలలోనూ మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీ ఉద్యోగులను బలవంతంగా బయటికి పంపించి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ విషయమై ట్రైనీలు ఏకంగా ప్రధాన మంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు.

గ్రామోత్సవంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు ప్రారంభం

- భృంగి వాహన సేవలో స్వామి అమ్మవార్లు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైల క్షేత్రంలో ఉగాది ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్వామి అమ్మవార్లకు భృంగి వాహన సేవ నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం చేపట్టారు. గ్రామోత్సవంలో సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీ మేళం, కొమ్ము కొయ్య నృత్యం, ముంబాయి డోల్ దేశ్, కుణిత, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్ర డోలు, జాంజ్ పథక్ (కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవ నృత్యం, తప్పట చిందు, బీరప్ప డోలు, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలు ఆకట్టుకున్నాయి.

వేతన బకాయిలపై ఉక్కు కార్మికుల ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న అయోధ్యరామ్, చిత్రంలో రామస్వామి తదితరులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ కార్మికులకు తక్షణం వేతన బకాయిలు చెల్లించాలంటూ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. వేతన బకాయిలు చెల్లించడంతో పాటు హెచ్‌ఆర్‌ఎను పునరుద్ధరించాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని పెద్దపెట్టున నినదించారు. సంఘం అధ్యక్షులు వైటి.దాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ.. ఏడు నెలలుగా వేతనాల చెల్లింపుల్లో యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరును ఖండించారు. గడిచిన నాలుగు మాసాల్లో కార్మికులు రూ.10,200 కోట్ల విలువైన ఉత్పత్తులు చేశారని, అలాంటి వారికి వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. అర్ధాకలితో కార్మికులు కష్టించి పని చేస్తుంటే వారి కష్టాన్ని దోచుకునే పనిలో ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం ఉన్నాయని విమర్శించారు. హెచ్‌ఆర్‌ఎను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉక్కు నగరం క్వార్టర్స్‌లో విద్యుత్ ఛార్జీలను 16 రెట్లు పెంచేశారన్నారు. యాజమాన్యం వాటిని తక్షణం రద్దు చేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించినా, దానిలో ఉద్యోగుల జీతాల చెల్లింపునకు, ఉత్పత్తిని పెంచడానికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. ఈ నిధులను సరైన పద్ధతిలో వినియోగించే విషయంలో యాజమాన్యం అనుసరిస్తోన్న విధానాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి కర్మాగారాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, టివికె.రాజు, కె.గంగాధర్, నీలకంఠం, పుల్లారావు, కెవి.సత్యనారాయణ, ముని వెంకటరమణ, ఎ.శ్రీనివాస్, అప్పారావు, దుర్గాప్రసాద్, ప్లాంట్‌లోని వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

కెనన్ నుంచి కొత్త ఇఒఎస్ ఆర్50వి

న్యూఢిల్లీ : ప్రముఖ కెమెరా ఉత్పత్తుల కంపెనీ కెనన్ కొత్తగా ఇఒఎస్ ఆర్ 50 వి మోడల్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇఒఎస్ ఆర్50 మిర్రర్‌లెస్ కెమెరా కలిగిన దీని ధరను రూ.79,995గా నిర్ణయించింది. ఇది ఫిల్మ్‌మేకర్లు, డిజిటల్ స్టోరీ టెల్లర్స్ అవసరాలను తీర్చనుందని ఆ కంపెనీ పేర్కొంది. 4కె 30పి రికార్డింగ్, ఫుల్ హెచ్‌డి 120పి స్లో మోషన్ క్యాప్చర్ ఫీచర్లను కలిగి ఉందని తెలిపింది.

మొబిల్‌వేర్ టెక్నాలజీస్‌లో జాగల్‌కు వాటా

హైదరాబాద్ : పేమెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ మొబిల్‌వేర్ టెక్నాలజీస్‌లో 38 శాతం వాటాను స్వాధీనం చేసుకున్నట్లు జాగల్ ప్రీపెయిడ్ సొల్యూషన్స్ వెల్లడించింది. ఈ వాటాను రూ.22.85 కోట్లతో కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. పోస్ట్ ఇష్యూ ద్వారా 26 శాతం వాటాను రూ.15.60 కోట్లతో, మరో 12.34 శాతం వాటాను ప్రమోటర్ల నుంచి రూ.7.25 కోట్లతో స్వాధీనం చేసుకున్నట్లు జాగల్ ఎండి, సిఇఒ అవినాష్ గొడ్‌ఖింది తెలిపారు.

వెలువడినవి



24వ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదా
2025 జనవరి 17-19 తేదీల్లో కొల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ ఆమోదించినది
రూ. 20/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

సంపాదకీయం

అ'న్యాయం'!

అన్యాయం, అవమానం ఎదురైనప్పుడు న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించటం, ఏళ్ల తరబడి ఉపశమనం కోసం ఎదురుచూడడం సహజం. కానీ, న్యాయం దొరుకుతుందని ఆశించిన చోట నుంచి అన్యాయానికి మించిన అన్యాయంగా వ్యాఖ్యలు వినాల్సి వస్తే ...? జరిగిన అవమానం నుంచి తేరుకోవటానికి కాస్తయినా ఊరట దక్కకపోగా, గాయం మరింత రేగేలా తీర్పులు వినాల్సి వస్తే ..? అదెంత దారుణం! ఎంత అవమానకరం! నిందితులకు పెద్ద శిక్షలు వేసేంత నేర తీవ్రతో, సాక్ష్యాధారాలో లేకపోతే లేకపోవొచ్చు. అందులో దర్యాప్తు సంస్థల లోపమూ ఉండొచ్చు. అత్యాచార యత్నానికి గురై అవమాన భారంతో తల్లడిల్లే బాధితుల పట్ల, వారి మానసిక స్థితి పట్ల కోర్టులు కనీసంలో కనీసమైన మానవీయ స్పందన కనపరచాలి. సున్నితాంశాలను అంతే సున్నితంగా పట్టించుకోవాలి. ఈ సహజ మానవీయ ప్రవర్తన కొంతమంది న్యాయమూర్తుల్లో లోపిస్తుందని, ఇది బాధాకరమని సర్వోన్నత న్యాయస్థానం మొన్నటి అలహాబాద్ హైకోర్టు తీర్పు విషయంలో కరాఖండిగా వ్యాఖ్యానించటం హర్షనీయం.

2021 నవంబరులో ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి ఒక మహిళ తన 11 ఏళ్ల బాలికతో వెళుతున్నప్పుడు ఇద్దరు యువకులు బైకుపై వచ్చి, బాలికను ఇంటివద్ద దింపుతామని తమ వెంట తీసుకెళ్లారు. మార్గమధ్యలో బాలిక ఛాతిపై చేతులు వేసి, అసభ్యంగా ప్రవర్తించారు. కల్వర్టు వద్దకు లాక్కెళ్లి, పైజామాను లాగుతున్నప్పుడు బాలిక పెద్దగా కేకలు వేయడంతో స్థానికుల రాకను గమనించి, ఆ యువకులు పరారయ్యారు. తల్లి ఫిర్యాదు మేరకు నిందితులపై సెక్షన్ 376, పోక్సో చట్టంలోని సెక్షన్ 18 కింద కేసు పెట్టారు. ఈ కేసు అలహాబాద్ హైకోర్టు ముందుకు వచ్చినప్పుడు- జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా ఈనెల 17వ తేదీన వివాదాస్పదమైన తీర్పు వినిపించారు. బాలిక ఛాతిపై చేతులు వేయడం, పైజామా లాగటం అత్యాచారయత్నంగా పరిగణించలేమంటూ కేసు కొట్టేశారు. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు, అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 'వియ్ ద విమెన్ ఆఫ్ ఇండియా' అన్న సంస్థ సవాలు చేయటంతో సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని, తీర్పుపై స్టే విధించింది. ఈ సందర్భంగా జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ లతో కూడిన ధర్మాసనం చాలా ఘాటు వ్యాఖ్యలు చేసింది. "ఇది సున్నితత్వం లోపించిన తీర్పు. తీర్పు రాసిన వ్యక్తి సున్నితత్వ లోపానికి ఇది నిదర్శనం." అని పేర్కొంది. దీనిపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది.

రాష్ట్ర హైకోర్టుల నుంచి ఇలాంటి సున్నితత్వం లోపించిన తీర్పు రావడం ఇదే మొదటిసారి కాదు. 2021 ఫిబ్రవరిలో బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తి జస్టిస్ పుష్ప దాదాపుగా ఇలాంటి తీర్పే ఇచ్చారు. 'నేరుగా బాలిక శరీరంపై కాక దుస్తులపై చేతులు వేసినప్పుడు అది అత్యాచారయత్నం కాదు. బాలిక చేతిని పట్టుకుని, అతను ప్యాంట్ జిప్ తెరిచినంత మాత్రాన లైంగిక దాడిగా పరిగణించలేం' అని పేర్కొని, విమర్శలను ఎదుర్కొన్నారు. దరిమిలా శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యే అవకాశాన్ని కోల్పోయారు. అసహజ లైంగిక చర్యతో భార్య మృతికి కారణమైన వ్యక్తికి సంబంధించిన కేసులో ఇటీవల చత్తీస్‌ఘర్ హైకోర్టు ఇచ్చిన తీర్పు కూడా వివాదాస్పదమైంది. భార్యతో అలాంటి చర్యకు పాల్పడ్డం నేరంగా భావించలేమని పేర్కొంటూ, దిగువ కోర్టు విధించిన శిక్షను కొట్టేసింది. భార్య అనుమతి లేకుండా భర్త ఆమెతో లైంగిక చర్య జరపటం నేరంగా పరిగణించటానికి వీల్లేదని కేంద్ర ప్రభుత్వం 2024 అక్టోబరులో సుప్రీంకోర్టుకు నివేదించింది. వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలన్న కొంతమంది వాదనపై తన అభిప్రాయం చెప్పాల్సిందిగా సుప్రీంకోర్టు అడిగినప్పుడు కేంద్రం ఈ విధంగా స్పందించింది.

మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలను సున్నిత, మానవీయ, సమానత్వ భావనలతో కాక భూస్వామ్య, వినిమయ భావజాల దృష్టితో చూడడం ఈ సమాజపు దుర్మార్గం. అదే తరహా సంకుచిత దృష్టిని కొంతమంది న్యాయమూర్తులూ ప్రదర్శించటం విచారకరం. సున్నితమైన అంశాల్లో చేసే తీవ్ర వ్యాఖ్యలు సమాజంపై ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయో న్యాయస్థానాలు ముందుగానే ఆలోచించాలి. బాధితులను మరింత బాధపెట్టటం తమ స్థానాలకు ఏమాత్రం గౌరవప్రదం కాదని గుర్తించాలి.

మహనీయుల మాట



ముఖం మీద
అందమైన చిరునవ్వు లేకపోతే
అందమైన దుస్తులు వేసుకున్నా
ముస్తాబు పూర్తి కానట్లే.
- గాంధీజీ

చంద్రబాబు నాయుడు గారూ...

కాలం మారింది! మీరూ మారాలి!!

వ్యాఖ్య

ప్రజామిత్ర

ముప్పై ఏళ్ల క్రితం తాను చెప్పిన "టూరిజం" సిద్ధాంతం సరైనదేనని ఇప్పటికైనా కమ్యూనిస్టులు అంగీకరించారంటూ నిన్న జరిగిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేసిన ప్రకటన హాస్యాస్పదంగా వుంది. ఏ కమ్యూనిస్టు ఎక్కడ చెప్పారో మాకు తెలియదు. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ప్రతినిధులుగా ఉన్న సిపిఐ(ఎం)కు సంబంధించినంత వరకు 1999లో చంద్రబాబు నాయుడు గారు విజన్ 2020 పేరుతో "కమ్యూనిజానికి కాలం చెల్లిందని టూరిజం మిగిలింద"ని చెప్పిన సిద్ధాంతాన్ని ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నది. నాడు సిపిఐ(యం) ఆత్మవిశ్వాసంతో చెప్పిన మాట నేడు మరింత వాస్తవ రూపం దాలుస్తున్నది. కమ్యూనిజానిదే భవిష్యత్తని పరిణామాలు రుజువు చేస్తున్నాయి.

ఈ 30 సంవత్సరాలలో ప్రపంచంలో చాలా మార్పులు వచ్చాయి. ఆనాడు కమ్యూనిస్టులు చెప్పినట్లుగానే ఈరోజు ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్నది. చంద్రబాబు నాయుడు గారు చెప్పిన విజన్ 2020 ఎలాంటి ఫలితాలు ఇవ్వకపోగా అసమానతలను తీవ్రంగా పెంచింది. ప్రపంచంలోనే అతి గొప్ప సంపన్నులుగా కొద్దిమంది ఆంధ్రులు ఉన్న మట వాస్తవం. అదే సమయంలో అత్యంత నిరుపేదలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడే కేంద్రీకరించి ఉన్నారన్నది అంతకన్నా గొప్ప సత్యం. పి-ఫోర్ పేరుతో పేదరిక నిర్మూలనకు ఒక కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రకటించడమే అందుకు నిదర్శనం. 25 సంవత్సరాల తర్వాత పేదరిక నిర్మూలనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, చివరికి కార్పొరేట్ల సహాయంతో పేదరికం నిర్మూలిస్తామని చెప్పాల్సిన దుస్థితి చంద్రబాబు గారి టూరిజం సిద్ధాంత వైఫల్యానికి నిదర్శనం. ఈ పాతిక సంవత్సరాల కాలంలో ప్రజల ఆస్తులను, ప్రకృతి సంపదను కొల్లగొట్టి బడా కార్పొరేట్లకు కట్టబెట్టారు.

అభివృద్ధి పేరుతో లక్షలాది ఎకరాలు రైతుల నుండి బలవంతంగా లాక్కొని కార్పొరేట్లకు అప్పజెప్పారు. వారా భూములను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి లోన్లు తీసుకొని ఎగ్గొట్టి లాభపడ్డారు. పరిశ్రమలు రాలేదు. ఉద్యోగాలు రాలేదు. పేదరికం తగ్గలేదు. గత 25 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన భూమి ఎంత? పెట్టిన పరిశ్రమలు ఎన్ని? ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని? నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రభుత్వం బట్టబయలు చేయాలి. అప్పుడే టూరిజం సిద్ధాంతం అసలు

రూపం ప్రజలకు అర్థం అవుతుంది.

ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందని 2024-25 ఆర్థిక సర్వేనే చెబుతున్నది. ఒక అంతర్జాతీయ సర్వే ప్రకారం భారతదేశంలో ఉన్న 140 కోట్ల మందిలో 100 కోట్ల మందికి కొనుగోలు శక్తి లేదు. ప్రజల ఆదాయాలు పడిపోయి విహార యాత్రల ఖర్చు కూడా తగ్గించుకున్నారు. అందుకే టూరిస్ట్ కేంద్రాలు కూడా బోసిపోతున్నాయి. హోటల్ ఆక్యుపెన్సీస్ తగ్గిపోతున్నాయి. 2022లో లక్ష 66 వేల మంది విదేశీ టూరిస్టులొస్తే ఆ సంఖ్య 2023కి 60 వేలకు పడిపోయింది. టూరిస్టు లెక్కల్లో అత్యధికులు దేవాలయాలను సందర్శిస్తున్నవారే. పేదరికం, అసమానతలు పెరిగే కొద్దీ దిక్కులేని జనం భక్తి వైపు మళ్ళుతున్నారు. టూరిజం డిపార్ట్‌మెంట్ నుంచి లెక్కలు తెప్పించుకొని చంద్రబాబు పరిశీలిస్తే వాస్తవాలు అర్థమవుతాయి.

అరకు ఒక టూరిస్ట్ ప్రాంతం. అక్కడ గిరిజనుల పరిస్థితి ఎలా ఉందో ఒకసారి చూడండి. అరకు కాఫీ పేరుతో పార్లమెంటులో స్టాల్ పెట్టి వాళ్ళని ఉద్ధరిస్తున్నానని చంద్రబాబు గారు చెప్తున్నారు. అదే కాఫీ పండిస్తున్న రైతులకు ఇస్తున్న గిట్టుబాటు ధర ఎంతో చెప్పాలి. ఆఖరికి బకాయిలు కూడా చెల్లించలేని దుర్గతి ప్రభుత్వానిది. అసలు సిసలైన ఆర్గానిక్ కాఫీగా ఉన్న అరకు కాఫీకి ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహం ఏమిటి? అరకు కాఫీ బ్రాండ్‌తో గిరిజనులకు లాభం జరుగుతున్నదా? లేదా వాటిని మార్కెట్ చేసి అమ్ముతున్న కార్పొరేట్ల లాభాలు పెరుగుతున్నాయా పరిశీలించి చెప్పాలి. ఎవరి వాటా ఎంతో లెక్కలేసి అసెంబ్లీలో చెప్పండి. టూరిజం పేరుతో గిరిజన కళారూపాలతో

> ఇది 1999 కాదు. ప్రపంచం మారిపోతున్నది. మీరూ మారండి. 2000 సంవత్సరం నాడు యువతరంగా ఉన్నవారు -సో కాల్డ్ మిలీనియల్స్-మధ్యంతర తరంగా ఉంది. వారు ఇప్పుడు తమ పిల్లల భవిష్యత్తు గురించి విచారిస్తున్నారు. నేడున్నది జడ్ జనరేషన్. ఈ కొత్త తరం సంక్షోభంలో ఉంది. ఉన్న ఉద్యోగాలు ఉంటాయో ఊడతాయో తెలియక, కొత్త ఉద్యోగాలు రాక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నది. కొత్త మార్గం కోసం అన్వేషిస్తున్నది. మీరు చెప్పే పరిష్కారం ఫలితాలను ఇవ్వడం లేదు. ఇప్పటికీ పాత చింతకాయ పచ్చడి సిద్ధాంతాన్ని పట్టుకొని వేలాడితే ఈ రాష్ట్రం అభివృద్ధి కాదు.

వ్యాపారం చేయడం మినహా ఆ కళాకారులకు మీరు అందిస్తున్న ప్రోత్సాహం ఏమిటి? టూరిజం పేరుతో రాజ్యాంగబద్ధమైన 1/70 చట్టాన్ని ఉల్లంఘించి భూముల్ని సంపన్నులకు అప్పగిస్తున్నారు. దీర్ఘకాల లీజులు పేరుతో గిరిజన భూములపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. అక్కడ గిరిజనులను టూరిస్ట్ హోముల్లో కూలీలుగా మారుస్తున్నారు. ఇదేనా టూరిజం అభివృద్ధి?

గత 30 సంవత్సరాలలో 15 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు గారే అధికారంలో ఉన్నారు. రాష్ట్రం ఏం సాధించిందో ఆయన చెప్పాలి. ఆయన వ్యక్తిగత సమర్థత గురించి ఎవరూ ప్రశ్నించడం లేదు కానీ సమర్థవంతంగా సంపన్నులను ఆదుకున్నారు. విజన్ 2020 సమీక్షించకుండానే 2047 అంటూ కొత్త రాగం తీస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారు ఒక్కసారి ప్రపంచం వైపు చూడాలని కోరుతున్నాము. అమెరికా తీవ్ర సంక్షోభంలో ఉంది. యూరోపియన్ దేశాలు అస్థిరతలో ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ సలహాలను, షరతులను అత్యధిక పేద దేశాలు తిరస్కరిస్తున్నాయి. ఈ ప్రతిఘటనతో ప్రపంచ బ్యాంకు తన ఆలోచనల్ని మార్చుకుంటున్న వైనం కనిపిస్తున్నది. ఇవి ఏమీ చంద్రబాబు నాయుడు గారి గమనంలో ఉన్నట్లు లేదు. ఎవరో ఎక్కడో చెప్పిన నాలుగు ముక్కలను పట్టుకుని ఆయన సంబరపడిపోవడం చూస్తుంటే ఆయన అల్ప సంతోషానికి విచారించడం మినహా చేయగలిగింది లేదు. మేము చెప్పదలుచుకున్నది ఒక్కటే. చంద్రబాబు నాయుడు గారూ! ఇది 1999 కాదు. ప్రపంచం మారిపోతున్నది. మీరూ మారండి. 2000 సంవత్సరం నాడు యువతరంగా ఉన్నవారు -సో కాల్డ్ మిలీనియల్స్- మధ్యంతర తరంగా ఉంది. వారు ఇప్పుడు తమ పిల్లల భవిష్యత్తు గురించి విచారిస్తున్నారు. నేడున్నది జడ్ జనరేషన్. ఈ కొత్త తరం సంక్షోభంలో ఉంది. ఉన్న ఉద్యోగాలు ఉంటాయో ఊడతాయో తెలియక, కొత్త ఉద్యోగాలు రాక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నది. కొత్త మార్గం కోసం అన్వేషిస్తున్నది. మీరు చెప్పే పరిష్కారం ఫలితాలను ఇవ్వడం లేదు. ఇప్పటికీ పాత చింతకాయ పచ్చడి సిద్ధాంతాన్ని పట్టుకొని వేలాడితే ఈ రాష్ట్రం అభివృద్ధి కాదు.

అసమానతలు లేని కొత్త సమాజం కావాలని ఈరోజు యువత కోరుకుంటుంది. అందుకు టూరిజం కాదు కావాల్సింది కమ్యూనిజం. టూరిజానికి కమ్యూనిస్టులు వ్యతిరేకం కాదు. అది వినోదంతో పాటు విజ్ఞానం అందించే యాత్రలుగా ఉండాలి. లాభాలు సంపాదించిపెట్టే సాధనం కాదు. మధ్యతరగతి ప్రజలు సంవత్సరం పొడుగునా సంపాదించుకున్న దాంట్లో మిగిలిన కొద్ది మొత్తాలను ఖర్చు పెట్టించడానికి ఇది పనికి వస్తుంది. ఇది ఉత్పత్తి రంగం కాదు. ఉత్పత్తి రంగాల్లో సృష్టించబడిన సంపదను ఖర్చు పెట్టే సర్వీస్ రంగం టూరిజం. సర్వీస్ రంగం మీద ఆధారపడి మన దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం దిక్కు తోచని స్థితిలో ఉంది. 35 సంవత్సరాల క్రితం కమ్యూనిజాన్ని పాతాళంలోకి తొక్కామని దురహంకారంతో ప్రకటించిన అమెరికా ఇప్పుడు అదే కమ్యూనిజం తమకు ప్రథమ శత్రువని గగ్గోలు పెడుతున్నది. ఆ కమ్యూనిస్టు వ్యతిరేక ఊబిలోకి మన దేశాన్ని దించాలని ప్రయత్నిస్తున్నది. మోడీ తలొగ్గుతున్నారు. చంద్రబాబు తాళం వేస్తున్నారు.

అమెరికాలో అడుగు పెడితే చాలనుకున్న యువతరం నేడు వీసాకు అప్లై చేయడానికే జంకుతున్నది. కావాలంటే ఈనాడు పేపర్ చదవండి. ఈ మార్పు బాబు గారికి అర్థం కావడం లేదా? ప్రపంచం తిరిగి సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధ దశలోకి అడుగు పెడుతున్నదన్న విశ్లేషకుల మాటలు వినపడటం లేదా? లేదంటే ఒకసారి మీరు వింతగా చెపుతున్న "ఏ.ఐ"ను ఒకసారి అడిగి చూడండి. ఏమి చెపుతుందో? ఏ ఇజం వైపు ప్రపంచం ప్రయాణిస్తుందో మనకు అర్థమవుతుంది.

★

అభిప్రాయం

ఇబ్బందుల్లో నల్ల సముద్ర నౌకా ఒప్పందం?

నల్ల సముద్ర ప్రాంతంలో నౌకల స్వేచ్ఛా రవాణా, ఇంధన వ్యవస్థలపై అమెరికా, రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరిన ఒప్పందం ఇబ్బందుల్లో పడిందా అంటే వస్తున్న వార్తలు దాన్నే సూచిస్తున్నాయి. పరస్పరం ఇంధన వ్యవస్థల మీద దాడులు చేసుకోకూడదనేది దీనిలో ప్రధాన అంశం. దీన్ని ఉల్లంఘించినట్లు రెండు దేశాలు బుధవారం నాడు పరస్పరం ఆరోపించుకున్నప్పటికీ అమెరికా రంగంలోకి దిగితే పరిస్థితి చక్కపడవచ్చు. అయితే తమ వ్యవసాయ, ఎరువుల ఎగుమతి లావాదేవీలకు సంబంధించి తమ రిజర్వు, వ్యవసాయ బ్యాంకులు, ద్రవ్య సంస్థల మీద ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తేనే తమ వైపు నుంచి ఒప్పందం అమలు జరుగుతుందని అంటూనే మార్చి 18 నుంచి తాము ఎలాంటి దాడులు చేయలేదని రష్యా అంటోంది. అదంతా నిజం కాదు, ఆ రోజు నుంచి ఇప్పటికి ఎనిమిది ఇంధన వసతులపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ ప్రత్యారోపణ చేయగా క్రిమియా లోని గ్యాస్ నిల్వలతో సహా తమ పైప్‌లైన్ల మీద జెలెన్‌స్కీ సేనలు దాడి చేసినట్లు పుతిన్ యంత్రాంగం ప్రకటించింది. మధ్యవర్తిగా ఉన్న అమెరికా వైపు నుంచి ఇది రాసిన సమయానికి ఎలాంటి స్పందన, ప్రకటన వెలువడలేదు. ఈ ఒప్పందంతో ఐరోపా యూనియన్‌కు ఎలాంటి ప్రమేయం, పాత్ర లేదు. రష్యా సైనిక చర్యకు ప్రతిగా అమెరికాతో పాటు ఐరోపా దేశాలు కూడా ఆంక్షలు అమలు జరుపుతున్నాయి. బేషరతుగా ఉక్రెయిన్ నుంచి పుతిన్ సేనలు వైదొలిగితేనే తాము వాటి ఎత్తివేత గురించి ఆలోచిస్తామని ఐరోపా యూనియన్ ఇప్పటికే ప్రకటించింది. దీని గురించి అమెరికా నుంచి ఎలాంటి ప్రతిపాదన వెలువడలేదు. అందువలన ఏం జరుగుతుంది, ఒప్పందం ఎలా అమలు జరుగుతుందనేది ఎవరూ చెప్పలేని స్థితి. ఇంధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి.

ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్‌స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం.

ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు. భారత్, చైనా తటస్థంగా ఉన్నాయి తప్ప రష్యాకు మద్దతు ఇచ్చాయనటమే పెద్ద వక్రీకరణ. రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు. అమెరికా-రష్యా రాజీపడి దగ్గరైతే ఐరోపా దేశాలు చైనాకు దగ్గర కావచ్చని గతంలోనే జోశ్యాలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు పశ్చిమ దేశాల దళాలను నియోగించాలన్న ప్రతిపాదనకు చైనా మద్దతు తెలిపినట్లు చెప్పటానికి ఆధారాలేమిటో తెలియదు. ఈ సంక్షోభం త్వరగా పరిష్కారం కావాలని చైనా గతంలోనే బహిరంగంగా ప్రకటించింది తప్ప ఎవరికీ మద్దతు ఇవ్వలేదు, ఖండించనూ లేదు. అయితే పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది, అదే భారత్ కూడా చేసింది. శాంతి స్థాపక వ్యవహారాల చొరవలో తమ ప్రమేయం గురించి సీ జిన్‌పింగ్ వాకబు చేస్తున్నట్లు జర్మన్ పత్రిక ఒకటి రాసిన ఆధారం లేని వార్తను బట్టి చైనా వైఖరి మారుతున్నట్లు చిత్రిస్తున్నాయి. ఐరోపా వ్యవహారాల్లో చైనా ప్రమేయానికి అమెరికా అంగీకరిస్తుందా? దాని అనుయాయులుగా ఉన్న పశ్చిమ ఐరోపా ధనిక దేశాలు సరేనంటాయా? ఇప్పటికైతే ఊహాజనితమే, అదే జరిగితే ప్రపంచ రాజకీయ చిత్రపటమే మారిపోతుంది !

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

అవుట్ సోర్సింగ్ కార్మికుల జీవితాలతో ప్రభుత్వ చెలగాటం

సమస్య



కె. ఉమామహేశ్వరరావు

రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలకు గతంలో వైసిపి పాలనలో పేర్లు మార్చినట్లుగానే ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం కూడా అదే పనిచేస్తున్నది. ప్రభుత్వ మద్యం షాపుల స్థానంలో ప్రైవేటు షాపులకు అనుమతులు ఇచ్చింది. దాంతో 15 వేల మంది కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. సచివాలయాల వ్యవస్థను తొలగించి అందులో పనిచేస్తున్న ఉద్యోగులను వారి మాతృసంస్థలకు అప్పగించేందుకు కసరత్తు చేస్తుంది. దీని వల్ల 15,700 మంది మిగులు తేలుతున్నారని ప్రభుత్వం ప్రకటించింది. లక్ష మందికి పైగా నమోదైన ఆప్కాస్ వ్యవస్థను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు పొరుగు సేవల సిబ్బందిని అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వ్యవహారం ఇటు సచివాలయ ఉద్యోగుల్లోనూ, అటు ఆప్కాస్ ఉద్యోగులలోను తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

ప్రైవేటు ఏజెన్సీలకు సంబంధించిన అనుభవాలు

ఆప్కాస్ రాకముందు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు మధ్యవర్తి లేదా థర్డ్ పార్టీ ద్వారా నిర్వహించబడేవి. ప్రైవేట్ వ్యక్తులు/సంస్థల ఆధీనంలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకాలు జరిగేవి. మున్సిపల్ రంగంలో అనుభవాలు పరిశీలిస్తే ఈ సంస్థలు ఏనాడూ సక్రమంగా జీతాలు చెల్లించిందిలేదు. కార్మికులు నెలంతా పని చేసినా ఏదో ఒక రకమైన సాకులతో జీతాలలో కోతలు పెట్టేవారు. పిఎఫ్, ఇఎస్ఐ నిధులు ఆయా ఖాతాలలో సక్రమంగా జమ చేసేవారు కాదు. చట్టబద్ధమైన సెలవులు అమలు జరిగేవి కావు. కార్మికులకు పనిముట్లు ఇచ్చేవారు కారు. ప్రమాదాలకు గురైన కార్మికులను పట్టించుకునేవారు కారు. బకాయి జీతాల కోసం వారాల తరబడి ధర్నాలు, ప్రదర్శనలు, సమ్మెలు చేయాల్సి వచ్చేది. లేబర్ అధికారులకు పిర్యాదులు చేసినా స్పందన వుండేది కాదు. కాంట్రాక్టర్లను/దళారీలను సమస్యల గురించి ప్రశ్నిస్తే సమస్యలు పరిష్కరించకపోగా కక్ష సాధింపు చర్యలకు ఒడిగట్టే వారు. వారం-పది రోజులు పని నుండి నిలిపేయడం, లేదంటే ఉద్యోగం నుండి తొలగించేవారు. ప్రైవేట్ కాంట్రాక్టర్లే కార్మికులకు వడ్డీలకు అప్పులు ఇచ్చి దోచుకుతినే వారు. కార్మికులు నిత్యం అభద్రతలో బతకాల్సి వచ్చేది.

ఆప్కాస్‌తో కార్మికులకు జరిగిన లాభనష్టాలు

గత వైసిపి ప్రభుత్వం రాక ముందు ప్రతి మున్సిపాలిటీలో పారిశుధ్య పనికి ఒకరు, ఇంజనీరింగ్ సెక్షన్ లోని వివిధ విభాగాలకు వేర్వేరు కాంట్రాక్టర్లు వుండేవారు. ఈ కాంట్రాక్టర్ల ద్వారానే కార్మికులకు జీతాలు చెల్లించేవారు. కార్మికులకు ఎదురయ్యే సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళితే మాకు సంబంధం లేదని సమాధానం వచ్చేది. కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బతకాల్సి వచ్చేది.

గత వైసిపి ప్రభుత్వం మున్సిపాలిటీలలో వున్న థర్డ్ పార్టీ ఏజెన్సీలను తొలగించి వాటి స్థానంలో టౌన్ లెవల్ ఫెడరేషన్ (టి.ఎల్.ఎఫ్) లకు అధికారాలు ఇచ్చింది. మరలా టౌన్ లెవల్ ఫెడరేషన్ లను తొలగించి. 2019 ఆగస్టు ఒకటిన ఆప్కాస్‌ను ప్రారంభించింది. ఆప్కాస్ అంటే "ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీస్".

గతంలో ఊరూరా ఉన్న కాంట్రాక్టర్ల వ్యవస్థను తొలగించి ప్రభుత్వమే 'ఆప్కాస్' సంస్థను ఏర్పాటుచేసి ప్రత్యేక సంస్థగా నడుపుతున్నది. దీని ద్వారా కార్మికులకు జీతాలు చెల్లిస్తున్నారు. ఆప్కాస్ నిర్వహణ నిమిత్తం జీతాల బడ్జెట్ నుండి ఒక శాతం వసూలు చేస్తున్నారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు లక్ష మందిని సభ్యులుగా చేర్చారు. అందులో 45 వేల మందికి పైగా మున్సిపల్ కార్మికులు ఉన్నారు. దీని ద్వారా ప్రతి నెలా 1 లేదా 2వ తేదీనే జీతాలు కార్మికుల అకౌంట్‌కి వస్తున్నాయి. జీతాలలో ఏ విధమైన కోతలు లేవు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ వాటా నిధులు ఆయా ఖాతాలలో జమ అవుతున్నాయి. కాంట్రాక్టర్ల బెడద లేదు. కనుక కార్మికులకు ఆప్కాస్ వల్ల కొంత భరోసా ఏర్పడింది. అయితే ఆప్కాస్‌లో వీరిని ఉద్యోగులుగా నమోదు చేయడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కట్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇవ్వకుండానే 60 ఏళ్లకు బలవంతంగా రిటైర్మెంట్ చేశారు. అనారోగ్యం పాలయిన లేదా చనిపోయిన వారి స్థానాలలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు.

స్వర్గం చూపిస్తారనుకుంటే నరకంలోకి తోసేస్తున్న కూటమి ప్రభుత్వం

గత మార్చి ఆరవ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ రద్దు చేసి పొరుగు సేవల సిబ్బంది నియామకాలు ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని తీర్మానించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ వార్త మున్సిపల్ కార్మికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను మంత్రి డాక్టర్ పి.నారాయణతో పాటు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లనప్పుడు వారు ఖండించలేదు. సాధారణంగా ప్రతి నెల 20వ తేదీ మున్సిపల్ కార్మికుల జీతాల బిల్లులు ఆప్కాస్ సైట్ నుండి తీసుకునే సాంప్రదాయం వుంది. మార్చి నెల బిల్లులు 27వ తేదీ వచ్చినా నేటికీ తీసుకోలేదు. ఈ స్థితిలో మార్చి నెల జీతం ఎప్పుడు వస్తుంది? జీతం ఎవరిస్తారు? అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం కార్మికుల్లో గందరగోళం నెలకొంది. కార్మికుల్లో నెలకొన్న ఆందోళనను నివృత్తి చేసి వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే.

పర్మినెంట్ చేయాల్సిందే

మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్, పారిశుధ్య పనులన్నీ ఎమర్జెన్సీ సర్వీసు కిందకే వస్తాయి. అంతేకాదు అపాయకరమైనది, ప్రమాదకరమైనది. శాశ్వత స్వభావం కలిగినది. పైగా విష వాయువులను భరిస్తూ ప్రతిరోజూ గంటల కొద్దీ పని చేయాల్సి వుంటుంది. 1971లో ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్టు వర్కర్స్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు ప్రకారం కోర్ యాక్టివిటీ (శాశ్వత స్వభావం కలిగిన పని) పని కాంట్రాక్టు (నేరుగా మున్సిపాలిటీ లేదా ప్రభుత్వం జీతాలు చెల్లించే విధానం) లేదా పర్మినెంట్ సిబ్బందితోనే చేయించాలి. మున్సిపాలిటీ పని ఈ కోవకు చెందినదే. అలా చేయించి వుంటే ఎప్పుడో పర్మినెంట్ అయ్యేవాళ్లు. అలాంటి అవకాశాన్ని 2002లో లేకుండా చేస్తూ అంతకు పూర్వం నుండి కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లోకి మార్చింది నాటి తెలుగుదేశం ప్రభుత్వమే. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కార్మికుల్ని కాంట్రాక్టు లేదా పర్మినెంటులోనో కాకుండా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించి కార్మికులకు

అన్యాయం చేశాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లో సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోరాటం ఫలితంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం పిఆర్‌సి జీతాలు, డిఎ, ఐఆర్ చెల్లించినప్పుడు మున్సిపల్ కార్మికులకు కూడా ఇవి చెల్లించాలని, జీఓఆర్‌టి నెంబర్ 1615లో పేర్కొన్నారు. అలాగే 2015లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పర్మినెంట్ వారితో సమానంగా పని చేస్తున్న డైలీ వేజ్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ తదితర పేర్లతో పని చేసే వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్పింది. 2018లో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా టైమ్ స్కేల్ జీతాలు 2019 జనవరి నుండి చెల్లిస్తామంటూ జీ.ఓ.ఆర్.టి నెంబర్ 96ను ప్రభుత్వం జారీ చేసింది. అయినా ప్రభుత్వాలు ఇవేవీ నేటికీ అమలు చేయలేదు.

ఏటేటా పట్టణాలు విస్తరిస్తున్నాయి. ఘన, ద్రవ వ్యర్థాల పరిమాణం పెరుగుతుంది. అందుకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచడం లేదు. ఈ నాటికీ అనేక పట్టణాలలో కోవిడ్, బదిలీ, ఎన్.ఎం.ఆర్ వంటి పేర్లతో కనీసం వేతనం రూ.21,000 ఇవ్వకుండా రూ.4 వేల నుండి రూ.12,000 మధ్య చెల్లిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారు.

మున్సిపల్ కార్మికులు చేసే పని ఇతరులు ఎవరూ చేయలేరని పాలకులందరూ పొగుడుతుంటారు. ప్రమాదకరమైన కరోనా సమయంలో 'ఫ్రంట్‌లైన్ వారియర్స్' అని పేరుపెట్టి పని చేయించుకుని చేతులు దులిపేసుకున్నారు. గతంలో విశాఖ హుదూద్ తుఫాన్, ఇటీవల విజయవాడ వరదల్లో కనీసం తిండి పెట్టకుండా, కనీస వసతులు కల్పించకుండానే వెట్టి చాకిరీ చేయించారు. ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నారు. కనుకనే పర్మినెంట్ చెయ్యాలని కోరుతున్నారు. వీరి న్యాయమైన పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చి తోడ్పడాలని కోరుతున్నారు.

/ వ్యాసకర్త ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి (సిఐటియు)/

కుటుంబం అనే భావన దెబ్బతింటోంది

● సుప్రీంకోర్టు ఆవేదన



న్యూఢిల్లీ : ప్రపంచాన్నే ఒక కుటుంబం (వసుదైక కుటుంబం)గా భావించే మనం కుటుంబంలోనే సొంతవారితోనే కలిసి ఉండలేకపోతున్నామని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. క్రమేపి కుటుంబం అనే భావన దెబ్బతింటోందని, ఇది కాస్త 'ఒక వ్యక్తి- ఒక కుటుంబం' అనే వ్యవస్థకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. తన పెద్ద కుమారుడిని ఇంటి నుంచి బయటకు పంపించాలని కోరుతూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. తల్లిదండ్రులకు నెలకు రూ.8వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే.. కల్లూ మాల్ మృతి చెందారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో తన పెద్ద కుమారుడిని ఇంటి నుంచి బయటకు పంపించాలని తల్లి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం దీన్ని విచారించింది. కుమారుడు తన తల్లిదండ్రులను, ముఖ్యంగా తల్లిని అవమానించాడని, ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పేందుకు ఎటువంటి ఫిర్యాదులు, ఆధారాల్లేవని తెలిపింది. ఆస్తికి తండ్రే యజమాని అని చెప్పలేమని, కుమారుడికీ అందులో వాటా ఉంటుందని పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ క్రమంలోనే కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది. "మనమంతా 'ప్రపంచం ఒక కుటుంబం' అనే భావనను విశ్వసిస్తాం. అయితే, నేడు కుటుంబ ఐక్యతనే కాపాడుకోలేకపోతున్నాం. అలాంటిది.. 'ప్రపంచమంతా ఒకే కుటుంబం (వసుధైవ కుటుంబకం)' గురించి ఇంకేం మాట్లాడగలం? 'కుటుంబం' అనే భావనే తుడిచిపెట్టుకుపోతోంది. 'వన్ పర్సన్, వన్ ఫ్యామిలీ' (ఒక వ్యక్తి.. ఒకే కుటుంబం) అనే వ్యవస్థకు చేరువలో ఉన్నాం" అని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది.

పి4కు పటిష్ట ఏర్పాట్లు : సిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 30వ తేదిన ప్రారంభించనున్న ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల, భాగస్వామ్యం (పి-4) కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సచివాలయం నుంచి గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం సచివాలయంలో ఈ నెల 30న సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు జరగనుందని సిఎస్ అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలను ప్రత్యేక బస్సుల ద్వారా తీసుకురావాలని చెప్పారు. సుమారు 11,500 మందిని తరలించాలని, వీరిలో మూడు వేల మంది వరకు మహిళలు ఉండాలని ఆదేశించారు. ప్రజలను తరలించే ప్రక్రియను రాష్ట్రస్థాయి నుంచి పర్యవేక్షించేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి హరినారాయణ తోపాటు మరో ముగ్గురు ఉన్నతాధికారులను నియమించారు. హరినారాయణ, ప్రణాళికా శాఖ సంయుక్త కార్యదర్శి అనంత శంకర్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్, ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమల రావు, సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న, అన్ని జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ ఎమ్మెల్యే అనుచరుడికి బెయిల్

ప్రజాశక్తి-అమరావతి : గుంటూరు నగరపాళెం పోలీసులు నమోదు చేసిన కేసులో గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల రాము ప్రధాన అనుచరుడు కామేపల్లి తులసిబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తునకు సహకరించాలని, ఎలాంటి ర్యాలీలు చేపట్టడానికి వీల్లేదని జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు గురువారం తీర్పు చెప్పారు. తనను కస్టడీలోకి తీసుకుని టార్చర్ చేశారని, ఇందులో తులసిబాబుకు కూడా పాత్ర ఉదంటూ శాసనసభ ప్రస్తుత డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామకృష్ణరాజు గత ఏడాది గుంటూరు, నగరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో తులసి బాబుకి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

పూరన్, మార్ష్ మెరుపులు

సన్‌రైజర్స్‌పై ఐదు వికెట్ల తేడాతో లక్నో గెలుపు

పూరన్ (70 పరుగులు

హైదరాబాద్: సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి ఝలక్ తగిలింది. ఉప్పల్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఐపిఎల్ రెండో లీగ్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐదు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. హైదరాబాద్ నిర్దేశించిన 191పరుగుల లక్ష్యాన్ని లక్నో జట్టు 16.1ఓవర్లలో కేవలం ఐదు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ మార్ష్(52), పూరన్(70) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. వీరిద్దరూ లక్నోకు విజయాన్ని అందించారు. చివర్లో అబ్దుల్ సమద్(22నాటౌట్), డేవిడ్ మిల్లర్(13నాటౌట్) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ఈ గెలుపుతో లక్నో జట్టు పాయింట్ల పట్టికలో 2వ స్థానానికి ఎగబాకింది. మరోవైపు సన్‌రైజర్స్ ఓటమితో (-0.12)తో 6వ స్థానానికి పడిపోయింది. అంతకుముందు హైదరాబాద్ బ్యాటర్లు ట్రివిస్ హెడ్, నితీశ్ కుమార్ బ్యాటింగ్‌లో రాణించారు. వీరికి తోడు క్లాసెన్, అంకిత్ వర్మ కూడా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 190పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌కు శుభారంభం దక్కలేదు. అభిషేక్ వర్మ(6), ఇషాన్ కిషన్(0) నిరాశపరిచారు. దీంతో హైదరాబాద్ 15పరుగులకే 2వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత మరో ఓపెనర్ హెడ్(47), నితీశ్ కుమార్ కలిసి ఇన్నింగ్స్‌ను కుదుటపరిచారు. డేంజరస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను లక్నో బౌలర్ ప్రిన్స్ బౌల్డ్ చేశాడు. ప్రిన్స్ యాదవ్ అద్భుత ఇన్‌స్వింగర్‌తో బోల్తా కొట్టించాడు. దాంతో, 76 వద్ద హైదరాబాద్ మూడో వికెట్ పడింది. లక్నో బౌలర్లు శార్దూల్‌కు నాలుగు, ఆవేశ్ ఖాన్, దిగ్వేష్, బిష్ణోయ్, ప్రిన్స్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
బెంగళూరు	1	1	0	2	+2.13
లక్నో	2	1	1	2	+0.96
పంజాబ్	1	1	0	2	+0.55
చెన్నై	1	1	0	2	+0.49
ఢిల్లీ	1	1	0	2	+0.37
సన్‌రైజర్స్	2	1	1	2	-1.12
కోల్‌కతా	2	1	1	2	-0.30
ముంబయి	1	0	1	0	-0.49
గుజరాత్	1	0	1	0	-0.55
రాజస్తాన్	1	0	1	0	-2.20

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్ రన్‌రేట్

స్కోర్‌బోర్డు...

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (బి)ప్రిన్స్ యాదవ్ 47, అభిషేక్ శర్మ (సి)పూరన్ (బి)శార్దూల్ 6, ఇషాన్ కిషన్ (సి)పంత్ (బి)శార్దూల్ 0, నితీశ్‌కుమార్ రెడ్డి (బి)బిష్ణోయ్ 32, క్లాసెన్ (రనౌట్) ప్రిన్స్ యాదవ్ 26, అంకిత్ వర్మ (సి)డేవిడ్ మిల్లర్ (బి)దిగ్వేష్ రథి 36, మనోహర్ (సి)అబ్దుల్ సమద్ (బి)శార్దూల్ 2, కమిన్స్ (సి)దిగ్వేష్ రాథి (బి)ఆవేశ్ ఖాన్ 18, హర్షల్ పటేల్ (నాటౌట్) 12, మహ్మద్ షమీ (సి)బడోని (బి)శార్దూల్ 1, సిమ్రన్‌జీత్ సింగ్ (నాటౌట్) 3, అదనం 7. (20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 190పరుగులు. **వికెట్ల పతనం:** 1/15, 2/15, 3/76, 4/110, 5/128, 6/156, 7/156, 8/176, 9/181 **బౌలింగ్:** శార్దూల్ 4-0-34-4, ఆవేశ్ 4-0-45-1, దిగ్వేష్ 4-0-40-1, బిష్ణోయ్ 4-0-42-1, ప్రిన్స్ యాదవ్ 4-0-29-1.

లక్నో సూపర్‌జెయింట్స్ ఇన్నింగ్స్: మార్ష్ (సి)నితీశ్ రెడ్డి (బి)కమిన్స్ 52, మార్‌క్రమ్ (సి)కమిన్స్ (బి)షమీ 1, పూరన్ (ఎల్‌బి)కమిన్స్ 70, పంత్ (సి)షమీ (బి)హర్షల్ 15, ఆయుష్ బడోని (సి)హర్షల్ పటేల్ (బి)జంపా 6, డేవిడ్ మిల్లర్ (నాటౌట్) 13, అబ్దుల్ సమద్ (నాటౌట్) 22, అదనం 14. (16.1ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 193పరుగులు. **వికెట్ల పతనం:** 1/4, 2/120, 3/138, 4/154, 5/164 **బౌలింగ్:** అభిషేక్ 2-0-20-0, షమీ 3-0-37-1, సిమ్రన్‌జీత్ 2-0-28-0, కమిన్స్ 3-0-29-2, జంపా 4-0-46-1, హర్షల్ 2-0-28-1, ఇషాన్ కిషన్ 01.-0-4-0

ఐపిఎల్‌లో నేడు
చెన్నై × బెంగళూరు
వేదిక: చెన్నై; రాత్రి 7.30గం॥లకు

హర్యానాకు టీమ్ ఛాంపియన్‌షిప్

● ముగిసిన ఖేలో ఇండియా పారా గేమ్స్

న్యూఢిల్లీ: ఖేలో ఇండియా పారా గేమ్స్-2025 టీమ్ ఛాంపియన్‌షిప్‌ను హర్యానా జట్టు చేజిక్కించుకుంది. గురువారంతో ముగిసిన పారా గేమ్స్‌లో హర్యానా జట్టు 34స్వర్ణ పతకాలతో టాప్‌లో నిలిచింది. ఇక తమిళనాడు జట్టు (28స్వర్ణాలు) రెండో స్థానంలో నిలువగా.. ఉత్తరప్రదేశ్(23 స్వర్ణ పతకాలు) మూడోస్థానంతో ముగించింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 1300మంది అథ్లెట్లు పాల్గొనగా.. ఆరు క్రీడా ఈవెంట్‌లు జరిగాయి. ఢిల్లీలోని జవహర్‌ఆల్ నెహ్రూ ఇండోర్ స్టేడియం, ఐజి ఇండోర్ స్టేడియం, కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లలో ఖేలో ఇండియా పారా గేమ్స్ జరిగాయి. ఇందులో మొత్తం 18 జాతీయ రికార్డులు నమోదయ్యాయి. వ్యక్తిగత విభాగాల్లో జస్ప్రీత్ కౌర్(పంజాబ్), మనీష్ కుమార్(హర్యానా), సీమా రాణి(పంజాబ్), జండూ కుమార్(బీహార్) స్వర్ణ పతకాలను చేజిక్కించుకున్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు 4స్వర్ణ, 8రజత, 3కాంస్యాలతో సహా మొత్తం 15పతకాలతో 10వ స్థానంలో నిలువగా.. తెలంగాణ జట్టు 4స్వర్ణ, ఒక రజత, 2కాంస్యాలతో సహా మొత్తం 7పతకాలతో 11వ స్థానంలో నిలిచాయి.

న్యూజిలాండ్ వన్డే కెప్టెన్‌గా బ్రాస్‌వెల్

క్రైస్ట్‌చర్చ్: పాకిస్తాన్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు కెప్టెన్‌గా బ్రాస్‌వెల్ ఎంపికయ్యాడు. ఈమేరకు న్యూజిలాండ్ క్రికెట్‌బోర్డు(ఎన్‌జడ్‌సి) గురువారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. న్యూజిలాండ్ వికెట్ కీపర్, బ్యాటర్ టామ్ లాథమ్ గాయం కారణంగా వన్డే సిరీస్‌కు దూరం కావడంతో బ్రాస్‌వెల్ సారథ్య బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎన్‌జడ్‌సి ఆ ప్రకటనలో వెల్లడించింది.

19ఏళ్ల టీనేజర్ చేతిలో స్వైటెక్ చిత్తు

మియామీ ఓపెన్ టెన్నిస్ టోర్నీ

న్యూయార్క్: మియామీ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో పెను సంచలనం నమోదైంది. ఈ టోర్నీకి వైల్డ్‌కార్డ్ ఎంట్రీతో ప్రవేశించిన 9ఏళ్ల టీనేజర్ క్రీడాకారిణి, చెక్ రిపబ్లిక్‌కు చెందిన అలెగ్జాండ్రా ఎలా క్వార్టర్‌ఫైనల్లో ఇగా స్వైటెక్‌కు ఝలక్ ఇచ్చింది. అన్‌సీడెడ్ అలెగ్జాండ్రా 6-2, 7-5తో ప్రపంచ 2వ ర్యాంక్ క్రీడాకారిణి ఇగా స్వైటెక్‌కు ఓడించి సెమీస్‌కు చేరింది. శుక్రవారం జరిగే సెమీస్‌లో అలెగ్జాండ్రా 4వ సీడ్, అమెరికాకు చెందిన పెగూలాతో తలపడనుంది. ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లోకి బల్గేరియాకు చెందిన 14వ సీడ్ డిమిట్రోవ్ క్వార్టర్‌ఫైనల్లో 6-7(5-8), 6-4, 7-6(7-3)తో సెరెండెలో(అర్జెంటీనా)పై చెమటోడ్చి నెగ్గాడు.

బ్రెయిన్‌డెడ్ మహిళ అవయవాలు తరలింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రమేష్ ఆస్పత్రిలో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ అనే మహిళకి బ్రెయిన్ డెడ్ అయ్యింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు అవయవదానం చేసేందుకు ముందుకొచ్చారు. ఆమె గుండెను తిరుపతిలోని పద్మావతి పిల్లల ఆస్పత్రికి, ఊపిరితిత్తులను చెన్నైలోని మరో ఆస్పత్రికి గురువారం గుంటూరు నుంచి గన్నవరం మీదుగా వేర్వేరు విమానాల్లో తరలించారు. గుంటూరు నుంచి తిరుపతికి గుండెను తరలించేందుకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలని ఆస్పత్రి యాజమాన్యం మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన లోకేష్ సంబంధిత అధికారులతో మాట్లాడి గుంటూరు నుంచి గన్నవరం వరకు గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలను పంపారు. తన సొంత ఖర్చుతో తిరుపతికి గుండెను తరలించేందుకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. తిరుపతిలోని ఆస్పత్రికి గుండె చేరే వరకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో మాట్లాడారు. చెన్నైకి ఇండిగో విమానం ద్వారా ఊపరితిత్తులు పంపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రి డిప్యూటీ మేనేజింగ్ డైరక్టరు రాయపాటి మమత, కార్తీక్ చౌదరి, సాయి కుమార్, శిల్ప వెల్లడించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
గుడివాడ బ్రాంచ్ (0895)
ఎన్‌టిఆర్ స్టేడియం కాంప్లెక్స్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301. ఫోన్: 8331015683

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీ/శ్రీమతి కోలా అనురాధ, తండ్రి: కోటేశ్వరరావు, హెచ్.నెం. 20/373-1, వెలమ వీధి, గుడివాడ 521301.
2. శ్రీ/శ్రీమతి కోలా అనురాధ, తండ్రి: కోటేశ్వరరావు, గణేష్ గ్రాండ్ అపార్ట్‌మెంట్, బ్లాక్ ఎ, మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం. 8 (ఎ208), వలివర్తిపాడు గ్రామం, గుడివాడ - 521301.
3. శ్రీ మడక వెంకట సత్య సాయి ప్రసాద్, తండ్రి: అప్పలస్వామి, 20/373, బేతవోలు, గుడివాడ 521301.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ (0895) నుండి శ్రీ/శ్రీమతి కోలా అనురాధ, శ్రీ మడక వెంకట సత్య సాయి ప్రసాద్ పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 0895619006344	రూ. 25,00,000/- తేది: 13.07.2021	రూ. 23,92,191/-	11.05%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది 13.03.2025 న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.23,92,191 (అక్షరాల ఇరవై మూడు లక్షలు తొంభై రెండు వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఐటమ్-I: కృష్ణా జిల్లా, గుడివాడ యస్ఆర్‌ఒ, వలివర్తిపాడు గ్రామం, ఆర్.యస్. నెం. 290/1 & 290/2 లోని **8973.50 చ॥గ॥ లేదా 7502.74 చ॥మీ॥ల స్థలం. హద్దులు: తూర్పు:** మోడిరాజు లక్ష్మీనారాయణ మరియు ఇతరుల యొక్క భూమి, **దక్షిణం:** దిద్దుపూడి మాధవరావు యొక్క స్థలం, **పడమర:** సర్వే నెంబర్ 289 యొక్క భూమి, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు మాస్టర్ ప్లాన్ రోడ్డు. పై హద్దుల మధ్య 8973.50 చ॥గ॥ లేదా 7502.74 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 35 చ॥గ॥ లేదా 29.26 చ॥మీ॥ల స్థలం మాత్రమే.
ఐటమ్ - II: "గణేష్ గ్రాండ్ అపార్ట్‌మెంట్" బ్లాక్ ఎ నందు మొదటి అంతస్తులో 850 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 222 చ॥అ॥ ఉమ్మడి ప్రాంతం, 100 చ॥అ॥ పార్కింగ్ ఏరియాతో **ఫ్లాట్ నెం. 8 (A208).** హద్దులు: **తూర్పు:** శూన్యాకాశం, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** ఉమ్మడి వరండా, **ఉత్తరం:** శూన్యాకాశం. **టైటిల్ హోల్డర్:** శ్రీ/శ్రీమతి కోలా అనురాధ, తండ్రి: కోటేశ్వరరావు.

తేది: 18.03.2025, ప్రదేశం: గుడివాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(Form No.3) (See Regulation-15 (1)(a)]/16(3)

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street,
Sri Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Case No.O.A. No.840 OF 2024
Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.
BANK OF BARODA
And
M/s. Sri Lakshmi Traders & others

To,
D1 M/s. Sri Lakshmi Traders represented by its Managing Partner Smt. Sakkurthi Vasumathi, W/o. Sri. Vara Prasad, D.No.4/141, Nallapadu, Guntur-522005.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **OA/840/2024** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **24.04.2025.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against You for recovery of debts of **Rs.5,54,89,356.34/-** (Application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, You, the Defendants are directed as under :-
(i) to show cause within thirty days of the Service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of Your business any of the assets over, which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/ Registrar on 24.04.2025 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date : 24.03.2025

Signature of the Officer
Authorised to issue summons

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: 27బికెసి, సి27, జి-బ్లాక్, బాంద్రా కూర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి-400051
బ్రాంచ్ ఆఫీసు: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)క్రింద చట్టబద్ధమైన ప్రకటన

క్రింది సంతకందారులు కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని మీనింగ్‌లోపు బ్యాంకింగ్ కంపెనీ దీని రిజిష్టర్డు ఆఫీసు:27బికెసి, సి27, జి-బ్లాక్, బాంద్రా కూర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి-400051 మరియు దీని బ్రాంచ్ ఆఫీసు అలాగే రీజినల్ ఆఫీసు: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 (ఇకమీదట "ది బ్యాంక్/ కెఎంబిఎల్")గా పేర్కొనబడును) వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద నియమించబడ్డారు, ఇందుమూలంగా దిగువ నోటీసు మీకు జారీచేస్తున్నారు. సదరు చట్టంలోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 3 నియమాలను అనుసరించి ఈ ఈ నోటీసు జారీచేయబడినది.

ఖాతాదారు (ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(ల) మరియు హామీదారు(ల) పేరు, ఋణ ఖాతా నెం.ల	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
ఋణ ఖాతా నెం. HF37475771 & HF37475876, CRN No.23590371 1) శ్రీమతి నేరెళ్ల వెంకట రుక్మిణి సుజాత, భర్త శ్రీ ఎన్ వెంకట రామ మోహన్ రావు, డి.నెం.20-105/1, వివేకానంద కాలనీ, 20వ బ్లాక్, అకివీడు, పశ్చిమ గోదావరి-534235. ఇక్కడ కూడా: 1) శ్రీమతి నేరెళ్ల వెంకట రుక్మిణి సుజాత భర్త శ్రీ ఎన్ వెంకట రామ మోహన్ రావు, ల్యాండ్ మార్క్ ఫ్రైడ్, డి.నెం.40-5/3-1 బి, ఫ్లాట్ నెం.ఏ-2, బ్లాక్ నెం.ఏ, 1వ అంతస్తు, విజయవాడ-520010. ఇక్కడ కూడా: 1) శ్రీమతి నేరెళ్ల వెంకటరుక్మిణి సుజాత, భర్త శ్రీ ఎన్ వెంకట రామమోహన్ రావు, డి.నెం.17-74/3, చిల్కురివారివీధి, స్టేషన్ రోడ్ ఎదురుగా, ఆకివీడు, పశ్చిమ గోదావరి-534235. (ఋణగ్రహీత) 2) శ్రీ నేరెళ్ల హేమంత్ నాగకుమార్, తండ్రి శ్రీ ఎన్ వెంకట రామమోహన్ రావు, డి.నెం.20-105/1-8, వివేకానంద కాలనీ, 20వ బ్లాక్, ఆకివీడు, పశ్చిమ గోదావరి-534235. ఇక్కడ కుడా: 2) శ్రీ నేరెళ్ల హేమంత్ నాగకుమార్, తండ్రి శ్రీ ఎన్ వెంకట రామమోహన్ రావు, ల్యాండ్ మార్క్ ఫ్రైడ్, డి.నెం.40-5/3-1బి, ఫ్లాట్ నెం.ఏ-2, బ్లాక్ నెం.ఏ, 1వ అంతస్తు, విజయవాడ-520010. ఇక్కడ కుడా: 2) శ్రీ నేరెళ్ల హేమంత్ నాగకుమార్, తండ్రి శ్రీ ఎన్ వెంకట రామమోహన్ రావు, డి.నెం.17-74/3, చిల్కురివారి వీధి, స్టేషన్ రోడ్ ఎదురుగా, ఆకివీడు, పశ్చిమ గోదావరి-534235. (సహ-ఋణగ్రహీత). 3) మెసర్స్ శ్రీకాంత్ ఇంటర్నేషనల్, ప్రతినిధియైన దీని పార్ట్‌నర్: ఎన్.హేమంత్ నాగకుమార్, డి.నెం.3-152, అలపాడు (పి.ఓ), సోమేశ్వరం, కైకలూరు-521340. (హామీదారు)	డిమాండ్ నోటీసు తేదీ: 21 మార్చి, 2025 ఎన్‌పిఏ తేదీ: 10 మార్చి, 2025 మొత్తం బకాయి మొత్తం: 21 మార్చి, 2025 నాటికి HF37475771 ఋణ ఖాతా-1 కుగాను రూ.66,33,599.05/- (రూపాయలు అరవైఆరు లక్షల ముప్పైమూడువేల ఐదువందల తొంబైతొమ్మిది & ఐదు పైసలుమాత్రమే) & HF37475876 ఋణ ఖాతా-2 కుగాను రూ.43,62,817.08/- (రూపాయలు నలబైమూడు లక్షల అరవైరెండువేల ఎనిమిదివందల పదిహేడు & ఎనిమిది పైసలు మాత్రమే). సరాసరి లోన్(1) & (2) రెండింటి మొత్తాలు రూ.1,09,96,416.13/- (రూపాయలు ఒకకోటి తొమ్మిది లక్షల తొంబైఆరువేల నాలుగువందల పదహారు & పదమూడు పైసలు మాత్రమే)

ఆస్తి తనఖా వివరణ: కింది ఆస్తులపై తనఖా కలదు:
పటమట, విజయవాడ వద్దగల రెవెన్యూ వార్డ్ నెం.11, బ్లాక్ నెం.29, ఎన్‌టిఎస్ నెం.1576 పార్ట్ లోని సర్వే రికార్డుల ప్రకారం ఆర్ఎస్ నెం.24 కలిగిన ప్లింత్ ఏరియా 2250.31చ.అ.లు, 596.47చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 256చ.అ.ల రెండు కార్ పార్కింగ్‌తో కూడిన ల్యాండ్ మార్క్ ఫ్రైడ్ యొక్క మొదటి అంతస్తులోని ఫ్లోర్ నెం.2యొక్క బ్లాక్ నెం.ఏలో త్రీ బెడ్రూమ్ ఫ్లాట్ నెం.ఏ-2తోసహా 2987. 48 చ.గ.లకుగాను 99.60చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని మరియు పేర్కొనబడని స్థలభాగం మొత్తం. దానిపై ఉన్న అన్నిభవనాలు మరియు నిర్మాణాలు మరియు సంబంధిత తనఖాల తేదీ నుండి/తర్వాత ఏ సమయంలోనైనా అక్కడ నిర్మించబడే/నిర్మించబడే భవనాలు మరియు నిర్మాణాలు మరియు వాటికి సంబంధించిన అన్ని చేర్పులు మరియు భూమికి అనుసంధానించబడిన లేదా ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటికీ భూమికి అనుసంధానించబడిన దేనికైనా శాశ్వతంగా బిగించబడినఅన్ని ఫిక్చర్‌లు మరియు ఫర్నిచర్‌లు మరియు ప్లాంట్ మరియు మెషినరీ. **1వ అంతస్తులోని ఫ్లాట్ ఏ-2 సరిహద్దులు: తూర్పు:**ఉమ్మడి కారిడార్, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై. **ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు:**30 అ.ల మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ రోడ్, **దక్షిణం:** విక్రేత ఆస్తి, **పడమర:** విక్రేతకు చెందిన ఆస్తి, **ఉత్తరం:** వి.పూర్ణిమకు చెందిన ఆస్తి.

తేదీ: 28-03-2025, ప్రదేశం: విజయవాడ
సం/- (అధీకృత అధికారి) కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కొరకు

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra ONE FAMILY ONE BANK
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
తుళ్లూరు శాఖ-1952, చిరునామా: డో.నం.7-19, తులసి థియేటర్ ప్రక్కన, తుళ్లూరు, గుంటూరు జిల్లా-522237.
ఇ మెయిల్: bom1952@mahabank.co.in ఫోన్: 08645-244 744

AD79/ Gold loan/2024-25 తేది : 27.03.2025

అనుబంధం- 10
విక్రయ నోటీసు : బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తుళ్లూరు శాఖ వార్తా పత్రికలో ప్రచురణ కొరకు వేలం విక్రయ నోటీసు

నోటీసు

క్రింద పేర్కొన్న వ్యక్తులు రుణ ఖాతాలలోని బకాయిని చెల్లించడంలో విఫలమయ్యారని తెలియజేయడమైనది. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి పంపిన నోటీసులు బ్యాంకుకు డెలివరీ కాకుండా తిరిగి వచ్చాయి. (వర్తించకపోతే తొలగించండి) కాబట్టి వారు రుణం మరియు ఇతర ఛార్జీలను చెల్లించి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను తేదీ లేదా అంతకు ముందు రీడీమ్ చేసుకోవాలని అభ్యర్థించబడ్డారు. విఫలమైతే, ఆ సెక్యూరిటీలను బ్యాంకు తన సంపూర్ణ అభీష్టానుసారం తదుపరి నోటీసు లేకుండా, 07/04/2025న తులూరు శాఖకు అనుకూలమైన తేదీలో ఉదయం 11.00 గం.కు బ్యాంకు ప్రాంగణంలో రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో విక్రయిస్తుంది. బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న పార్టీలు వేలంలో పాల్గొనవచ్చు.

క్ర. సం.	లోన్ తేది	లోన్ అకౌంట్ నంబరు	రుణగ్రహీత పేరు మరియు చిరునామా	వేలం రిజర్వు ధర
1	17/10/2023	60464061344	కర్నాటి రమాదేవి, తండ్రి. శివయ్య, 5-6/4-12 ఇ సేవ వీధి, కలరా హాస్పిటల్ చిట్టి నగర్, విజయవాడ, పిన్ కోడ్-520001.	Rs. 336953.00
2	17/10/2023	60464064345		Rs. 331638.00
	మొత్తం రెండు గోల్డ్ లోన్ అకౌంట్స్			Rs. 668591.00

శాఖ మేనేజర్
తుళ్లూరు శాఖ
తేది : 25.03.2025

AUTHUM
ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: 707, రహేజా సెంటర్, ఫ్రీ ప్రెస్ జర్నల్ రోడ్, నారిమన్ పాయింట్, ముంబయి-400 021
బ్రాంచ్ ఆఫీసు: 6-3-248/బి/1, ధ్రువ్ ఆర్కేడ్, 3వ అంతస్తు, రోడ్ నెం.1, నవీన్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-300034

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే, దిగువ సంతకందారుడు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("AIIL") (10.05.2024 నాటి ఎన్‌సిఎల్‌టీ ఆర్డర్ ప్రకారం AIILకు రిలియన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("RCFL") నుండి రుణ వ్యాపారాన్ని డిమర్జర్ అనుసరించి రిజల్టింగ్ కంపెనీ) యొక్కఅధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీచట్టం, 2002క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8తో చదవగల సదరుచట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు సాదారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ &ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ("AIIL")లకు బకాయి మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13యొక్క ఉప-సెక్షన్ (8) క్రింద రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారుల శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా వివరాలు/ లోన్ నెంబర్లు	డిమాండ్ నోటీసుల తేది	స్వాధీనతా స్థితి	డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)
1) శ్రీ దుర్గా వెంగమాంబ టింబర్ డిపో 2) వేమూరి కొండయ్య 3) వేమూరి కొండమ్మ, లోన్ నెంబర్లు: RLELVIJ000403512, RLELVIJ000382582 (PR00705801)	24-12-2024	26-03-2025 లాంఛనప్రాయ స్వాధీనతా	31.12.2024 నాటికి రూ.30,21,946.21/- (రూపాయలు ముప్పై లక్షల ఇరవైఒకవేల తొమ్మిది వందల నలభైఆరు & ఇరవైఒక పైసలు మాత్రమే)

ఆస్తికి సంబంధించిన వివరణ: "అంబాపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ గ్రామీణ మండలం, కృష్ణ జిల్లా ఎస్‌ఆర్‌ఓ నున్న పరిధిలోని ఆర్ఎస్ నెం.42/2, ప్లాట్ నెం.7, 8లోని 505.55 చ.గ.లు లేదా 422.70 చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన "ది శ్రీ దుర్గా వెంగమాంబ టింబర్ డిపో" క్రింద పేరు మరియు శీర్షికన స్థాపించిన మిల్. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.9,10 యొక్క 70.0"అ.లు, **దక్షిణం:** ఇతరుల ఆస్తి 65.0" అ.లు, **పడమర:** 33.0" వెడల్పు రోడ్డు 70.0" అ.లు, **ఉత్తరం:** అల్లు నాగలక్ష్మికి చెందిన ప్లాట్ నెం.6 యొక్క 65.0" అ.లు.

ప్రదేశం: అంబాపురం, తేది: 26.03.2025
అధీకృత అధికారి, ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

shubham
శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 425, ఉద్యోగ్ విహార్ ఫేజ్ 4, గురుగ్రామ్-122015 (హర్యానా)
Ph.: 0124-4212530/31/32, E-Mall: customercare@shubham.co Website: www.shubham.co

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట 'చట్టం' అని పిలుస్తారు)లోని సెక్షన్ 13(2) నోటీసు

ఇందుమూలంగా మీ దృష్టికి తీసుకురావడమేమనగా సెక్యూర్డు క్రెడిటార్ **శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,** దీని రిజిష్టర్డు ఆఫీసు: 608-609, 6వ అంతస్తు, బ్లాక్-సి అన్సల్ ఇంపీరియల్ టవర్, కమ్యూనిటీ సెంటర్, నరైన విహార్, న్యూఢిల్లీ-110028 (ఇకపై 'SHDFCL' అని పిలుస్తారు) ద్వారా మీ రుణ ఖాతా ఎన్‌పిఏగా వర్గీకరించబడినది మరియు మీరు SHDFCLకి మీ రుణంపై పూర్తి బకాయిలను చెల్లించాల్సి ఉంది. మీరు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు, ఛార్జీలు మొ॥తోపాటు పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటుతో భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. కాబట్టి, ఈ నోటీసు తేదీ నుండి **60 రోజులలోపు** SHDFCLకి మీ బకాయిలను పూర్తిగా చెల్లించవలసిందిగా మేము మిమ్మల్ని కోరుతున్నాము. విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధికారాన్ని వినియోగించుకోవడానికి SHDFCLకి అధికారం ఉంటుంది. రుణగ్రహీతల వివరాలు మరియు సెక్యూర్డు ఆస్తులు క్రింది విధంగా ఉన్నాయి:

క్ర సం.	రుణ నెం./ రుణగ్రహీత(ల)పేరు	దరఖాస్తుదారు చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ& మొత్తం	సెక్యూర్డు అసెట్
1	Loan No. 0VDA2307000005066223, సముద్రాల ఉమా మహేశ్వరరావు, సముద్రాల పద్మజ	19-28/1, భారత్ టేకీస్ సెంటర్, నందిగామ, కృష్ణాజిల్లా, బిటి రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521185	22-03-2025 & ₹ 21,54,590/-	ఆర్ఎస్ నెం.522-3ఎ, డోర్ నెం.19-38, నందిగామ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521185. విస్తీర్ణం: 499.5 చ.అ.లు. **సరిహద్దులు:** తూర్పు: షాప్ స్థలం, పడమర: షాప్ స్థలం, **ఉత్తరం:** బతిన్న నారాయణ ఆస్తి, దక్షిణం: రోడ్డు.
2	Loan No. 0VDA2401000005076429, అలేఖ్య సుందరం గొల్లపల్లి, మీసాల శ్రీనివాస రావు, గొల్లపల్లి ప్రేమ సుందరం	డోర్ నెం.10-244/17, పుచ్చలపల్లి సుందరయ్య వీధి, యర్రబాలెం, మంగళగిరి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522503	22-03-2025 & ₹ 13,41,609/-	డోర్ నెం.4-103, డి.నెం.679/ఎ1, అసెస్‌మెంట్ నెం.385, యనమదల గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522019. **ఆస్తి సరిహద్దులు:** **ఐటం నెం.1:** తూర్పు: కొట్నాల బుల్లి వెంకయ్య ఆస్తి, దక్షిణం: గన్నవరపు పాములయ్య ఆస్తి, పడమర: 9 అ.ల సొంత మార్గం, **ఉత్తరం:** విక్రేత ఆస్తి. సదరు సరిహద్దుల లోపల 95 చ.గ.ల స్థలం మరియు అన్ని సౌలభ్య హక్కులతో ఆర్‌సిసి బిల్డింగ్. **ఐటం నెం.2:** తూర్పు: 9 అ.ల సొంత దారి, దక్షిణం: మొగిలిచర్ల వెంకట శివరావు ఆస్తి, పడమర: మొగిలిచర్ల వెంకట శివరావు ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ బజార్. ఈ సరిహద్దుల లోపల అన్ని సౌలభ్య హక్కులతో 120 చదరపు గజాల స్థలం ఉంది. ఈ సరిహద్దుల లోపల అన్ని సౌలభ్య హక్కులతో మొత్తం 215 చదరపు గజాల విస్తీర్ణం ఉంది.

ప్రదేశం: గుర్గామ్, తేది: 27-03-2025
అధీకృత అధికారి, శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

AXIS BANK LIMITED
రిటైల్ లెండింగ్& పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచి): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (లోన్ సెంటర్) గ్రౌండ్ ఫ్లోర్, 16-6-238, 2వ వీధి, శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు-524001.

డిమాండ్ నోటీసు
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే. మీ, దిగువ పేర్కొన్న వ్యక్తుల అభ్యర్ధన పై, బ్యాంకు పేరున వివిధ ఆస్తులను తాకట్టుపెట్టి ఆర్ధిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సదుపాయాల మంజూరు పొందియున్నారు. బ్యాంకు పేరున టైటిల్ డీడ్స్ హామీగా డిపాజిట్‌చేసి మీ చేత తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు ఇందు దిగువ పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయి పడిన డెట్ ను తిరిగి చెల్లించుటలో విఫలంచెందుట ద్వారా, **రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే** జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బకాయిగా ఉన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోకరుతూ, ఇందు దిగువ పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసులు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపబడినవి కాని అవి తపాలా శాఖచేత వెనుదిరిగినవి, అందుకుగాను ఈ నోటీసు జారీచేయబడుచున్నది.

క్ర సం.	దరఖాస్తుదారు పేరు/సహ-అభ్యర్ధి/ హామీదారులు/ఖాతా నం.	బకాయి రూ.లలో	ఈక్విటేబుల్ తాకట్టు ఆఫర్‌చేసిన ఆస్తులు
3.	1. శ్రీ దారెడ్డి సుబ్బా రెడ్డి తండ్రి కోటి రెడ్డి, కొండమోడు గ్రామం, రాజుపాలెం మండలం, గుంటూరు, ఆం.ప్ర-522413. 2. శ్రీమతి దారెడ్డి సరలాదేవి భర్త దారెడ్డి సుబ్బారెడ్డి, కొండమోడు గ్రామం, రాజుపాలెం మండలం, గుంటూరు, ఆం.ప్ర-522413. 3. శ్రీ దారెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి దారెడ్డి సుబ్బారెడ్డి, ఇ.నం. 11-76, పుట్టగడ్డ బాజారు, కొండమోడు, కుదబ్పురం, గుంటూరు, ఆం.ప్ర-522413. లోన్ ఖాతా నం.: 91903006649562 8 & 91903006649563 1. డిమాండ్ నోటీసు తేదీ: 19.03.2025, ఎన్‌పిఏ తేదీ: 14.02.2025.	14.02.2025 నాటికి రూ.10,71,135/- (రూపాయలు పది లక్షల డెబ్బై ఒక వేల నూటా ముప్పై ఐదు మాత్రమే) ఈ మొత్తాలు ఒప్పందం నిలిపివేయబడు వరకు బకాయి మొత్తాలుగా 15.02.2025 నుండి తదుపరి వడ్డీతో 14.02.2025 వరకు వడ్డీ ప్లస్ పెనల్ చార్జీలు కలిపి ఉన్నవి.	ఐటెం నం.-1: గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్-డిస్ట్రిక్ట్, రాజుపాలెం మండలం, కుబాద్‌పురం గ్రామం, కోటనెమలిపూరి గ్రామ పంచాయతీ, ఎస్‌ఆర్‌ఓ పిడుగురాళ్ల వారి డాక్యుమెంట్ నం. 163/2004, తేదీ: 16.02.2004 ఆధారంగా, దారెడ్డి సరళా దేవి పేరున ఉన్న సర్వే నం.358/45ఎ లో 85.38చ.గ.లు లేదా 71.71 చ.మీ.ల విస్తీర్ణంలో, (పాత) డోర్ నం.3/227, (కొత్త) డోర్ నం.1/65తో నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పండిట్ చిన రమణమ్మ ఆస్తి-53', **పడమర:** బొజ్జ చంద్ర కళధార రెడ్డి ఆస్తి-53', **ఉత్తరం:** బాజారు-14 1/2', **దక్షిణం:** దారెడ్డి సరళా దేవికు చెందిన ఆస్తి-14 1/2', **ఐటెం నం.-2:** గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్-డిస్ట్రిక్ట్, రాజుపాలెం మండలం, కుబద్‌పురం గ్రామం, కోటనెమలిపూరి గ్రామ పంచాయతి వద్ద, ఎస్‌ఆర్‌ఓ పిడుగురాళ్ల వారి డాక్యుమెంట్ నం.163/2004 తేదీ: 16.02.2004 ఆధారంగా, సర్వే నం.358/45ఎ, లో 84.4చ.గ.లు లేదా 70.89చ.మీ.ల విస్తీర్ణంతో (పాత) డోర్ నం.3/227, (కొత్త) డోర్ నం.1/65గల నివాసిత ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పి. చిన్న రమణమ్మకు చెందిన ఆస్తి-19', **పడమర:** డి. భాస్కర రెడ్డికి చెందిన ఆస్తి-19', **ఉత్తరం:** డి. సరలాదేవికు చెందిన ఆస్తి-40', **దక్షిణం:** బాజారు-40', పై సరిహద్దుల్లో పూర్తి విస్తీర్ణం 169.78చ.గ.లు (85.38+ 84.4 = 169.78) సైటు & 847చ.అ.ల నిర్మాణ ఏరియాతో దానిలో ఆర్‌సిసి ఇల్లు.

ఒకవేళ పై పేర్కొన్న వ్యక్తులైన మీరు ఈ నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నియమాలలో పైన చూపినట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులుతో మీచేత బకాయిపడిన పై పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినయో, బ్యాంకు, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలు అనుసరించి అన్ని లేదా ఏవేని అధికారాలను వినియోగిస్తుంది. చట్టం యొక్క ఏవేని ఇతర నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించుటకు బ్యాంకుకుగల అధికారాలతో పక్షపాతంలేకుండా ఈ ప్రకటన జారీచేయబడినది.

తేది: 28.03.2025, ప్రదేశం: ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

జాతీయ స్థాయి జూడో పోటీలకు ధర్మవరం విద్యార్థిని

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

జాతీయ స్థాయి జూడో పోటీలకు ధర్మవరం మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న లాస్య రెడ్డి ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం తిమ్మారెడ్డి, పీడీ ప్రతాపరెడ్డి తెలిపారు. ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ జూడో పోటీల్లో లాస్య రెడ్డి అనే విద్యార్థిని 48 కేజీల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించినట్లు చెప్పారు. ఈ విద్యార్థిని జాతీయ పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. ఈనెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఉత్తరాఖండ్ లో జరిగే జూనియర్ జాతీయ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున లాస్యరెడ్డి పాల్గొంటుందని వివరించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్‌తో పాటు పీడీ, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, పాఠశాల విద్యార్థులు లాస్య రెడ్డిని అభినందించారు.

ప్రవీణ్ మృతిపై విచారణ చేపట్టాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు
- కలెక్టరేట్ వద్ద క్రైస్తవుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - అమలాపురం

పాస్టర్ ప్రవీణ్ మృతి వెనుక సంఘటనలను రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి ప్రవీణ్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. చర్చిలు, క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మతసామరస్యం కాపాడాలన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా అమలాపురం పాస్టర్లు పాదయాత్ర నిర్వహించారు. స్థానిక గడియారం సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించిన పాదయాత్రలో శ్రీనివాసరావు పాల్గొని క్రైస్తవులకు మద్దతు తెలియజేశారు.

జిల్లావ్యాప్తంగా పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం వద్ద శ్రీనివాసరావు మాట్లాడుతూ..పాస్టర్ ప్రవీణ్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, వీటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ.. అది ప్రమాదమా లేక హత్యా అనేది పోలీసులు త్వరలోనే తేలుస్తారని అన్నారు.

ప్రవీణ్ మృతి వెనక జరిగిన సంఘటనపై పూర్తి విచారణ జరిపించాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కార్లు డేవిడ్ కొమాన్ పల్లి, అసోసియేషన్ సెక్రటరీ యహోషువ, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, పొలమూరి మోహన్ బాబు తదితరులు పాల్గొని మద్దతు పలికారు.

నిరసనలో పాల్గొన్న శ్రీనివాసరావు, పాస్టర్స్ తదితరులు

చిదంబరం

రఘువీర్

సుబోధ్

హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా కలిగినీడి చిదంబరం రెండో సారి ఎన్నిక

ప్రజాశక్తి అమరావతి

రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘం (ఎపిహెచ్‌సిఎఎ) ఎన్నికల్లో అధ్యక్షులుగా సీనియర్ లాయర్ కలిగినీడి చిదంబరం వరుసగా రెండోసారి గెలుపొందారు. తన సమీప అభ్యర్థి జివిఎస్ కిషోర్ కుమార్ పై 328 ఓట్ల తేడాతో గెలిచారు. చిదంబరానికి 937 ఓట్లు రాగా, కిషోర్‌కు 609 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో 3389 ఓట్లకు గాను 1744 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యక్షులుగా కెవి రఘువీర్ విజయం సాధించారు. సమీప అభ్యర్థి తోట సునీతపై 248 ఓట్ల తేడాతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా చేజర్ల సుబోధ్ తన సమీప అభ్యర్థి వెంకటేశ్వరరావుపై 529 ఓట్లతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా పితాని చంద్రశేఖరరెడ్డి, గ్రంథాలయ కార్యదర్శిగా జంపని శ్రీదేవి, కోశాధికారిగా యద్దల దుర్గారావు, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా తోట తేజేశ్వరరావు (ఏకగ్రీవం), మహిళా ప్రతినిధిగా కంచర్ల ప్రసన్న, ఇసి సభ్యులుగా (30 సంవత్సరాలు) ఎవివిఎస్ఎన్ మూర్తి (ఏకగ్రీవం), ఇసి సభ్యులుగా (20 సంవత్సరాలు) సత్యానందరావు కోనే (ఏకగ్రీవం), మహిళా ఇసి సభ్యురాలిగా మంచాల ఉమాదేవి, ఇసి సభ్యులుగా గోడవర్తి కిరణ్‌బాబు, నల్లమూరు స్వర్ణలత, దీరధ రెడ్డి కారుమంచి, వివికె చక్రవర్తి ఎన్నికయ్యారు.

తాగునీటి కోసం రాస్తారోకో

ప్రజాశక్తి-రాయదుర్గం

తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ గురువారం రాయదుర్గం పట్టణంలోని 22వ వార్డు ప్రజలు రోడ్డెక్కారు. హరిజనవాడ మహిళలు ఖాళీ బిందెలతో పట్టణంలోని బెంగళూరు రోడ్డుపై రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ హరిజనవాడలో తాగునీటి ఎద్దడిపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ప్రయోజనం లేదన్నారు. కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవారమని, నీరు కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ ప్రతాప్, సిబ్బంది అక్కడికి చేరుకుని తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అప్పటి వరకూ ట్యాంకర్లతో నీటి సరఫరా చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఉప ఎన్నికల్లో వైసిపి హవా

- కడప జిల్లా జడ్‌పి చైర్మన్‌గా వైసిపి అభ్యర్థి ఎన్నిక
- 16 ఎంపిపి స్థానాల్లో 13 వైసిపి, మిగిలినస్థానాల్లో టిడిపి, జనసేన, బిజెపి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉప ఎన్నికల్లో వైసిపి హవా కొనసాగింది. ఉమ్మడి కడప జిల్లా జడ్‌పి చైర్మన్ స్థానానికి వైసిపి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూలు జిల్లా జడ్‌పి కో ఆప్షన్ స్థానాన్ని వైసిపి కైవసం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 16 ఎంపిపి స్థానాల్లో 13 వైసిపి, ఒక స్థానంలో టిడిపి, జనసేన ఒకటి, బిజెపి ఒకస్థానంలో ఎన్నికయ్యారు. మరికొన్ని కోరం లేక వాయిదా వేశారు. ఉమ్మడి కడప జిల్లా జడ్‌పి చైర్మన్ గా వైసిపికి చెందిన బ్రహ్మంగారిమఠం జడ్‌పిటిసి సభ్యులు రామగోవిందరెడ్డి ఎన్నికయ్యారు. ముత్యాల రామ గోవింద రెడ్డితో కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. వైసిపికి చెందిన అనకాపల్లి జిల్లా మాకవరపాలెం ఎంపిపిగా రుత్తల సర్వేశ్వరరావు, మాడుగుల ఎంపిపిగా తాళ్లపురెడ్డి రాజారాం, ఎస్. రాయవరం ఎంపిపిగా కేసుబోయిన వెంకటలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవరాపల్లి ఎంపిపిగా వైసిపికి చెందిన ఎ.కొత్తపల్లి ఎంపిటిసి సభ్యులు చింతల బుల్లిలక్ష్మి, చోడవరం వైస్ ఎంపిపిగా వైసిపికి చెందిన అంబేరిపురం ఎంపిటిసి సరగడంఇ లక్ష్మి, సబ్బవరం వైస్ ఎంపిపి-2గా టిడిపి కూటమి తరపున నారపాడు ఎంపిటిసి మామిడి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అల్లూరి జిల్లా జి.మాడుగుల ఎంపిపిగా టిడిపి అభ్యర్థి లొంబరి అప్పలరాజు ఎన్నికయ్యారు. తిరుపతి రూరల్ మండలం ఎంపిపి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి మూలం చంద్రమోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురం మండల పరిషత్ వైస్ ఎంపిపి పదవికి వైసిపి అభ్యర్థి పచ్చిపాల నాగలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెల్లూరు జిల్లా విడవలూరు,

కడప జిల్లా జడ్‌పి చైర్మన్ రామగోవిందరెడ్డికి ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి శ్రీధర్

కర్నూలు జిల్లాలో రెండు ఎంపిపి స్థానాలు వైసిపి కైవసం చేసుకుంది.

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఎంపిపిగా జనసేనకు చెందిన నందిపాటి అనంతలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు ఎంపిపిగా బిజెపి అభ్యర్థి తేతల సుమ ఎన్నికయ్యారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా కోనసీమలో కాట్రేనికోన మండలం ఎంపిపి స్థానాన్ని వైసిపి చేజిక్కించుకుంది. వైసిపి ఎంపిటిసి సభ్య రాలు కోలాటి సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతపురం జిల్లా కంబదూరు ఎంపిపిగా లక్ష్మిదేవి, కణేకల్లు ఎంపిపిగా హెచ్. వంద్రయ్య, శ్రీసత్య సాయి జిల్లా రొద్దం ఎంపిపిగా నాగమ్మలను ఎన్నుకున్నారు. ఎన్నికైన ముగ్గురు కూడా వైసిపి మద్దతుదారులే. వైస్ ఎంపిపిలకు సంబంధించి అనంతపురం జిల్లా ఉరవకొండ-2 స్థానానికి ఈడిగ ప్రసాద్, యల్లనూరుకు పి.రమాదేవి, పెద్దపప్పూరుకు నాగవేణి, రాయదుర్గం స్థానానికి అరుణ్‌కుమార్ ఎన్నిక అయ్యారు. వీరంతా వైసిపి మద్దతుదారులుగా గెలుపొందారు. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండల పరిషత్ అధ్యక్షునిగా వైసిపి చెందిన దెందుకూరి సీతా రామరాజు ఎన్నికయ్యారు.

సత్యసాయి జిల్లాల్లో హైడ్రామా

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని రామగిరి ఎంపిపి ఎన్నికకు సంబంధించి హైడ్రామా కొనసాగింది. తమకు మద్దతు తెలిపేందుకు వస్తున్న ఎంపిటిసిలను మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కిడ్నాప్ చేశారంటూ టిడిపి నాయకులు ఆరోపించారు. దీంతో ప్రకాష్‌రెడ్డి తన పార్టీకి చెందిన ఆరుగురు ఎంపిటిసిలను తీసుకుని పెనుకొండ తహశీల్దార్ ఎదుట హాజరపరిచేందుకు ప్రయత్నించారు. ఇదే సమయంలో అక్కడికి చేరుకున్న టిడిపి నాయకులు ఆందోళనకు దిగారు. పోలీసులు కలుగుజేసుకుని ఇరు పార్టీల వారిని అక్కడి నుంచి పంపించేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వద్ద ఉన్న వైసిపి ఎంపిటిసి ఒకరు టిడిపి నాయకుల వెంట వెళ్లిపోయారు. అప్పటికే కోరం లేదన్న కారణంతో ఎంపిపి ఎన్నికను రామగిరి అధికారులు వాయిదా వేశారు. శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట మండల ఎంపిపి ఎన్నిక కూడా వాయిదా పడింది. వైసిపి సభ్యులు సమావేశానికి హాజరుకాకపోవడంతో అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

ఎస్‌పి శైలజ, శుభలేఖ సుధాకర్ దంపతులకు జీవిత సాఫల్య పురస్కారం

ప్రజాశకి-విజయనగరం కోట

ప్రముఖ చలన చిత్ర నటులు శుభలేఖ సుధాకర్ దంపతులకు ఈ ఏడాది శ్రీగురునారాయణ కళాపీఠం జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు బి.ఎ. నారాయణ గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంబంధిత వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 1న శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా శ్రీగురు నారాయణ కళాపీఠం నాల్గవ వార్షికోత్సవ వేడుకలను ఆనంద గజపతి ఆడిటోరియంలో 'స్వర సాగర సంగమం' పేరుతో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.శైలజ, శుభలేఖ సుధాకర్ దంపతులకు జీవిత సాఫల్య పురస్కారం ప్రధానం చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పద్మభూషన్, గానకోకిల పి.సుశీలమ్మ హాజరవుతున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ప్రియ అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్రకు చెందిన ప్రముఖ తబలా విద్వాన్ బగ్గాం ధనుంజయకు ప్రత్యేక అభినందన సత్కారం చేయనున్నట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
సుమారు రూ. 40.00 లక్షల విలువ గల (1) ఒక పనికి నిట్ నెం. 211/ఇఇ/ఆర్&బి/జిఎన్‌టి/2024-25 తేది 25.03.2025 ద్వారా టెండర్లు ఆహ్వానింప బడుచున్నవి. వివరములకు ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్. http://www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయటకు చివరి తేది 03.04.2025, సా.3.30గం.ల వరకు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు
DIPRNo.15697/CL/ADVT/1/1/2021-22

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది)
IDFC FIRST Bank
సిఐఎన్: L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: 28.12.2024 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు 1. శ్రీ కాయల శివనారాయణ, 2. శ్రీమతి కాయల పార్వతి లను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 27.12.2024 నాటికి గల మొత్తాలు రూ.4,40,805.16 పై.లు (రూపాయలు నాలుగు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఐదు మరియు పదహారు పైసలు మాత్రమే) లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్ఫోర్సుమెంటు) రూల్సు, 2002 యొక్క రూలు 8తో చదువబడే చట్టం యొక్క సెక్షను 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని 24 మార్చి, 2025న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైనది)నకు మొత్తాలు రూ.4,40,805.16 పై.లు (రూపాయలు నాలుగు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఐదు మరియు పదహారు పైసలు మాత్రమే) లను మరియు దానిపై వడ్డీతోసహా చెల్లింపులుచేయుటకులోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ:
గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మండలం, పాసుమర్రు గ్రామపంచాయతి, పాసుమర్రు గ్రామం, గుంటూరు, ఆం.ప్ర-522616 వద్దగల 426చ.అ. సైటులో ఏదైతే నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ నివాసిత భవనములో 61.875చ.గ.లు లేదా 51.72చ.మీ.ల విస్తీర్ణపు సైటు, ఆస్తి డి.నం.390/డి1, డోర్ నం.3-64, అసెస్మెంట్ నం.1796తో ఆస్తి యొక్క మొత్తం భాగం. మరియు సరిహద్దులు: తూర్పు: నారిశెట్టి వెంకటేశ్వర్లు యొక్క ఇంటి గోడ-45అ.లు, పడమర: కొలిశెట్టి వేంకటేశ్వర రావు సైటు-45అ.లు, ఉత్తరం: పంచాయతి బాజార్-12.03అ.లు, దక్షిణం: కొత్తకోట నారాయణ యొక్క ఖాళీ సైటు-12.06అ.లు.,
సం/-
అధీకృత అధికారి
తేది:24.03.2025
ప్రదేశం:ఆం.ప్ర.
లోన్ ఖాతా నం:87976072.
ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్ సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)

'పెద్ది' టైటిల్‌తో

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న సినిమా 'ఆర్‌సి16' నుంచి అప్‌డేట్ వచ్చింది. చరణ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ యూనిట్ ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసి విషెస్ చెప్పింది. ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ ఖరారు చేసినట్లు తెలిపింది. స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమవుతోందని సమాచారం. 'ఉప్పెన' తర్వాత సుమారు రెండేళ్లపాటు కష్టపడి బుచ్చిబాబు దీనిని సిద్ధం చేశారు. ఇందులో రామ్‌చరణ్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండనుంది. జాన్వీకపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్‌తోపాటు జగపతిబాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా దీనిని నిర్మిస్తున్నాయి.

ఫార్మా విద్యార్థిని ఆరోగ్యంపై ఉత్కంఠ

- హెల్త్ బులిటెన్ విడుదల చేయని బొల్లినేని యాజమాన్యం
- ఎట్టకేలకు నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మా విద్యార్థిని ఆరోగ్య స్థితిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 24న బొల్లినేని ఆస్పత్రిలో విబి 10 ఎంజి ఇంజక్షన్ తీసుకుని బాధితురాలు ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగి మూడు రోజులైనా ఆమె ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన రాకపోవడంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. ఆత్మహత్యాయత్నం జరిగిన తొలి రోజు నుంచి ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు జరుగుతున్నాయి. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితితోపాటూ ఆమె ఆత్మహత్యాయత్నానికి కారకుడైన దీపక్ వివరాలను సైతం కిమ్స్ బొల్లినేని యాజమాన్యం వెల్లడించలేదు. బాధిత విద్యార్థినికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని మాత్రమే మూడు రోజులుగా చెబుతున్నారు. తాజాగా గురువారం కుటుంబ సభ్యులు లోనికి వెళ్లేందుకు ప్రయత్నించినా యాజమాన్యం అనుమతించలేదు. మెరుగైన వైద్యం చేయించాలనుకుంటే తీసుకెళ్లిపోవాలని యాజమాన్యం చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళనలో పడ్డారు.

నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి భవ్యకిషోర్

తీవ్రమైన మానసిక క్షోభకు గురై...

విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించే ముందు తీవ్రమైన మానసిక క్షోభ అనుభవించినట్లు ఆమె లేఖలో రాసిన వివరాలను బట్టి తెలుస్తోంది. దీపక్ తనను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేశారని లేఖలో పేర్కొన్నారు. తనకు చనిపోవాలనే కాంక్ష ఏ మాత్రమూ లేనప్పటికీ తనకు ఎదురైన పరిస్థితుల్లో బతికి ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇంజక్షన్ వల్ల తాను మరణించే అవకాశం లేదని, బ్రెయిడ్ డెడ్‌కు మాత్రమే గురవుతానని తెలిపింది. 'చెల్లి జాగ్రత' అంటూ పేర్కొంది. సజీవంగా ఉన్నప్పుడే తన అవయవాలను ఇతరులకు దానం చేయాలని ఈ లేఖలో కోరారు.

నిందితుడు అరెస్టు

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం కేసులో నిందితుడు దువ్వాడ మాధవరావు అలియాస్ దీపక్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ మేరకు డిఎస్‌పి భవ్యకిషోర్ విలేకరులకు ఈ వివరాలను వెల్లడించారు. నిందితుడిని విద్యానగర్‌లోని అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాధితురాలి సూసైడ్ నోట్, బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుడు బొల్లినేని ఆస్పత్రిలో ఎజిఎంగా పని చేస్తున్నారన్నారు. ప్రేమ పేరుతో బాధితురాలిని మానసికంగా, లైంగికంగా వేధించాడని ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. తదుపరి విచారణ మేరకు రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

గిరిజనులకు అండగా నిలుద్దాం

- ఎస్‌కెయు ఇన్‌ఛార్జి విసి అనిత

ప్రజాశక్తి -అనంతపురం

ప్రభుత్వాలు గిరిజనులను అన్ని విధాలా ఆదుకోవాలని, వారి అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టా లని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య బి.అనిత కోరారు. ఎస్‌కెయు, సెంటర్ ఫర్ సోషల్ ఇంక్లూజన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో భాగంగా గురువారం 'గిరిజన సమూహాల సామాజిక, ఆర్థిక, సాధికారిక అవకాశాలు-సవాళ్లు' అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విసి మాట్లాడుతూ దేశంలో గిరిజనులు 8.6 శాతం ఉన్నారని, వారికి సరైన విద్య, ఉపాధి అవకాశాలు లేక, సమాజానికి దూరంగా నెట్టివేయబడడం ద్వారా కనీసం సరైన ఆహారం, వైద్యం అందక దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. వారిలో సామాజిక, ఆర్థిక, పరివర్తన తీసుకురావడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

విశిష్ట అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.కృష్ణకుమారి మాట్లాడుతూ.. గిరిజన తెగలకు సైకలాజికల్ ఎంపవర్‌మెంట్ అందించాలన్నారు. ఎస్‌కెయు రిజిస్ట్రార్ డాక్టర్ ఈ.రమేష్‌బాబు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇనిస్టిట్యూట్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ ఛేంజ్ సెంటర్ ప్రొఫెసర్ కె.కృష్ణరాజ్ మాట్లాడుతూ.. గిరిజనుల స్థితిగతులు, వారి కోసం దేశ, విదేశాల్లో ఆయా ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆచార్య బాబయ్య మాట్లాడుతూ.. సాంకేతిక టెక్నాలజీ గిరిజన ప్రాంతాలకూ అందించాలని, అప్పుడే వారి జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.మునినారాయణప్ప మాట్లాడుతూ జాతీయ సదస్సు ముఖ్య ఉద్దేశాలను వివరించారు. సెమినార్ పుస్తకాలను విసి అనిత ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.వెంకటరెడ్డి, డి.శ్రీనివాసరావు, సిబ్బంది టి.కృష్ణారెడ్డి, ప్రశాంత్, డాక్టర్ కొండారెడ్డి, పద్మావతి, నర్మద, వరలక్ష్మి, పరిశోధన విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.



'బజూక' ట్రైలర్ విడుదల

మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బజూక'. డెన్నిస్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రం నుండి చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. థియేటర్ ఆఫ్ డ్రీమ్స్, వై నాట్ స్టూడియోస్ బ్యానర్‌పై డేవిన్ కురియకోస్, జిను వి అబ్రహం, విక్రమ్ మెహ్రా, సిద్ధార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఆ వార్తలు నమ్మొద్దు

అన్నపూర్ణ స్టూడియోస్ నుండి తాజాగా ఒక ప్రకటన వెలువడింది. తమ పేరిట బయట జరుగుతున్న మోసపూరిత ప్రక్రియలపై యాజమాన్యం స్పందించింది. 'అన్నపూర్ణ స్టూడియోస్‌లో పని చేసేందుకు జాబ్ ఆఫర్స్' అంటూ కొన్ని ఫేక్ వార్తలు ఇటీవల ప్రచారం అవుతున్నాయి. 'వాటిని ఎవరూ నమ్మొద్దు' అని యాజమాన్యం తెలిపింది. 'నటీనటులు, టెక్నీషియన్స్‌గా తీసుకునేందుకు మా పేరిట కొందరు తప్పుడు ఆఫర్స్ ఇస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఎప్పుడూ ఎవరి దగ్గరా డబ్బులు ఛార్జ్ చేయదు. ఆడిషన్స్ అయినా మరే అంశాల్లో అయినా తాము డబ్బులు తీసుకోము. ఇది అందరూ గుర్తుంచుకోండి' అంటూ తెలిపారు. 'ఎవరికైనా తప్పుడు సంప్రదింపులు వస్తే మెయిల్ ద్వారా తమని రీచ్ అవ్వొచ్చ'ని చెప్పారు.

జపాన్‌లో 'దేవర' ప్రమోషన్స్‌లో ఎన్టీఆర్ సందడి

దేవర సినిమా ప్రమోషన్స్ కోసం కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ జపాన్‌లో పర్యటిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అక్కడి అభిమానులు వచ్చి ఆప్యాయంగా పలుకరిస్తున్నారు. ఆటోగ్రాఫ్‌లు, సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఓ మహిళా అభిమాని చూపిన ప్రేమకు ఎన్టీఆర్ ఉప్పొంగిపోయారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా చూసి తాను తెలుగు నేర్చుకున్నానని జపాన్‌కు చెందిన యువతి చెప్పటంతో ఆయన ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. 'జపాన్ పర్యటించినప్పుడల్లా ఎన్నో జ్ఞాపకాలు కూడగట్టుకుంటాను. కానీ ఈ సారి అంతకుమించి సంతోషమేసింది. సినిమా చూసి ఓ అభిమాని తెలుగు భాష నేర్చుకోవడాన్ని సినీ, భాషా ప్రేమికుడిగా నేను ఎప్పటికీ మర్చిపోలేను. భారతీయ సినిమా ఇప్పుడు ప్రపంచాన్ని చుట్టేస్తుండటం గర్వకారణం'అని ఓ వీడియోను ఎన్టీఆర్ ట్వీట్‌చేశారు. ఇది సోషల్‌మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా, జాన్వీకపూర్ కథానాయికగా నటించిన చిత్రం 'దేవర'. అనిరుద్ సంగీతాన్ని అందించారు. గతేడాది సెప్టెంబర్‌లో ఈ సినిమా విడుదలైంది. ఈనెల 28న జపాన్‌లో జపనీస్‌లో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఎన్టీఆర్ ఆ దేశంలో పర్యటిస్తున్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.
Government Of India

FORM NO. 17
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
R.P. No. 1140 of 2017 in OA No. 205 of 2014
Union Bank of India (e-Andhra Bank), Gudivada Branch, Krishna District.
Versus
Sri Ekula Venkanna Babu & Others
To
(CD 1) Sri Ekula Venkanna Babu, S/o Bapji, Ontelu Village, Kruthivenu Mandal, Krishna District.
(CD 2) Sri Satyanarayana, S/o Anjaneyulu, Ontelu Village, Kruthivenu Mandal, Krishna District.
(CD 3) Sri Ch. Vijaya Rama Raju, S/o Ch Ramakrishna Raju, Arutheegalapadu, Kalidindi Mandal, Krishna District.
Whereas in execution of Recovery Certificate dated 27.03.2023 in O.A.No.205 of 2014 for Rs.1,34,04,785.80 Ps. (Rs. 66,95,548/- from D1 & D3 and Rs.67,09,237.80 ps from D2 & D3) with future interest @13.50% per annum from 28.04.2014 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.
You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.
SPECIFICATION OF PROPERTIES - SCHEDULE "B"
Property belongs to Sri Ch.Vijaya Rama Raju, vide Doc No. 2441/2010, Dt.20.04.2010, Item No.1: All the piece of land of an extent of 327 sq.yds in Plot No.37, RS No.219/1 to 6 at Kadakatla Village, Tadepalligudem, Near D.No.1-21-4 and bounded as follows: East: Road, West: Plot No.39, South: Plot No.36, North: Plot No.38. Item No. 2: All the piece of land of an extent of 275 ½ sq.yds in Plot No.8, RS No.219/1 to 6 at Kadakatla Village, Tadepalligudem, Near D.No.1-21-4 and bounded as follows: East: Road, West: Plot No.5, South: Plot No.9, North: Plot No.7. Item No.3: All the piece of land of an extent of 871 sq.yds in Plot No.49, RS No.219/1 to 6 at Kadakatla Village, Tadepalligudem, Near D.No.1-21-4 and bounded as follows: East: Plot No.46, 47 & 48, West: Road, South: Road, North: Plot No.17.
Property belongs to Sri Ch.Vijaya Rama Raju vide Doc No.2442/2010, Dt. 20.04.2010: Item No.1: All the piece of land of an extent of 275½ sq.yds in Plot No.24, RS No.219/1 to 6 at Kadakatla Village, Tadepalligudem, Near D.No.1-21-4 and bounded as follows: East: Road, West: Plot No.13, South: Road, North: Plot No.23. Item No. 2: All the piece of land of an extent of 275½ sq.yds in Plot No.20, RS No.219/1 to 6 at Kadakatla Village, Tadepalligudem, Near D.No.1-21-4 and bounded as follows: East: Road, South: Plot No.21, North: Plot No.19, West: Plot No.17.
(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 11th March 2025)
(B.N.S.V.S.K.BANGARRAJU).
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

- ముగ్గురు పోలీసులు, ఇద్దరు సాయుధులు మృతి
- మరో ముగ్గురికి గాయాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు పోలీసులు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు సాయుధులు కూడా మృతి చెందినట్లు పేర్కొన్నారు. కాగా మరో ఇద్దరు పోలీసులు, ఆర్మీ జవాన్ ఒకరు గాయపడినట్లు తెలిపారు. గత నాలుగు రోజులుగా ఈప్రాంతంలో పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ గ్రూప్ (ఎస్‌ఒజి) ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ చేపడుతున్నారని అన్నారు. హీరానగర్ సెక్టార్‌లో ఆదివారం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి సుమారు 30 కి.మీ దూరంలో ఉన్న రాజీబాగ్‌లోని ఘాటి జుతానా ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇరువైపుల నుండి కాల్పులు కొనసాగుతున్నాయని అన్నారు

సెస్, సర్‌ఛార్జీలను రాష్ట్రాలతో పంచుకోలేం : కేంద్రం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభ ఆర్థిక బిల్లు, ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించడంతో పార్లమెంటు 2025-2026 కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన కార్యకలాపాలను పూర్తి చేసింది. గురువారం రాజ్యసభలో ఆర్థిక బిల్లు, ద్రవ్య వినిమయ బిల్లుకు సంబంధించిన చర్చలు జరిగాయి. దక్షిణాది రాష్ట్రాల సభ్యులు కేంద్ర ప్రభుత్వం తమపై చూపుతున్న ఆర్థిక వివక్షను నిలదీశారు. అయితే సెస్, సర్‌ఛార్జీలను రాష్ట్రాలతో పంచుకోలేమని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. సెస్, సర్‌ఛార్జ్ ద్వారా పొందిన డబ్బును కేంద్ర ప్రాయోజిత పథకాలకు అందిస్తారని, కాబట్టి, సెస్, సర్‌ఛార్జ్ రాష్ట్రాలకు ప్రయోజనం చేకూర్చవని వాదన నిరాధారమైనదని ఆమె పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి సమాధానం తరువాత రాజ్యసభ ఆర్థిక బిల్లు, కేటాయింపు బిల్లును ఆమోదించింది.

భారత్ ధర్మశాల కాదు : అమిత్ షా

- ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

భారత్ ధర్మశాల కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాల సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సరైన సమాధానమివ్వకుండానే మూజువాణి ఓటుతో 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు'ను లోక్‌సభ గురువారం ఆమోదించింది. చట్టాన్ని ఉల్లంఘించారనే అనుమానంపై వారెంట్ లేకుండా ఏ విదేశీయుడినైనా అరెస్టు చేయడానికి అధికారం కల్పించేందుకు ఈ బిల్లు తీసుకొచ్చారు. భారతదేశానికి వచ్చే విదేశీయుల పౌర, మానవ హక్కులను ఉల్లంఘించే వివాదాస్పద నిబంధనలపై ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. వలసవాద చట్టాలను సమన్వయం చేయడం పేరుతో ప్రవేశపెట్టిన బిల్లు అపరిమిత అధికార దుర్వినియోగానికి, మానవ హక్కుల ఉల్లంఘనలకు దారితీస్తుందని సిపిఎం లోక్‌సభ నాయకుడు కె రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. అనవసర అరెస్టులు, ఏకపక్ష నిర్బంధాలు, క్రూరమైన అవమానాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ నిబంధనలు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే జర్నలిస్టులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త బిల్లులో శరణార్థులను రక్షించడానికి ఎటువంటి నిబంధనలు లేవని అన్నారు. వివాదాస్పద నిబంధనలను పునఃపరిశీలించాలని ఆయన కోరారు. చట్టాన్ని ఉల్లంఘించారనే అనుమానంతో విదేశీయులను అరెస్టు చేయడానికి అధికారం ఇచ్చే బిల్లు తీవ్ర పరిణామాలను కలిగిస్తుందని కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ హెచ్చరించారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపి రాజీవ్ రాయ్ మాట్లాడుతూ మన దేశస్థులను 'అక్రమ వలసదారులు'గా ముద్రవేసి, చేతులు, కాళ్లు సంకెళ్లు వేసి సైనిక విమానాల్లోకి బలవంతంగా ఎక్కించిన సంఘటనను కేంద్ర ప్రభుత్వం మర్చిపోయిందా? అని ప్రశ్నించారు. టిఎంసి ఎంపి సౌగతా రాయ్, సిపిఐఎంఎల్ ఎంపి రాజారాం సింగ్ కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన ఆందోళనలు, విమర్శలకు అమిత్ షా స్పందించలేదు. ప్రతిపక్ష ఎంపిలు ప్రతిపాదించిన అన్ని సవరణలను తిరస్కరిస్తూ, బిల్లును లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదించారు.

భారత్‌లో పర్యటించనున్న పుతిన్

మాస్కో : భారత్‌లో పర్యటించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రధాని మోడీ పంపిన ఆహ్వానాన్ని పుతిన్ ఆమోదించారని, అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్ గురువారం చెప్పారు. "రష్యా అండ్ ఇండియా : టూవర్డ్ ఎ న్యూ బైలేటరల్ ఎజెండా " శీర్షికతో రష్యా అంతర్జాతీయ వ్యవహారాల మండలి (ఆర్‌ఐఎసి) నిర్వహించిన సమావేశంలో లావ్‌రోవ్ వీడియా ప్రసంగం చేశారు. భారతదేశంలో పుతిన్ పర్యటన కోసం ప్రస్తుతం సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రధాని మోడీ గతేడాది తిరిగి ఎన్నికైన వెంటనే మొదటిసారిగా రష్యాలో పర్యటించారని, ఇప్పుడు తమ వంతు వచ్చిందని లావ్‌రోవ్ వ్యాఖ్యానించారు. అయితే ఏ తేదీల్లో పర్యటిస్తున్నారో ఆయన వెల్లడించలేదు. భారత్‌లో వ్యూహాత్మక భాగస్వామ్య సంబంధాలను రష్యా వృద్ధి చేసుకుంటోందని లావ్‌రోవ్ ఈ నెల 24న వ్యాఖ్యానించారు. చైనా, భారత్, ఇరాన్, ఉత్తర కొరియా, కామన్వెల్త్ దేశాలతో రష్యా తన సంబంధాలను విస్తరించుకోవాలని భావిస్తోందన్నారు.

వక్ఫ్ చట్ట సవరణలతో

మైనార్టీల హక్కులకు ముప్పు

- కేంద్ర ప్రభుత్వ తీరుపై ఎంకె స్టాలిన్ విమర్శలు
- బిల్లును వ్యతిరేకిస్తూ తమిళనాడు శాసనసభ తీర్మానం

చెన్నై : మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశకర విధానాలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. వక్ఫ్ చట్టానికి కేంద్రం ప్రతిపాదించిన సవరణలు మైనారిటీల హక్కులకు ముప్పుగా పరిణమిస్తాయని, వక్ఫ్ బోర్డు అధికారాలను హరిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ చట్ట సవరణల బిల్లును వ్యతిరేకిస్తూ తమిళనాడు శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ స్టాలిన్ ప్రసంగించారు. ఇది మైనారిటీ వ్యతిరేక బిల్లు అని, వక్ఫ్ బోర్డు అధికారాలను బలహీనపరుస్తుందని, ముస్లిమేతర వక్ఫ్ విరాళాలపై వివక్ష చూపుతుందని ఆయన పేర్కొన్నారు. స్టాలిన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డును బలహీనపరచి వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో జోక్యం చేసుకునేందుకే కేంద్రం ఈ సవరణలు ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ సవరణలు మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఉన్నాయని, ముస్లింల మనోభావాలను గాయపరుస్తాయని చెప్పారు. 'ప్రభుత్వం గుర్తించిన ఏ వక్ఫ్ ఆస్తి అయినా వక్ఫ్ బోర్డు పరిధిలోకి రాదని సవరణలు చెబుతున్నాయి. ఇది అంగీకారయోగ్యం కాదు. ముస్లిమేతరులు ఏర్పాటు చేసిన వక్ఫ్‌లు చెల్లుబాటు కావని సవరణ బిల్లు అంటోంది. ఇది మరింత గందరగోళానికి, అపనమ్మకానికి దారితీస్తుంది. ఇది కేవలం న్యాయపరమైన అంశమే కాదు. మైనారిటీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పైన, వారి సంస్థల పైన జరుగుతున్న దాడి. దీనిని మేము వ్యతిరేకిస్తాం' అని స్టాలిన్ అన్నారు. ప్రతిపాదిత మార్పులపై డీఎంకే, అనేక ప్రతిపక్షాలు ఇప్పటికే గట్టిగా అభ్యంతరాలు వ్యక్తం చేశాయని స్టాలిన్ గుర్తు చేశారు. దాని ఫలితంగానే బిల్లును జెపిసికి నివేదించారని చెప్పారు. ప్రతిపాదిత సవరణలు తమ సంస్థల అధికారాలను నీరుకార్చడానికి చేస్తున్న మరో ప్రయత్నంగా ముస్లింలు భావిస్తున్నారని అన్నారు. కాగా సవరణలను బీజేపీ ఎమ్మెల్యే వనతి శ్రీనివాసన్ సమర్ధించారు. వక్ఫ్ బోర్డులో మహిళలు ఉండాలని తాము కోరుకుంటున్నామని ఆమె చెప్ప గా ఈ ప్రతిపాదనను అన్నా డీఎంకే స్వాగతించింది.

యోగిపై ఆగ్రహం

తనపై విమర్శలు చేసిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై స్టాలిన్ ఎదురు దాడికి దిగారు. ప్రాంతం, మతం ఆధారంగా ఆయన ప్రజల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ద్వి భాషా విధానం, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు వైఖరి స్పష్టంగా ఉన్నదని ఆయన అన్నారు. 'విద్వేషంపై మాకు ఉపన్యాసం ఇవ్వాలని యోగి అనుకుంటున్నారా? మమ్మల్ని వదిలేయండి. ఇది వ్యంగ్యం కాదు. సీరియస్‌గా తీసుకోవల్సిన విషయాలను తేలికగా చూడడం' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

అడవి పందులను ప్రమాదకరమైన

వన్యప్రాణులుగా ప్రకటించలేం

- కేరళ అభ్యర్థనను తిరస్కరించిన కేంద్రం

తిరువనంతపురం : అడవి పందులను ప్రమాదకరమైన వన్య ప్రాణులుగా ప్రకటించాలన్న కేరళ అభ్యర్థన తమకు అందిందని కేంద్ర ప్రభుత్వం ధృవీకరించింది. అయితే వారి అభ్యర్థనను ఆమోదించడానికి సుముఖంగా లేమని పునరుద్ఘాటించింది. వన్య ప్రాణి సంరక్షణా చట్టం, 1972 కి సవరణలు చేసే ఉద్దేశం లేదని కేంద్రం తేల్చి చెప్పింది. మానవులు-వన్యప్రాణుల మధ్య ఘర్షణలను పరిష్కరించడానికి తగిన నిబంధనలను ఇప్పటికే రూపొందించామని తెలిపింది. రాజ్యసభలో ఎంపి డాక్టర్ వి.సదాశివన్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ ప్రకటన చేశారు. చట్టంలోని సెక్షన్ 11ను ఉపయోగించుకోవాల్సిందిగా కేంద్రం కేరళకు సూచించింది. ప్రత్యేక పరిస్థితుల్లో వన్య ప్రాణులను వేటాడేందుకు అనుమతి మంజూరు చేసేందుకు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు ఈ సెక్షన్ అధికారాలు కల్పిస్తోంది. అయితే ఈ నిబంధనను అమలు చేసే పద్ధతిలో అనేక అడ్డంకులు, ఆటంకాలు వున్నాయని, అందువల్ల దీని అమలు క్లిష్టమవుతుందని పేర్కొంది. వన్యప్రాణులకు సంబంధించిన ఘర్షణలను పరిష్కరించే బాధ్యత ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వాలపైనే వుంటుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఇటువంటి ఘర్షణాయుత పరిస్థితులను ఎదుర్కొనడంలో రాష్ట్రాలకు మరింత స్వయంప్రతిపత్తి ఇవ్వడానికి కేంద్రం నిరాకరిస్తోంది. ఈ పరస్పర విరుద్ధమైన పరిస్థితులను ఎంపి డాక్టర్ సదాశివన్ తీవ్రంగా విమర్శించారు. కేంద్రం వైఖరి ఆచరణసాధ్యంగా లేదని, సక్రమంగా లేదని అన్నారు. కేరళ పదే పదే చేసిన డిమాండ్‌ను కేంద్రం పదే పదే తిరస్కరిస్తుండడంతో ఆందోళనలు తీవ్రతరమయ్యాయి. పంటలు పెద్ద ఎత్తున విధ్వంసానికి గురి కావడం, మానవులు, అటవీజంతువుల మధ్య ఘర్షణలు పెరుగుతూ పోవడం చివరకు పట్టణ ప్రాంతాల్లో కూడా నమోదు కావడంతో ఈ సమస్యపై మరింత ఒత్తిడి పెరుగుతూ వచ్చింది. తక్షణమే కాలం చెల్లిన 1972నాటి చట్టానికి సవరణలు చేయాలని సదాశివన్ పిలుపిచ్చారు. ప్రస్తుత రోజుల్లో ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించేందుకు ఈ చట్టం అనువుగా లేదని. అప్రజాస్వామికంగా వుందని ఆయన విమర్శించారు.

కేంద్రం విధానం దక్షిణాదికి పూర్తి వ్యతిరేకం

- రాజ్యసభలో సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బాగా పనిచేస్తున్న రాష్ట్రాలకు ఏమీ ఇవ్వకుండా, వాటిని పూర్తిగా నాశనం చేయడమే కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానంగా ఉందని సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానం కేరళతో పాటు దక్షిణ భారతదేశానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉందన్నారు. ఆర్థిక మంత్రి తమిళనాడుకు చెందినవారు అయినప్పటికీ, ఆర్థిక అంశాలపై దక్షిణాది పట్ల తీవ్ర వివక్ష చూపడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గురువారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ మొత్తం జిడిపిలో 31 శాతం వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతిఫలంగా ఏమీ ఇవ్వడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 2023-2024లో దక్షిణ భారత రాష్ట్రాలకు స్థూల ఆదాయంలో 15.7 శాతం కేంద్రం కేటాయించింది. అయితే, ఉత్తరప్రదేశ్‌కు 18 శాతం మాత్రమే కేటాయించింది.

ఆంక్షలు ఎత్తివేస్తేనే నల్ల సముద్రంపై ఒప్పందం

- అమెరికాకు రష్యా స్పష్టీకరణ
- తాత్కాలికంగా కాల్పుల విరమణకు ఓకే

మాస్కో : నల్ల సముద్ర ప్రాంతంలో తాత్కాలికంగా కాల్పుల విరమణ పాటించేందుకు రష్యా, ఉక్రెయిన్ అంగీకరించాయి. అయితే ఈ విషయంలో జరిగిన ఒప్పందంపై ముందుకెళ్లాలంటే నల్ల సముద్ర జలాల విషయంలోనూ, వివిధ రంగాల్లో రష్యాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని అమెరికాకు రష్యా స్పష్టం చేసింది. అమెరికా మధ్యవర్తిత్వంతో బ్లాక్ సీ ఒప్పందానికి రష్యా, ఉక్రెయిన్‌లు అంగీకరించాయి. కానీ కీవ్‌తో కాల్పుల విరమణ ప్రారంభం కావడానికి ముందుగానే తమపై ఆంక్షలను ఎత్తివేయాలని క్రెమ్లిన్ షరతు విధించింది. నల్ల సముద్ర ప్రాంతంలో తాత్కాలిక కాల్పుల విరమణతో పాటు ఆహార ధాన్యాల రవాణాకు వీలుగా ఇరు దేశాలు ఒప్పందానికి అంగీకరించారని అమెరికా ప్రకటించింది. అయితే ఈ రెండు ఒప్పందాలు ఎప్పటి నుండి అమలవుతాయనేది వెల్లడించలేదు. కాగా, కొద్ది గంటల వ్యవధిలోనే రష్యా నుండి మరో ప్రకటన వెలువడింది. రష్యా బ్యాంకులపై విధించిన ఆంక్షలను ఎత్తివేస్తేనే దాడులు ఆపుతామని షరతు విధించింది. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీ స్పందిస్తూ, తాము ప్రకటించిన వెంటనే నల్ల సముద్ర జలాల్లో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వస్తుందని అమెరికా పక్షం తెలియచేసిందని, కానీ ఈలోగా క్రెమ్లిన్ షరతు విధించిందని పేర్కొన్నారు.

న్యాయవాదుల సంఘాలతో సిజెఐ భేటీ

- జస్టిస్ వర్మ బదిలీపై సమాలోచనలు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా గురువారం వివిధ బార్ అసోసియేషన్ల నాయకులతో సమావేశమయ్యారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న ప్రతిపాదనపై చర్చించారు. వారి డిమాండ్లను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. జస్టిస్ వర్మ బదిలీకి సంబంధించి తమ డిమాండ్‌ను పరిశీలిస్తానని ప్రధాన న్యాయమూర్తి హామీ ఇచ్చారని అలహాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ తివారీ తెలిపారు. నిరవధిక సమ్మెను కొనసాగించాలా లేక విరమించాలా అనే విషయాన్ని పునఃపరిశీలిస్తామని చెప్పారు. అంతకుముందు వివిధ బార్ అసోసియేషన్ల నేతలు సిజెఐ కార్యాలయంలో మెమొరాండం సమర్పించారు. జస్టిస్ వర్మను బదిలీ చేయాలన్న కొలీజియం సిఫార్సును ఉపసంహరించుకోవాలని అందులో కోరారు. అలహాబాద్, గుజరాత్, కేరళ, జబల్పూర్, కర్నాటక, లక్నో హైకోర్టులకు చెందిన బార్ అసోసియేషన్ల నాయకులు ఈ మెమొరాండంపై సంతకాలు చేశారు. జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో జరిగిన ఘటనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటి వరకూ ఎఫ్‌ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఇదిలావుండగా ఢిల్లీ పోలీసులు బుధవారం జస్టిస్ వర్మ నివాసంలోని స్టోర్‌రూమ్‌కు సీలు వేశారు. ఆ ప్రాంగణాన్ని వీడియో తీశారు. డిసిసి దేవేష్ మహ్లా నేతృత్వంలోని పోలీసు బృందం సుమారు రెండు గంటల పాటు అక్కడే గడిపింది. సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించింది. జస్టిస్ వర్మ కుటుంబ సభ్యులతో, ఆయన వ్యక్తిగత కార్యదర్శితో మాట్లాడింది. కాగా జస్టిస్ వర్మపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ అంగీకరించింది. పిటిషన్‌పై వెంటనే విచారణ చేపట్టాలని న్యాయవాది మాథ్యూస్ నెడుంపర కోరగా పిటిషన్‌ను లిస్ట్ చేశామని, విచారణ తేదీని రిజిస్ట్రీ నుండి తెలుసుకుంటానని ఖన్నా తెలిపారు. జస్టిస్ వర్మ నివాసంలో పెద్ద మొత్తంలో నగదు లభించినందున ఇడి, ఆదాయపన్ను శాఖ విచారణ జరిపేలా ఆదేశించాలని కోరుతూ మరో పిటిషన్ కూడా దాఖలైంది.

ఈజిప్ట్‌తీరంలో మునిగిన పర్యాటక జలాంతర్గామి .. ఆరుగురు మృతి

కైరో : ఈజిప్ట్ తీరంలో పర్యాటక జలాంతర్గామి మునిగిపోయిన ఘటనలో ఆరుగురు మరణించారు. మరో తొమ్మిది మందికి గాయాలైనట్లు ఇద్దరు మునిసిపల్ అధికారులు గురువారం ప్రకటించారు. ఎర్ర సముద్రంలో ప్రయాణిస్తున్న జలాంతర్గామి ఈజిప్ట్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన హుర్ఘడ్‌లో మునిగిపోయిందని ఆ ప్రాంత గవర్నరేట్ పేర్కొంది. పర్యాటక జలాంతర్గామిలో వివిధ దేశాలకు చెందిన మొత్తం 45 మంది పర్యాటకులు ఉన్నారని తెలిపింది. అత్యవసర సిబ్బంది 29 మందిని రక్షించారని వెల్లడించింది. అయితే జలాంతర్గామి మునిగిపోవడానికి గల కారణం తెలియలేదని పేర్కొంది. ఈ ప్రాంతంలో తలెత్తుతున్న సంఘర్షణలతో పలు పర్యాటక సంస్థలు ఎర్ర సముద్రంపై ప్రయాణాన్ని నిలిపివేశాయి. మరికొన్ని సంస్థలు పరిమితం చేశాయి.

బహుళ పక్షవాదమే మిన్న!

- బీజింగ్‌లో ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి పర్యటన
- ఉక్రెయిన్, వాణిజ్య అంశాలపై చర్చలు

బీజింగ్ : ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జేన్ నోయల్ బారట్ గురువారం నుండి రెండు రోజుల పాటు చైనాలో పర్యటిస్తున్నారు. చైనా, యూరప్‌ల మధ్య దీర్ఘకాలంగా నెలకొన్న వాణిజ్య వివాదాల పరిష్కారంపై, అలాగే ఉక్రెయిన్‌పై చైనా విదేశాంగ మంత్రితో ఆయన చర్చలు జరిపారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో భేటీ అనంతరం పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ఏకపక్షవాదం కన్నా బహుళపక్షవాదాన్ని ఇరు దేశాలు ఎంపిక చేసుకుని, ఆ పంథాను అనుసరించాలని భావిస్తున్నట్లు నేతలు చెప్పారు. పరస్పర ప్రయోజనాలు, సమాన అవకాశాలు గల మార్గాన సాగాలని నిర్ణయించారు. అనంతరం బారట్ ప్రధాని లి కియాంగ్‌తో కూడా భేటీ అయ్యారు. ప్రస్తుతం ప్రపంచం ప్రశాంతంగా లేదని, అస్థిరత, అనిశ్చితులు రోజు రోజుకు పెరుగుతున్నాయని ప్రధాని కియాంగ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు స్వతంత్ర, బాధ్యతాయుతమైన ప్రధాన దేశాలుగా చైనా, ఫ్రాన్స్‌లు సహకారాన్ని బలపరుచుకోవాలన్నారు. మన సహకారం ద్వారా ద్వైపాక్షిక సంబంధాల్లో, ప్రపంచ సంబంధాల్లో మరింత ధృఢత్వాన్ని మనం పాదుకొల్పాలన్నారు. ప్రస్తుత తరుణంలో బహుళపక్షవాదానికి సంబంధించి అనేక ప్రధాన సూత్రాలు, సిద్ధాంతాలు దారుణంగా దెబ్బతింటున్నాయని బారట్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం బారట్ షాంఘై వెళ్ళి స్థానిక అధికారులతో, వ్యాపార నేతలతో వరుస సమావేశాలు నిర్వహించను న్నారు. ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా ఫ్రాన్స్ వుండగా, రష్యాకు దౌత్యపరమైన తోడ్పాటును చైనా అందిస్తోంది. ఇటీవల రష్యాను ట్రంప్ సమర్ధిస్తుండడం పెరుగుతుండడంతో ఉక్రెయిన్‌కు మద్దతును సమకూర్చడంపై అమెరికా, యూరప్‌ల మధ్య విభేదాలు ఉధృతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనాలో చర్చలు జరుగుతున్నాయి. చర్చల్లో ఏం మాట్లాడుకున్నారన్నది వెంటనే తెలియరాలేదు కానీ సంబంధాల పట్ల ఇరు దేశాలు సానుకూలంగానే వున్నాయి.

బోల్సనారోపై విచారణకు సుప్రీం ఆదేశాలు

బ్రసీలియా : 2022లో ఓడిపోయిన తర్వాత కుట్ర పన్నారన్న ఆరోపణలపై విచారణకు సిద్ధం కావాల్సిందిగా బ్రెజిల్ సుప్రీం కోర్టు... మితవాద మాజీ అధ్యక్షుడు జేర్ బోల్సనారోను ఆదేశించింది. బోల్సనారో విచారణకు ఐదుగురు న్యాయమూర్తుల ప్యానెల్ ఏకగ్రీవంగా ఓటువేసింది. 1985లో నియంతృత్వం నుండి ప్రజాస్వామ్యానికి బ్రెజిల్ మారిన తర్వాత బలవంతంగా అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నించారంటూ మాజీ అధ్యక్షుడిపై విచారణ జరగడం ఇదే తొలిసారి. ఈ విచారణలో ఆయన దోషి అని తేలితే 40ఏళ్ళకు పైగా జైలు శిక్ష పడే అవకాశం వుంది. 2019 నుండి 2022 వరకు అధ్యక్షుడిగా వున్న బోల్సనారో నేర సంస్థనొకదాన్ని నిర్వహిస్తున్నారని, 2022 ఎన్నికల ఫలితాలతో నిమిత్తం లేకుండా అధికారంలో కొనసాగించేలా ఆ సంస్థ కుట్ర పన్నిందని ఆరోపణలొచ్చాయి. స్వల్ప తేడాతో ఆయన వామపక్ష నేత లూలా డసిల్వా చేతిలో ఓడిపోయారు. ఓడిపోయిన వెంటనే కొత్తగా ఎన్నికలు నిర్వహించేందుకు డిక్రీ జారీ చేయాలని కుట్రదారులు ప్రణాళికలు వేశారని దర్యాప్తు అధికారులు తెలిపారు. పైగా లూలాను ఉపాధ్యక్షుడు గెరాల్డొను, సుప్రీంకోర్టు న్యాయ మూర్తి అలగ్జాండర్‌లను హత్య చేయాలని కూడా కుట్ర పన్నారని దర్యాప్తు అధికారులు తెలిపారు.

విద్యపై ఖర్చు అంతంత మాత్రమే

- సార్క్ దేశాల కంటే తక్కువే
- పార్లమెంటరీ కమిటీ పెదవి విరుపు
- జిడిపిలో 6 శాతానికి పెంచాలని సూచన

న్యూఢిల్లీ : భూటాన్, మాల్దీవులు వంటి ఇతర సార్క్ దేశాలలో కంటే భారత్‌లో విద్యపై చేస్తున్న ఖర్చు తక్కువగా ఉంటోందని పార్లమెంటరీ కమిటీ అభిప్రాయపడింది. 2020వ సంవత్సరపు జాతీయ విద్యా విధానం సిఫార్సు చేసిన విధంగా జీడీపీలో విద్యకు ఆరు శాతం నిధులు కేటాయించాలని సిఫార్సు చేసింది. విద్య, మహిళలు, చిన్నారులు, యువత, క్రీడలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బుధవారం తన నివేదికను పార్లమెంటుకు సమర్పించింది. ఈ కమిటీకి రాజ్యసభకు చెందిన కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ సింగ్ నేతృత్వం వహించారు. 2021-22లో కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి విద్యకు జిడిపిలో కేవలం 4.12 శాతం మాత్రమే ఖర్చు చేశాయని కమిటీ ఎత్తిచూపింది. దీనిని గణనీయంగా పెంచి కనీసం ఆరు శాతానికి చేర్చాలని సూచించింది. 2022లో భూటాన్ తన జిడిపిలో విద్యపై 7.47 శాతం, మాల్దీవులు 4.67 శాతం ఖర్చు చేశాయని కమిటీ గుర్తు చేసింది. ఆ సంవత్సరం మన దేశం కేవలం 4.12 శాతమే ఖర్చు చేసిందని తెలిపింది. వ్యయాన్ని పెంచే విషయంలో విద్యా శాఖ చిత్తశుద్ధితో ప్రయత్నించాలని కోరింది. 'ఆర్థిక శాఖ నుండి అదనపు నిధులు రాబట్టాలి. జిడిపిలో విద్య కోసం ఆరు శాతం ఖర్చు చేస్తే పాఠశాల నుండి ఉన్నత స్థాయి వరకూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టవంతం చేయయవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించవచ్చు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ విద్యను అందుబాటులోకి తేవచ్చు' అని వివరించింది.

గత కొన్ని సంవత్సరాలుగా విద్యపై చేస్తున్న ఖర్చులో నిలకడ లోపించిందని కమిటీ గుర్తించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి జీడీపీలో విద్యపై 2014-15లో 4.07 శాతం, 2015-16లో 4.2 శాతం, 2016-17లో 4.24 శాతం ఖర్చు చేశాయి. అయితే ఆ తర్వాతి సంవత్సరాలలో ఖర్చు తగ్గుతూ వచ్చింది. 2017-18లో 3.87 శాతం, 2018-19లో 3.9 శాతం, 2019-20లో 4.04 శాతం మాత్రమే ఖర్చు చేశారు. 2020-21లో జీడీపీలో విద్యపై చేసిన వ్యయం 4.36 శాతానికి పెరిగినప్పటికీ 2021-22లో 4.12 శాతానికి తగ్గిపోయింది. కాగా గత సంవత్సరం డిసెంబర్ నాటికి దేశంలోని 10 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లు లేకుండానే నడుస్తున్నాయని కమిటీ గుర్తించింది. విశ్వవిద్యాలయాలు సరిగా పనిచేయాలంటే రెగ్యులర్, పూర్తి స్థాయి వీసీలను నియమించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ ఫ్యాకల్టీ, నాన్-ఫ్యాకల్టీ సభ్యుల నియామకంలో వీసీలు కీలక పాత్ర పోషిస్తారని గుర్తు చేసింది. అభివృద్ధి ప్రణాళికలను కూడా వారే పర్యవేక్షిస్తారని కమిటీ తెలిపింది.

ఆటో టారిఫ్‌లతో అమెరికా ప్రత్యక్ష దాడి : కెనడా

టొరంటో : ఆటో రంగంపై అమెరికా విధించిన టారిఫ్‌లపై కెనడా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ టారిఫ్‌లు తమ దేశంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. 'అమెరికా టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి, మా కార్మికులను రక్షించుకుంటాం, మా కంపెనీలను రక్షించుకుంటాం, మా దేశాన్ని రక్షించు కుంటాం" అని ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. అయితే ప్రతీకార చర్యలకు ముందు ట్రంప్ ఉత్తర్వులను పరిశీలించాల్సివుందని అన్నారు. ఇది అన్యాయమని పేర్కొన్నారు. మందస్తుగా 1.4 బిలియన్ డాలర్ల 'వ్యూహాత్మక ప్రతిస్పందన నిధి'ని ప్రకటించారు. ఈ నిధి ట్రంప్ విధించే సుంకాల వలన ప్రభావితమైన కెనడా ఆటో రంగ ఉద్యోగాలను కాపాడుతుందని అన్నారు. ఆటో రంగ ఉత్పత్తులు కెనడా రెండవ అతిపెద్ద ఎగుమతిగా ఉన్నాయని, ఈ పరిశ్రమలతో 1,25,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుండగా, సుమారు 5,00,000 మందికి సంబంధిత పరిశ్రమలలో పరోక్షంగా ఉపాధి కలుగుతోందని అన్నారు. కెనడా ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. అమెరికా సంబంధాలపై ప్రత్యేక కేబినెట్ గురువారం సమావేశం కానుంది. ఈ కమిటీకి అధ్యక్షత వహించేందుకు ఎన్నికల ప్రచారాన్ని వీడి తాను ఒట్టావాకు వెళ్లనున్నానని అన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ బుధవారం ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

శంకుస్థాపన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తున్న బాధిత కుటుంబాల పిల్లలు

చిల్లిగవ్వ కూడా కేంద్రం విదల్చలేదు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రం ధీరోదాత్తంగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు. వరుస కష్టాలతో తల్లడిల్లుతున్న రాష్ట్రంలో మరో విపత్తు సంభవిస్తే ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించే రుణం మినహా చిలిగవ్వ కూడా సాయం అందించలేకపోయిందని ఆయన విమర్శించారు. 'గత అనుభవాలు చూస్తే కేంద్రం నుంచి ఇంతకు మించి ఆశించలేం. ఇన్నీ రకాల ఇబ్బందుల్లోనూ పునరావస చర్యలు నిరాటకంగా కొనసాగిస్తున్నాం' అని ఆయన చెప్పారు. కాగా ఈ సందర్భంగా పునరావ పనుల్లో సహాయ సహకారాలు అందించేందుకు వీలుగా ఒక స్పాన్సర్‌షిప్ పోర్టల్‌ను https://wayanadtownship.kerala.gov.in కూడా ఆయన ప్రారంభించారు. పునరావాస బాధితుల కోసం 100 ఇళ్ల నిర్మాణానికి గాను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రూ.20 కోట్లు, అలాగే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మరో 100 ఇళ్ల నిర్మాణానికి అవసరమ్యే నిధులను అందజేసినట్లు విజయన్ ప్రకటించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ కింద పాఠశాల, కళాశాల విద్యార్థులు సేకరించిన రూ.10 కోట్ల మొత్తాన్ని కూడా పునరావస నిధికి అందజేసినట్లు వెల్లడించారు.

కేంద్రం ఆదుకోక పోయిన ఇలా ప్రజలంతా ఐక్యంగా మానవతతో అందిస్తున్న సహాయ, సహకారాలే పునరావస చర్యలను కొనసాగించడంలో తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. నిరు పేదలు మొదలు సంపన్న వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. చిన్నారులు సైతం తాము దాచుకున్న చిన్న చిన్న మొత్తాలను విపత్తు బాధితుల సహాయర్థం అందించి గొప్ప మానవత్వాన్ని ప్రదర్శించారని, కానీ కేంద్రానికే స్పందించే హృదయం లేకపోయిందని, రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా కేంద్రంలోని మోడీ సర్కార్ స్పందించలేదని విజయన్ అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కె రాజన్ మాట్లాడుతూ ఏ ఒక్క బాధితుడు ఒంటరిననే బాధతో ఉండరాదని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తోందని చెప్పారు. కోల్పోయిన ఆప్తులనైతే తిరిగి తీసుకురాలేం కానీ వారిని అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

కేంద్రం పట్టించుకోవడం లేదు : ప్రియాంకగాంధీ

బాధితుల పునరావాసం కోసం సహాయం అందించాలని ఎంతమంది ఎన్ని విధాలుగా విజ్ఞప్తి చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. రాబోయే కాలంనూ కేంద్రం నుంచి సాయం అందుతున్న ఆశ లేదన్నారు. బాధితులను ఆదుకునే దిశగా ఈ టౌన్‌షిప్ మొదటి అడుగు అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం భవితపై బాధితులందరికీ గొప్ప ఆశను కలిగిస్తోందని ఆమె కొనియాడారు. ప్రతిపక్ష నేత విడి సతీషన్ మాట్లాడుతూ నిర్దిష్ట కాల వ్యవధిలో పునరావస పనులు పూర్తి చేయాలని కోరారు. విపత్తు సయమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ప్రాంతాన్ని సందర్శించినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందకపోవడం దురదృష్టకరమన్నారు.

కేరళలోని గతేడాది జులై 30న మండక్కై, చూరాల్‌మల సహా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గల్లంతైన విషయం తెలిసిందే. ఈ విలయానికి సర్వం కోల్పోయిన బాధితుల కోసం కాల్పెట్టలోని ఎల్‌స్టన్ ఎస్టేట్‌లో ప్రభుత్వం సేకరించిన స్థలంలో ప్రభుత్వం టౌన్‌షిప్ నిర్మిస్తోంది. దాదాపు 402 మంది లబ్ధిదారులకు ఇళ్లను లేదా పరిహారాన్ని అందించనున్నారు. మొదటి దశలో 242 లబ్ధిదారులు ఉండగా..వీరిలో 175 మంది ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. మిగిలిన వారు ఆర్థిక సాయాన్ని అందుకోనున్నారు. దాదాపు 64 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్‌లో ఇళ్లు నిర్మిస్తున్నారు. ఒక్కో ప్లాటుకు ఏడు సెంట్లు చొప్పున వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంతో రెండు పడక గదులు, అటాచ్డ్ బాత్ రూం, లివింగ్ రూమ్, డైనింగ్ ఏరియా, వర్క్ ఏరియా, సిట్ అవుట్, స్టడీ రూంతో నిర్మించనున్నారు.

మీకోసం

పగిలిన గుడ్డును కొద్దిగా వెనిగర్ కలిపిన నీటితో ఉడికిస్తే లోపలి ద్రవం బయటికి రాకుండా ఉంటుంది.

జీవన సౌరభం

ఉన్నతంగా ఆలోచించడం అలవాటు చేసుకున్నప్పుడే మనకు మనమే మార్గదర్శకులుగా మారుతాం.

నిద్రపోతున్న నా స్నేహితురాలు ముప్పుగా వాళ్లకి ఎలా కనపడింది..

వర్షంలా పడుతున్న ఫిరంగి గుళ్ల మధ్య, పిడుగుల్లా మండిపడుతున్న బాంబు దాడులతో గాజా తల్లడిల్లుతోంది. శిథిలమవుతున్న నగరం, మాయమవుతున్న జనజీవనం అక్కడి ప్రజల భవిష్యత్తును అంధకారం చేస్తోంది. చనిపోయిన చిన్నారులు.. అవయవాలు తెగిపడిన బాలలు ఎక్కడ చూసినా కనపడుతున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారుల కలలు అక్కడ సమిధలవుతున్నాయి. వారి ఆశలు, కోరికలు శిథిలాల కింద ఛిద్రమవుతున్నాయి. ఈ భీకర పరిస్థితికి అద్దం పట్టే హృదయవిదారకర కథ ఒకటి అక్కడ జరిగింది. పాశవిక దాడికి ఇద్దరు స్నేహితురాళ్ల జీవితాల్లో జరిగిన పెనుమార్పులు కంటతడిపెట్టిస్తున్నాయి.

మాలక్, లుజాయన్ స్నేహితులు. ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఇళ్లు కూడా పక్కపక్కనే.. తమ స్నేహం గురించి, దాడుల తర్వాత తమ పరిస్థితి గురించి లుజాయన్ ఇలా చెబుతోంది.

'మాలక్ నాకు చెల్లెలు లాంటిది. తనని మొదటిసారి 2019లో చూశాను. మేమిద్దరం గాజా సిటీలోని హమామ్ స్కూల్‌లో చదువుకున్నాం. తన కుటుంబం, నేను ఉండే ఇంటికి కాస్త దూరంలోనే ఉండేది. అక్కడికి వాళ్లు కొత్తగా వచ్చారు. ఆ తరువాత తను మా స్కూల్లో చేరింది. అప్పుడు మా వయసు 9 ఏళ్లు. తనతో స్నేహం చేయాలని మొదట నేనే పరిచయం చేసుకున్నాను. ఆ రోజు నుండి మేము ఇంటి నుండి స్కూలుకి, స్కూలు నుండి ఇంటికి కలిసే వెళ్లేవాళ్లం.

మేం నడిచి వెళ్లే ప్రాంతాన్ని షేక్ రద్వాన్ అంటారు. అదే మా ప్రపంచం. దారి పొడుగునా సుందరమైన భవనాలు, స్వీట్ షాపులు ఉండేవి. అక్కడ అందరికీ ప్రతి ఒక్కరూ తెలుసు. పిల్లలంతా కలిసిమెలిసి ఆడుకునేవారు.

మాలక్ చాలా నిశ్శబ్దంగా ఉండేది. సిగ్గుపడేది. బాధ్యతగా ఉండేది. ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే తనతో నేను కల్పించుకుని మాట్లాడేదాన్ని. కొత్తగా స్కూలు మారింది కదా! అలవాటుపడుతుందిలే అనుకున్నా. కానీ మాలక్ స్వభావమే అదని నాకు త్వరగానే అర్థమైంది. అయితే ఎవరికైనా సాయం చేయాలంటే మాత్రం మాలక్ నాకు మరోలా కనిపించేది.

క్లాసురూంలో పిల్లలెవరైనా దిగులుగా ఉంటే మాలక్ వాళ్లదగ్గరికి వెళ్లిపోయేది. వాళ్లతో మాట్లాడేది. వాళ్లకి మద్దతుగా నిలిచేది. వాళ్ల హోంవర్క్స్ చేసేది.

మా ఇద్దరికీ మ్యాథ్స్, సైన్స్ అంటే చాలా ఇష్టం. మాలక్ నాకు అర్థం కాని లెక్కలు చెప్పేది. సంగీతం అంటే కూడా మాకు ఎంతో ప్రేమ. నేను పియానో నేర్చుకుంటే, మాలక్ సాంప్రదాయ పాలస్తీనా సంగీతం నేర్చుకుంది.

సంగీతంలో రాణించడం కంటే నర్సుగా స్థిరపడాలని మాలక్ కలలు కనేది. సంగీతం క్లాసులో మేం ఒకరికొకరం నవ్వించుకునేవాళ్లం. జోకులు వేసుకునేవాళ్లం. మాలక్ నవ్వుతుంటే ఎంత అందంగా ఉండేదో.. అయితే తన సంతోషం వెనుక ఓ విషాదం వుందని నాకు తర్వాత తెలిసింది.

సెప్టెంబరు 2023న ఒక రోజు మేము లెక్కల పరీక్ష రాసి స్కూలు గ్రౌండ్‌లో కూర్చొన్నాం. ఇంకా స్కూలు లాంగ్ బెల్ కొట్టలేదు. అప్పుడు మాలక్ చాలా విచారంగా ఉంది. తన కళ్లల్లో నీళ్లున్నాయి. అది చూసిన నేను తట్టుకోలేకపోయాను. ఏమైందని అడిగాను. అప్పుడు తను ఆకాశం వైపు చూసింది. ఆ తరువాత నావైపు తిరిగింది. 'నాకు ఒక అన్నయ్య ఉన్నాడు. అతడు పుట్టుకతోనే గుండెజబ్బుతో పుట్టాడు. నాకంటే ఒక్క సంవత్సరమే పెద్దవాడు. చాలా అనారోగ్యంగా ఉంటాడు. అతను ఎప్పుడైనా చనిపోవచ్చు' అని చెప్పి బోరున ఏడ్చింది. అప్పుడు నేను తనను ఓదార్చాను. 'ఎవరికి తెలుసు మాలక్, మనం అతనికంటే ముందే చనిపోవచ్చు.. చావుకి వయసుతో సంబంధం లేదు కదా!' అని అన్నాను. ఆ మాటలు చాలా త్వరగానే నిజమవుతాయని నాకు అప్పుడు తెలియదు.

ఆరోజు మేము గంటల తరబడి మాట్లాడుకున్నాం. మాలక్ తన కుటుంబం గురించి ఎన్నో విషయాలు చెప్పింది. అనారోగ్యంతో ఉన్నవారికి, ముఖ్యంగా పిల్లలకు బాగా చూసుకోవాలని చెప్పింది. ఆమె ఎంతో దయతో మాట్లాడుతుంటే తను కచ్చితంగా నర్సు అవుతుందని నేను బలంగా అనుకున్నాను.

యుద్ధం ప్రారంభమైనప్పుడు, నేను, మాలక్ విడిపోయాం. కుటుంబాలతో కలసి వేర్వేరు ప్రాంతాలకు తరలిపోయాం. నగరం వదిలేయాల్సి వచ్చింది. శరణార్థ శిబిరాలే మా నివాసప్రాంతాలయ్యాయి. ప్రస్తుతం మేం రఫాలో తలదాచుకుంటున్నాం. ఇక్కడి నుండే నా అనుభవాలు రాస్తున్నాను. ఈ ప్రయాణంలో మాలక్‌ని కలుసుకోవాలని నేను ఎంతో ప్రయత్నించాను. కానీ తన ఫోను నెంబరు పనిచేయలేదు. ఆగస్టు 3, 2024న మా స్కూలు శరణార్థులకు ఆశ్రయంగా మారిందని తెలుసు కున్నాను. అప్పుడు కూడా మాలక్‌ని కలవలేక పోయాను.

ఎట్టకేలకి తనతో మాట్లాడాను..

ఏడాది తర్వాత 2025 జనవరిలో ఓ రోజు ఉదయం నాకు ఫోను వచ్చింది. మాలక్ చేసింది. ఎంతో ఆతృతగా నాతో మాట్లాడింది. నేను కూడా తను, తన కుటుంబ బాగోగులు అడిగాను. నేను ఉంటున్న శిబిరానికి కొంచెం దూరంలోనే తను కూడా తలదాచుకుంటున్నట్లు మాలక్ చెప్పింది. ప్రయాణం చేసి చేసీ అలసిపోయామని చెప్పింది. ఆ రోజు మేము మాట్లాడుకుంటున్నప్పుడు మేము తిరిగివచ్చిన ప్రాంతాలు, స్కూలు, ఆటలు అన్నీ గుర్తు చేసుకున్నాం.

ఆ రోజు తనకి నేనొక వాగ్దానం చేశాను. తన కుటుంబాన్ని మా శిబిరానికి తీసుకువస్తానని చెప్పాను. తను ఒక గుడారంలో ఉంటోంది. మేము ఉండేది కాస్త భద్రంగా ఉన్న రాతి కట్టడం. జనవరి 8న మా అమ్మతో కలిసి మాలక్‌ని కలవాలని అనుకున్నాను. విషయం చెప్పాలని మాలక్‌కి ఫోను చేశాను. తను ఫోను తీయలేదు. వాళ్ల చెల్లి ఫోను తీసి గట్టిగా ఏడుస్తోంది. 'మాలక్ లేదు.. ఈ తెల్లవారుజామున బుల్లెట్లు మా గుడారంపై పడ్డాయి. నిద్రపోతున్న తను ఆ దాడిలో చనిపోయింది' అన్న మాటలతో నా చెవులు పనిచేయడం మానేశాయి. అది నేను నమ్మలేకపోయాను. నా గుండె బద్దలయినంత ఏడుపు వచ్చింది. ఫోను కిందపడేశాను. వెనుకే ఉన్న మా అమ్మ కంగారుగా నా దగ్గరికి వచ్చింది. నేను ఆమెని గట్టిగా పట్టుకుని 'మాలక్ లేదు.. చనిపోయిందంట' అంటున్నప్పుడు నా చెంపలపై కారిన నీటితో అమ్మ దుపట్టా తడిసిపోయింది.

ఇక్కడితో మాలక్ గురించి చెప్పడం ఆపేయచ్చు.. కానీ ఇంకాస్త మిగిలివుంది..

ఆ తరువాతి రోజు మాలక్ వాళ్ల ఇంటికి నేను, అమ్మ బయలుదేరి వెళ్లాం. మాలక్ ఉన్న గుడారం బుల్లెట్ల దాడిలో చిరుగులు పడిపోయి అక్కడే పడిఉంది. అక్కడ మాలక్ కుటుంబసభ్యులు ఎవరూ మాకు కనపడలేదు. పక్కన ఉన్న వాళ్లని అడిగినప్పుడు 'మాలక్ వాళ్ల అన్నయ్య ఆ రోజు తెల్లవారుజామున చనిపోయాడ'ని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న అతడు దాడుల వల్ల సరైన ఔషధాలు అందక రోజురోజుకూ క్షీణించిపోయాడని వాళ్లు చెప్పారు. పైగా మాలక్ మరణం అతనిని తీవ్ర దు:ఖంలోని తీసుకు పోయిందని అన్నారు. ఆ బాధతోనే మాలక్ చనిపోయిన కొన్ని గంటలకే అతను కూడా చనిపోయాడని వాళ్లు చెప్పారు. ఆ కుటుంబమంతా అతనిని సమాధి చేసేందుకు వెళ్లారని చెప్పారు.

ఆ రోజు గతంలో మాలక్‌తో నేను అన్న మాటలు గుర్తుకువచ్చాయి. మాలక్ చనిపోవడం, తనని అనుసరిస్తూ వాళ్ల అన్నయ్య కూడా చనిపోవడం నేను ఊహించని విషయాలు.

వారిద్దరినీ పక్కపక్కనే ఖననం చేశారు. మరణంలో కూడా ఆ అన్నాచెల్లెల్ని ఎవరూ విడదీయలేదని అక్కడ గుమిగూడిన వారిలో ఎవరో అనడం నాకు వినపడింది.

మాలక్‌పై ఆ ప్రాణాంతక బుల్లెట్‌ని ఎవరు పేల్చారు? అసలు వాళ్లు ఆమెని ఎందుకు చంపారు? నిద్రపోతున్న మాలక్ సైనికులకు ముప్పుగా ఎలా కనపడింది? నర్సుగా మారి పిల్లలకు సేవ చేయాలనుకున్న నా స్నేహితురాలి దయగల కలలకు వారు భయపడ్డారా? ఇవి నా మనసును దహించివేస్తున్న ప్రశ్నలు..

ఓ నా ప్రియ స్నేహితురాలా! నేను నిన్ను ఎప్పటికీ మర్చిపోను. నీ పేరు మీద ఓ ఆలివ్ చెట్టును నాటుతాను. మీ కుటుంబంలో మిగిలి వున్న వాళ్లని నాతో తీసుకెళతాను. ఇక నుండి నీలా వాళ్లని నేను చూసుకుంటాను'..

ఇట్లు,
నీ ప్రాణ స్నేహితురాలు లుజాయన్ .

నవీన్ గ్రామం

పొన్నాల ఊరిలో నవీన్ అనే బాలుడు ఉన్నాడు. అతను చాలా తెలివైనవాడు. ఒకరోజు ఊరంతా చూడడానికి వెళ్ళాడు. ఎక్కడ చూసినా బిస్కెట్ కవర్లు, చాక్లెట్ కవర్లు, కూరగాయలు తెచ్చుకొని పారేసిన కవర్లు, సబ్బు కవర్లు కనబడుతున్నాయి. ఇంకో రోజు టీ తాగే హోటల్‌కి వెళ్ళాడు. ఆ హోటల్ యజమాని ప్లాస్టిక్ గ్లాసుల్లోనే టీ ఇస్తున్నాడు. ఒక రోజు పెళ్లి ఫంక్షన్ హాల్‌కి వెళ్ళాడు. అక్కడ ప్లాస్టిక్ విస్తర్లో అన్నం, ప్లాస్టిక్ గ్లాసుల్లో నీళ్ళు, ప్లాస్టిక్ గిన్నెల్లో స్వీట్స్ పెడుతున్నారు. ఒకరోజు స్నానానికి చెరువు దగ్గరకు వెళ్లాడు. చెరువు దగ్గర ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన గణపతులు, డబ్బాలు ఉన్నాయి. ప్లాస్టిక్ కవర్లు తిని చనిపోయిన చేపలున్నాయి. ఇవన్నీ చూసి నవీన్ చాలా బాధపడ్డాడు.

ఊరిని ఎలాగైనా కాపాడుకోవాలని గ్రామ సర్పంచ్ దగ్గరికి వెళ్లాడు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించమని చెప్పాడు. పర్యావరణానికి కలిగే ముప్పు గురించి గ్రామస్తులకు చెప్పాడు. చిన్నపిల్లాడైనా నవీన్ చెప్పిన మాటలు గ్రామస్తులకు బాగా నచ్చాయి. గ్రామస్తులు తమ తప్పును తెలుసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని తీర్మానించుకున్నారు. ఆ రోజు నుండి గ్రామంలో ప్లాస్టిక్ వాడకం తగ్గిపోయింది. గ్రామస్తుల్లో వచ్చిన మార్పు చూసి నవీన్ ఎంతో సంతోషించాడు.

- శిక్కె దీక్షిత్, 7వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
బక్రిచెప్యాల, సిద్దిపేట, 9704865816.

పిల్లి	
ఆకు	
సూర్యుడు	
ఆవు	

జత చేయండి

పిల్లలూ, కింద ఇచ్చిన బొమ్మలకు ఎదురుగా ఇచ్చిన వాటిల్లో సరైన పదాలను జత చేయండి.

నేను గీసిన బొమ్మ

అనంత సత్యశ్రీ,
యుకెజి, లిటిల్ కాన్వెంట్, రెవెన్యూ నగర్, మధురవాడ, విశాఖపట్నం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి.
ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68